

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 258, పేజీలు : 12 వెల : 6.50


## నిఠారీ వరుస హత్యల కేసు: ఆ ఇద్దరూ నిర్దోషులే

9లో

## హమాస్ అగ్రనేత సిన్‌వార్ పైనే ఇజ్రాయెల్ గురి

# డిసెంబర్ నుంచి విశాఖకు మకాం

**● దానిని కలల నగరంగా అభివృద్ధి చేస్తా ● ఐటి హిల్స్‌లో ఇన్ఫోసిస్, పరవాడలో సెజ్ ఫార్మా ప్రారంభం: సిఎం జగన్**



సోమవారం విశాఖ ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విశాఖపట్నం, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ప్రముఖ ఐటీ హబ్‌గా మారబోతోందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్, బెంగుళూరు తరహాలో విశాఖ నగరం ఐటి హబ్‌గా మారనున్నదన్నారు. ఇక్కడ ఎనిమిది యూనివర్శిటీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, 14 ఇంజనీరింగ్, 12 డిగ్రీ కళాశాలలు, వీటితోపాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్శిటీ వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు ఉన్నాయని, ప్రతీ ఏడాది 15వేల మంది ఇంజనీర్లను విశాఖ అందిస్తోందన్నారు. సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లాలో సిఎం పర్యటించారు. ముందుగా రుషికొండ ప్రాంతంలో ఐటీ సెజ్‌లో ఇన్ఫోసిస్ డవలప్‌మెంట్ సెంటర్‌ను, బీచ్ క్లీనింగ్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరానికి విశేషమైన సామర్థ్యం ఉందని, హైదరాబాద్, చైన్నై, బెంగుళూరు మాదిరిగా విశాఖలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇవాళ 1000 మందితో ప్రారంభమైన ఇన్ఫోసిస్ రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.
విశాఖ కలలను సాకారం చేసేలక్ష్యంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం సహకారంతో , ఇన్ఫోసిస్‌తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద నగరమని, పొడవైన సముద్రతీర ప్రాంతం, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయినా, ఐటీ, ఐటీసేవలకు సంబంధించిన విశాఖలో ఏర్పాటు కాలేదన్నారు. వాస్తవానికి ఐటీ కంపెనీలు ఏర్పాటుకు కావాల్సిన సామర్థ్యం విశాఖకు ఉన్నప్పటికీ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రస్తుతం ప్రముఖసంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నాయన్నారు. టయర్ వన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం ఈ నగరానికి ఉన్నాయన్నారు.
కంపెనీలు ఫోన్ కాల్ చేస్తే, వారికి కావాల్సిన సదుపాయాలన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలు కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన ప్రకటించారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. విశాఖకు రావడం ఖాయమని, డిసెంబర్‌లోగా రావడానికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. డిసెంబర్‌నుంచి తాను విశాఖలోనే ఉంటానని ఆయన వెల్లడించారు. తనతోపాటు సిఎంఓ కార్యాలయం అధికార్లు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారన్నారు. ఈ విషయంపై అధికార్లు కార్యాలయాలలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లులో ఉన్నారన్నారు.
పరిపాలనా విభాగమంతా ఇక్కడకి వస్తుందన్నారు. విశాఖకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉందని, కలల నగరంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇండియన్ అయిల్ కార్పొరేషన్, హెచ్‌పిసిఎల్ ఉన్నాయని, 20 వేల మంది నేవల్ అధికార్లు కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి సెక్టార్ సంస్థలు, రెండు బలమైన పోర్టులు ఉన్నాయన్నారు. మరోపోర్టు శ్రీకాకుళంలో ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండేళ్లలో అత్యంత అందమైన అంతర్జాతీయ ≫2

## ఆ 'గుండె చప్పుడు ఆపలేం'



### 26 వారాల గర్భిణి అబార్షన్‌కు నిరాకరించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** తన 26వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళ చేసిన విజ్ఞప్తిని భారత సర్వోన్న త న్యాయస్థానం తిరస్కరించింది. ఈకేసులో తల్లికి ఎటువంటి ముప్పు లేదని, గర్భస్థ శిశువుకు కూడా ఎటువంటి అసాధారణ పరిస్థితి లేదని ఎయిమ్స్ వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా గర్భవిచ్ఛిత్తికి అంగీకరించడంలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. 'గర్భిణికి ఇప్పటికే 26 వారాల,5 రోజులు పూర్తయ్యాయి. ప్రస్తుతం తల్లికి ఎటువంటి ముప్పులేదు. గర్భస్థ శిశువు అసాధారణతకు సంబంధించి కేసుకూడాకాదు. ఈ క్రమంలో విచ్ఛిత్తికి అనుమతిస్తే.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు (ఎమ్‌టిపి ఆక్ట్)లోని సెక్షన్ 5 ఉల్లంఘనే అవుతుంది' అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌పేర్కొన్నారు. 'ఆ గుండె చప్పుడ్నును ఆపేందుకు కోర్టు సుముఖంగా లేదన్నారు. ప్రస్తుతానికి ఆమహిళ ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారని.. ఆ ఖర్చుని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పారు. చిన్నారి పుట్టిన తర్వాత స్వయంగా పెంచుకోవడమూ లేదా దత్తత ఇచ్చే అంశంపై తల్లిదండ్రులు తర్వాత నిర్ణయం తీసుకోవచ్చన్నారు. తనకు ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రసవానంతర కుంగుబాటుతో ఇబ్బంది పడుతున్నానని ..తాను మూడోబిడ్డను కనిపెంచే పరిస్థితుల్లో లేనందున గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వాలంటూ ఓమహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఎయిమ్స్ వైద్యుల నివేదికఆధారంగా అక్టోబర్ 9న ఆమహిళ 26వారాల గర్భాన్ని వైద్య పరంగా విచ్ఛిత్తి చేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. దీనిని సవాల్‌చేస్తూ కేంద్రం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. దీనిపై ద్విసభ్యధర్మాసనం భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో ఈ కేసు ప్రధానన్యాయమూర్తి ధర్మాసనం ముందుకు చేరింది. దీనిపై తాజాగా విచారణజరిపిన విస్తృతధర్మాసనం ఆతల్లి విజ్ఞప్తిని నిరాకరించింది.

# కోట్ల నోట్ల గుట్టు రట్టు

## తెలంగాణలో ఒక్కరోజునే రూ. 15.75 కోట్లు జప్తు



**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసుల దాడుల్లో భారీగా నగదు పట్టుబడడం కొనసాగుతూనే వుంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పోలీసుల తనిఖీలో 15 కోట్ల 75లక్షల 80వేల రూపాయల నగదు జప్తు అయ్యింది. ఇందులో హైదరాబాద్‌లో రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు, కరీంనగర్‌లో రెండు కోట్ల 36 లక్షల రూపాయల నగదు వుంది. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అ ప్పగించారు. నగరంలోని కవాడిగూడ ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఓ కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు సోమవారం మీడియాకు వె ల్లడించారు. ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కియా కారు (నంబర్ టిఎస్09ఎఫ్క్యు 8507) అనుమానాస్పదంగా వెళుతుండగా అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు ఆ కారును బలవంతంగా ఆపి తనిఖీ చేయగా అందులో ఎలాంటి పత్రాలు లేకుం డా వున్న వున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. ఈ నగదు ఎక్కడి నుంచి తరలిస్తున్నదనే విషయాన్ని కారులో వున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్, జితేందర్ పటేల్, శివరాజ్ నవీన్ భాయి, మీట్ రాకేష్ పటేల్, ఠాగూర్ నాగ్జి చతుర్జీ అలియాస్ నాగ్జి వెల్లడించలేకపోయారు. దీంతో ఈ నగదు హవాలాదిగా పోలీసులు తేల్చారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. ఈ దాడుల్లో గాంధీనగర్ పోలీసులతో పాటు ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

**కరీంనగర్ టౌన్‌లో రూ.2.36 కోట్ల నగదు పట్టివేత**

మరోవైపు కరీంనగర్ పట్టణంలోని సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద సోమవారం ఉదయం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో రెండు కోట్ల 36 లక్షల 48 వేల 494 రూపాయల నగదు లభ్యమయ్యింది. ఈ సందర్భంగా కారులో వున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి లెక్కలు లేకపోవడంతో ఇది హవాలాదిగా పోలీసులు నిర్ధారించి ఈ డబ్బులను ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు కరీంనగర్ కమిషనర్ సుబ్బారాయుడు తెలిపారు.

**మహబూబ్‌నగర్‌లో రెండు చోట్ల, 64.23 లక్షలు, మేడ్చల్‌లో రూ4.95 లక్షల స్వాధీనం**

మరోవైపు సోమవారం నాడు మహబూబ్‌నగర్‌లో రెండు వేరు వేరు చోట్ల పోలీసుల తనిఖీలో 64.23 లక్షల రూపాయల నగదును పోలీసులు జప్తు చేశారు. మొదటి ఘటనలో పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఉదయ్‌కుమార్, రవికుమార్ అనే వ్యక్తులు ఎలాంటి పత్రాలు లేకుండా 28.73 లక్షల రూపాయలు తరలిస్తుండగా దానిని జప్తు చేశారు. ఇంకో ఘటనలో కర్నాటకలోని రాయచూర్ నుంచి మహబూబ్ నగర్‌కు నలుగురు వ్యక్తులు కారులో వస్తుండగా పోలీసులు తనిఖీ చేయగా అక్రమంగాతరలిస్తున్న 35.50 లక్షలరూపాయలు పట్టుబ ≫2

## ఐఆర్‌ఆర్ కేసు
## చంద్రబాబు ముందస్తు బెయిలుపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు వ్యవహారంలో టిడిపి అదినేత చంద్రబాబు పిటిషన్‌పై విచారణనే, నిర్ణయాన్ని ఈ నెల18 బుధవారానికి వాయిదా వేసింది. సోమవారం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. రాజధాని మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలక చోటు చేసుకున్నాయని అందిన ఫిర్యాదు ఆధారంగా ఎపి సిఐడి తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరుచేయాలని చంద్రబాబు పిటిషన్ వేసారు. ఈ కేసులో బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వెయడానికి ముందు సిఐడి 500ల పేజీల కౌంటర్‌ను దాఖలుచేసింది. ఈ కేసులో చంద్రబాబుతోసహా మరో నలుగురు నిందితులపై స్పష్టమైన ఆధారాలున్నట్లు స్పష్టం చేసింది. చంద్రబాబు న్యాయవాదులు ఇది ఆధారాలు లేని కేసు అని వాధించారు. ఆధారాలున్నప్పుడు కచ్చితంగా విచారించాలి కదా అని న్యాయస్దానం వ్యాఖ్యానించింది. నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది. ఇదే కేసులో నిందితురాలిగా ఉన్న మాజీ మంత్రి భార్య భార్య,కుటుంబ సభ్యుల పిటిషన్‌పై వాయిద వేసారు. మంత్రి నారాయణ పిటిషన్‌ను నవంబరు1కి వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



కుప్పకూలిన భవనాల శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

# కుప్పకూలుతున్న గాజా

## శిథిలాల కింద వందల మృతదేహాలు

**జెరూసలెం, అక్టోబరు 16:** ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు పదో రోజుకు చేరుకున్నప్పటికీ, దీనికి బ్రేక్ పడే సూచనలు కనిపించడం లేదు. ముఖ్యంగా ఇజ్రాయెల్ సైన్యం చేస్తోన్న భీకర దాడులతో గాజా కుప్పకూలుతోంది. ఇప్పటికే వందల సంఖ్యలో భవనాలు నేలమట్టం కాగా వేల సంఖ్యలో ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ దుర్ఘటనలో వందల మందిప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆ శిథిలాల కిందే వెయ్యికిపైగా పాలస్తీనియన్ల మృతదేహాలు చిక్కుకుపోయి ఉన్నట్లు గాజా అధికారులు అంచనా వేస్తున్నారు. గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకు 2750 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 9700 మంది గాయాలపాలైనట్లు తెలిపింది. మరోవైపు దాడులతో కుప్పకూలుతోన్న భవనాల నుంచి కొందరిని కాపాడామని పాలస్తీనా పౌరరక్షణ బృందం ప్రకటించింది. అదే సమయంలో శిథిలాల కింద వెయ్యి మందికి పైగా ప్రజలు చిక్కుకుపోయినట్లు తెలిపింది. వరుస దాడులతో శిథిలాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీయడం ఇబ్బందిగా మారిందని పేర్కొంది. మృత దేహాలను కూడా అలాగే వదిలేస్తే అవి కుళ్లిపోయే ప్రమాదం ఉందని హమాస్ అంతర్గత వ్యవహారాల శాఖ పేర్కొంది. వీటివల్ల మానవతా, పర్యావరణ ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్‌పై మెరుపు దాడి చేసిన హమాస్ మిలిటెంట్లు దాదాపు 200 మందిని బందీలుగా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించినప్పటికీ అందులోవిదేశీయులు ఎంతమంది ఉన్నా ≫2

# ఇక దసరా ప్రత్యేక రైళ్లు

## పండుగ రద్దీ నేపథ్యంలో పలు అదనపు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ తాజాగా మరికొన్ని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-వికారాబాద్-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

నర్సాపూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్07453 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18న, బుధవారం సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు వికారాబాద్ చేరుకుటుంది. తిరుగుప్రయాణంలో వికారాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07454 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, గురువారం సాయంత్రం 5:15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5:10 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాల గూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21న, వనివారం రాత్రి 10:05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 22న, ఆదివారం సాయంత్రం 4:35 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 4:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, రాయచూరు, మంత్రాలయంరోడ్, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

**గోరఖ్‌పూర్-మహబూబ్ నగర్-గోరఖ్‌పూర్‌ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**

గోరఖ్‌పూర్ నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 05303 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారాల్లో ఉదయం 8:30 గంటలకు బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 7:30 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 05304 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారాల్లో సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి, బుధవారం ఉదయం 9:00 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖలీలాబాద్, బస్తీ, గోండా, అశీషాబాద్, కాన్పూర్, సెంట్రల్, ఒరాయ్, ఝూన్సీ, బోపాల్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్; బెల్లంపల్లి, రామగుండం ఖాజీపేట, మల్కాజిగిరి, కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్లలో నిలుస్తాయి.

## ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో
# నైపుణ్యాభివృద్ధి కళాశాలలు

### మహిళా సాధికారత, గ్రామీణ యువతకు ఉద్యోగాల కల్పనకు అవకాశం
### మానవ వనరులను సద్వినియోగం చేస్తాం: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు16, పభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రాధాన్యత కల్పించే దిశలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. గ్రామాల్లో యువత పనులు లేకుండా ఉండేందుకు వీలుగా వ్యవసాయం,ఆ రంగ ఆధారిత అనుబంధ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికయుతంగా సిఎం జగన్మోహన రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ యువతకు వ్యవసాయ ఆధారిత రంగాల్లో పనిచేసేందుకు వీలుగా విద్యా కోర్సులను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దాంతో పాటుగా గ్రామీణ యువతకు ఐటిరంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేదిశలో చర్యలు చేపట్టింది. గ్రామాలన్నింటికి పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు, వర్క్ ఫ్రం హోమ్ నిర్వహణకు అవసరమైన సాంకేతికతను ఏర్పాటు చేస్తోంది.
ఇందుకు సంబంధించి రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అవసరతలకు అనుగుణంగా మానవ వనరులను సద్వినియోగంపై సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి, కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యను పూర్తి చేసుకునివచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధిఅవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. భవనాలనిర్మాణంఅత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితర అంశాల ప్రగతిపై సిఎం జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో ≫2

## సిఐడి విచారణలో లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్

2లో



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న దేవస్థానం ఇఒ, చైర్మన్‌లు

# ఇంద్రకీలాద్రికి భక్తుల 'క్యూ'లు

## వారి సౌకర్యాలకు పూర్తి ఏర్పాట్లు : ఇఒ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఈ ఏడాది బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి దసరా ఉత్సవాల్లో రెండవరోజు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొదటి రోజున దుర్గమ్మను 95 వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్జిత సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు తదితరాల ద్వారా రు.41లక్షల 60వేల 675ల ఆదాయం లభించిందన్నారు.
అలాగే సోమవారం శ్రీ గాయత్రి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. సోమవారం సాయంత్రం 5గంటల వరకు రు.500లు, రు.1400 టికెట్ల ద్వారా రు.7లక్షలు, రు.300 టికెట్లు, రు.950 టికెట్ల ద్వారా ≫2



సోమవారం విశాఖలో ప్రారంభమైన ఇన్ఫోసిస్ సిబ్బందితో సిఎం జగన్, మంత్రులు

# విశాఖకు మకాం

≫ విమానాశ్రయం అందుబాటులోకి రాబోతుందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింతవేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇన్ఫోసిస్ ప్రతినిధులు నీలాంజన్ రాయ్, నీలాద్రిప్రసాద్ మిశ్రా, ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులను, మంత్రి వర్గ సహచరులను ఆయన అభినందించారు. ఇది ఇలా ఉండగా, అచ్యుతాపురంలో లారస్ యూనిట్-2ను సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 460 కోట్ల రూపాయలతో నెలకొల్పుతున్నారన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల 1200 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. మరో రెండు యూనిట్లుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ రెండు యూనిట్లుకు 650 కోట్లతో నిర్మించనున్నారన్నారు. ఈ రెండు యూనిట్లు వల్ల 1200 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అనంతరం పరవాడ ఫార్మా సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తితిదే మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలుతున్న గాజా

≫ రనే విషయాన్ని పేర్కొనలేదు. ఈ క్రమంలో గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులను ఆపేస్తే బందీలను విడుదల చేసేందుకు హమాస్ మిలిటెంట్లు సిద్ధంగా ఉన్నారని ఇరాన్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని హమాస్ మిలిటెంట్లు మాత్రం ధృవీకరించలేదు.

**పౌరుల తరలింపు**

లెబనాన్ సరిహద్దు సమీపంలోని పౌరులను సురక్షితంగా తరలించేందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వం సిద్ధమైంది. ఒకవైపు హమాస్ మిలిటెంట్లతో పోరాడుతోన్న ఇజ్రాయెల్ సైన్యాలకు.. లెబనాన్‌లోని హిజ్బుల్లా సంస్థ నుంచీ ముప్పు పొంచి ఉంది. హిజ్బుల్లా బలగాలు ఇప్పటికే ఇజ్రాయెల్‌పై పులుమార్లు రాకెట్ దాడులకు పాల్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే .. లెబనాన్ సరిహద్దు నుంచి తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దుకు రెండు కిలోమీటర్ల దూరం పరిధిలోని నివాసితులను ఖాళీ చేయించేందుకు ఓ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు రెండు కిలోమీటర్ల దూరం పరిధిలోని నివాసితులను తరలించనున్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దు నుంచి తరలించనున్న పౌరులకు ప్రభుత్వ వసతి గృహాల్లో ఆశ్రయం కల్పిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. రక్షణశాఖ మంత్రి యోవ్ గాలంట్ ఈ ప్లాన్‌ను ఆమోదించినట్లు వెల్లడించింది. స్థానిక అధికార యంత్రాంగం, ఆతిథ్య వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నేషనల్ ఎమర్జెన్సీ మేనేజిమెంట్ అథారిటీ ఆధ్వర్యంలో తరలింపు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పింది. ఇదిలా ఉండగా.. హమాస్ దాడుల అనంతరం లెబనాన్ నుంచి కూడా హిజ్బుల్లా ఆధ్వర్యంలో ఇజ్రాయెల్ భూభాగంపై దాడులు జరిగాయి. ఇటీవల జరిపిన ఓ క్షిపణి దాడిలో ఒకరు మృతి చెందారు. ఇజ్రాయెల్ సైతం లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటరీ స్థావరాలపై దాడులు చేపడుతోంది. హమాస్, ఇతర పాలస్తీనియన్ మిలిటెంట్లు చేతుల్లో 199 మంది బందీలుగా ఉన్నారని ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన రేర్‌అడ్మిరల్ డానియెల్ హగారీ తెలిపారు. అయితే, బందీలుగా ఉన్నవారిలో విదేశీయులు ఉన్నారా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు. దాదాపు 10 రోజుల క్రితం ఇజ్రాయెల్‌పై మెరుపు దాడులకు పాల్పడిన హమాస్ మిలిటెంట్లు వందమందికి పైగా ఇజ్రాయెల్ దిగ్బంధం చేసింది. మరోవైపు బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాని ఐరాస చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు.



ముంబై-గోవా హైవే మార్గంలో కుప్పకూలిన ఫ్లైఓవర్

# మహారాష్ట్రలో తప్పిన ప్రమాదం

## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్

**ముంబై, అక్టోబరు 16:** మహారాష్ట్రలో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ కుప్పకూలింది. ముంబయి, గోవా హైవే మార్గంలోని రత్నగిరి జిల్లాలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్‌కు పగుళ్లు రావడంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముంబయి, గోవా జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మహా రాష్ట్ర రత్నగిరి జిల్లాలోని చిప్లున్ నగరంలో ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో బ్రిడ్జికి ఓ చోట పగుళ్లు వచ్చినట్లు సోమవారం ఉదయం గుర్తించారు. దాంతో చుట్టుపక్కల ప్రాంతాన్ని బారికేడ్లతో మూసివేసిన అధికారులు అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం బ్రిడ్జి ఒక్కసారిగా కుప్పకూలింది. దాంతో చుట్టుపక్కల రోడ్లపై ఉన్న ప్రజలు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంతో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బ్రిడ్జి కుప్పకూలుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# మరో 28 మందికి బీ-ఫారాలు అందజేసిన

# తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 16:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా మరికొంతమంది బీ-ఫారాలు అందుకున్నారు. సోమవారంనాడు 28 మందికి బీ-ఫారాలు ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు మొత్తం బీ-ఫారాలు అందుకున్న వారి సంఖ్య 97కు చేరింది. సోమవారంనాడు సిఎం చేతుల మీదుగా బీ-ఫారాలు తీసుకున్నవారిలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల ఈశ్వర్, నేతలు,సిట్టింగ్ ఎమ్మెల్యేలు సంజయ్ కల్వకుంట్ల, ఎన్.సంజయ్ కుమార్, కోరుకంటి చందర్, పుట్టమధు, చింత ప్రభాకర్, మంత్రి చామకూర మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు, కెపి వివేకానంద్, మాధవరం కృష్ణారావు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్, లాస్య నందిత, శానంపూడి సైదిరెడ్డి, డిఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్ నాయక్, చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేశ్, గండ్ర వెంకట రమణారెడ్డి బీ-ఫారాలు తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మొత్తం 28 మంది అభ్యర్థులు తీసుకున్నారు. దీంతో నేటి వరకు మొత్తం 97 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు అందాయి. ఇంకా 18 మంది అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వాల్సి ఉంది.

# కోట్ల నోట్ల గుట్టు రట్టు

≫ డింది. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక చింతకుంట లాల్‌కోట వద్ద ఈ ఘటన వెలుగు చూసిం ది. మేడ్చల్ పరిధిలోని దుండిగల్ వద్ద గాగిల్లాపూర్ వద్ద కారులో తరలిస్తున్న నాలుగు లక్షల 95 వేల రూపాయలను పోలీసులు జప్తు చేశారు.

**వనస్థలిపురంలో రూ.29.40 లక్షల జప్తు**

ఇదిలావుండగా విజయవాడ జాతీయ రహదారిపై వనస్థలిపురం పరిధిలో రాచకొండ ఎస్‌ఓటి పోలీసులు వాహ నాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 29.40 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. దీంతో పాటు మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో వాహనాల తనిఖీలో పోలీసులు 32 లక్షల రూపాయలను పోలీసులు జప్తు చేశారు. గచ్చిబౌలిలో నిర్వహించిన తనిఖీలో పది లక్షల రూపాయలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. ఇల్లందు సుదిమల వద్ద ఓ వ్యాపారి నుంచి ఈ నగదును పోలీసులు జప్తు చేశారు.

# ఇంద్రకీలాద్రికి భక్తుల 'క్యూ'లు

≫ రు.2,85,00, అలాగే వంద రూపాయల టికెట్లు ద్వారా రు.2లక్షల ఆదాయం, పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన ద్వారా రు.33వేలు, వెరసి రు.20,20,223ల ఆదాయం లభించిందన్నారు.

**అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లు: చైర్మన్ కర్నాటి రాంబాబు**

ఈ ఏడాది దసరా ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులకు వచ్చే అవకాశముందని ముందుగా తాము ఊహించి ఆ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఈరెండు రోజుల్లో జరిగిన ఏర్పాట్లు సమీక్షించుకుని ఎక్కడన్నా లోపాలుంటే వాటిని సరిదిద్దేలా అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. అలాగే తొలిరోజు ఆదివారం కావడంతో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చిన భక్తులందరికీ దర్శన ఏర్పాట్లు చేశామన్నారు.

# సిఐడి విచారణలో లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్

**విజయవాడ.అక్టోబరు16, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో నారా లోకేష్ సన్నిహితుడు తాడేపల్లిలో సిటక్ష్(సిఐడి) కార్యాలయానికి బుధ వారం హాజరయ్యారు.ఈ కేసులో రాజేష్‌పై పలు ఆరోపణలు వచ్చాయి,ఆయన ఒక రకంగా అజ్ఞాతంలోకి వెళ్లారు.ఈ క్రమంలో తనను అరెస్ట్ చేస్తారనే ఆందోళనతో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. నిధుల మళ్లింపులో తన ప్రమేయం ఉన్నట్లు సిఐడి ఎడిజి మీడియా వద్ద వ్యాఖ్యానించారని కిలారు తన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో కోరారు. ఈ సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కిలారు రాజేష్‌ను నిందితునిగా చేర్చలేదని స్పష్టం చేసారు. ఆయన అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకు ఆధారాలు లభించి,ఆయనను నిందితుని చేర్చాల్సిన పరిస్తితి ఉంటే 41 సీఆర్పీసీ పరిధిలో నోటీసు ఇస్తామన్నారు. సిఐడి వాదనలు విన్న తరువాత ఈ కేసులో అరెస్ట్ లేనప్పుడు ముందస్తు బెయిల్ ఏమిటీ అని ప్రశ్నించింది.ఈ పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని కేసు మూసివేసింది.కిలారు రాజేష్ ప్రస్తుతం సీఐడీ విచారణలో ఉన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:16/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 198950
2nd Prize Rs.7000/- 03005
3rd Prize Rs.3500/-
04929 16625 25985 27437 30172
56421 65500 86907 88451 99937
4th Prize Rs.200/-
0695 1664 1939 2302 2460 5436 5471
6662 6772 9641
5th Prize Rs.100/-
0682 1533 2664 2689 2842 2916 5777
7910 8391 8701
6th Prize Rs.50/-
0089 1753 3520 4580 5730 7249 8475
0195 2000 3629 4588 5811 7449 8796
0196 2027 3704 4650 5837 7462 8995
0349 2060 3733 4719 5867 7680 9211
0493 2213 3875 4857 6015 7795 9384
0623 2284 3903 4871 6017 7842 9499
0626 2766 3965 4901 6140 8006 9509
0653 2834 4033 5111 6212 8031 9612
0699 2845 4209 5141 6358 8063 9706
1046 2924 4404 5212 6589 8071 9887
1337 3186 4476 5277 6685 8246
1364 3226 4517 5304 6771 8284
1399 3336 4530 5450 6933 8288
1610 3364 4558 5517 7048 8425
1729 3410 4576 5720 7186 8469

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 223638
2nd Prize Rs.7000/- 81805
3rd Prize Rs.3500/-
10618 12664 45913 71836 78722
81590 83478 85839 87098 91691
4th Prize Rs.200/-
1901 2271 3295 4811 4978 5055 6563
8484 8967 9439
5th Prize Rs.100/-
0002 1654 2016 2378 2738 7580 7748
8627 9353 9886
6th Prize Rs.50/-
0039 1958 2855 4486 5661 7613 8946
0057 1961 2932 4488 6114 7728 8998
0288 1973 3025 4496 6164 7821 9026
0379 2046 3059 4553 6307 7904 9076
0575 2060 3190 4586 6332 8144 9360
0951 2163 3782 4674 6484 8263 9405
1018 2182 3847 4830 6534 8338 9574
1316 2211 3849 4900 6598 8340 9643
1356 2269 3913 4902 6615 8359 9660
1358 2307 3927 5044 6716 8492 9831
1520 2414 4039 5165 6726 8493
1563 2490 4068 5346 6774 8635
1682 2583 4284 5405 7081 8756
1858 2742 4293 5427 7199 8769
1886 2853 4425 5507 7245 8829

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:16/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 113579
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
17156 31304 48753 50179 54378
61591 67752 70705 89050 92418
4th Prize Rs.200/-
2246 2328 2459 3011 3278 3664 5965
6356 8068 9739
5th Prize Rs.100/-
0198 1088 2262 3621 4227 6637 7111
8113 8123 8244
6th Prize Rs.50/-
0073 1722 2672 4035 5675 7341 8751
0096 1745 2727 4098 5811 7399 8794
0161 1760 2757 4107 5830 7586 9172
0243 1804 3115 4131 5928 7919 9262
0265 1866 3124 4395 5999 8007 9333
0323 1945 3172 4558 6067 8019 9377
0372 2074 3184 4698 6353 8112 9465
1212 2094 3335 5008 6398 8155 9511
1218 2096 3351 5047 6573 8176 9595
1247 2231 3570 5113 6582 8206 9887
1369 2263 3623 5316 6624 8425
1449 2291 3653 5369 6757 8457
1497 2339 3838 5453 6911 8692
1587 2432 3865 5512 6986 8724
1654 2592 3999 5637 7022 8736

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 625160
2nd Prize Rs.7000/- 91735
3rd Prize Rs.3500/-
13308 35549 45162 45327 56085
59825 63434 66005 81019 87573
4th Prize Rs.200/-
1245 1904 3811 3816 4555 4599 4825
4904 5320 8646
5th Prize Rs.100/-
1130 1295 2039 3178 3215 5621 8378
9254 9305 9576
6th Prize Rs.50/-
0008 1705 2963 4298 5667 6767 8985
0210 1726 3054 4354 5772 6801 9022
0244 1738 3067 4476 5814 6946 9074
0248 1826 3221 4481 5928 7173 9112
0306 1915 3236 4658 6206 7422 9194
0406 1917 3246 4771 6220 7568 9408
0429 1988 3273 4780 6255 7674 9617
0792 2167 3362 4934 6337 7905 9803
0891 2316 3648 5025 6356 8062 9939
1075 2423 3719 5088 6402 8118 9972
1141 2442 3740 5386 6416 8184
1172 2624 4064 5437 6507 8231
1214 2690 4081 5532 6520 8396
1347 2704 4177 5607 6662 8418
1622 2870 4281 5619 6697 8911

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:16/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 923424
2nd Prize Rs.7000/- 38168
3rd Prize Rs.3500/-
17239 34032 43612 45131 52780
56275 57621 77015 84087 92888
4th Prize Rs.200/-
0937 1833 2339 6149 7027 7041 7878
8814 9252 9673
5th Prize Rs.100/-
0099 0358 1408 1494 3332 5251 5805
7934 9208 9592
6th Prize Rs.50/-
0041 1072 2204 3506 4650 5879 8383
0133 1249 2223 3521 4803 5919 8489
0248 1294 2363 3640 4854 5974 8552
0261 1295 2505 3693 4909 6185 8736
0269 1374 2576 3720 4924 6501 9072
0295 1645 2733 3779 4947 6642 9086
0324 1665 2755 3875 5130 6664 9302
0400 1757 2797 3894 5201 6709 9501
0498 1768 2855 3926 5348 6985 9861
0554 1774 2923 4171 5358 6989 9990
0598 1913 2930 4420 5474 7058
0763 1971 3139 4450 5569 7327
0794 2061 3140 4463 5631 7424
0844 2077 3242 4475 5656 7667
0858 2082 3445 4502 5703 8240

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 494680
2nd Prize Rs.7000/- 13096
3rd Prize Rs.3500/-
13000 19397 21948 24865 33852
36623 49745 77775 78510 87767
4th Prize Rs.200/-
0105 0203 4228 4421 5598 6953 7937
8514 8614 9615
5th Prize Rs.100/-
0799 1207 1680 2764 3103 4679 6881
7442 7696 9043
6th Prize Rs.50/-
0037 1724 2819 4787 5871 7666 9330
0099 1735 2985 4791 6051 7865 9362
0662 1818 3049 4812 6210 8042 9505
0922 2032 3104 4951 6242 8063 9523
1118 2178 3295 4955 6322 8080 9524
1197 2265 3299 5018 6342 8141 9714
1212 2302 3318 5284 6484 8216 9830
1322 2370 3338 5337 6546 8356 9901
1391 2431 3475 5350 6550 8460 9947
1426 2526 3563 5369 6570 8591 9951
1461 2656 3650 5381 7339 8798
1518 2702 3985 5501 7498 9019
1591 2738 4132 5601 7511 9051
1632 2783 4454 5640 7530 9134
1652 2788 4767 5839 7633 9227

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:16/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 961122
2nd Prize Rs.7000/- 09229
3rd Prize Rs.3500/-
02555 07545 23897 29894 31763
42357 66189 68479 78405 87574
4th Prize Rs.200/-
0044 1287 1344 2072 3442 6455 6637
7689 7719 7814
5th Prize Rs.100/-
0025 2740 3685 5043 6279 6489 6932
7067 7281 9722
6th Prize Rs.50/-
0031 2430 3211 4633 5994 6891 8980
0308 2462 3226 4868 6004 6963 9289
0389 2466 3335 4945 6046 7031 9406
0635 2477 3492 4964 6059 7189 9427
0977 2485 3686 4998 6065 7291 9461
1307 2523 3742 5147 6147 7957 9729
1479 2524 3828 5154 6203 8030 9744
1686 2543 3862 5197 6234 8154 9758
1727 2576 3910 5243 6275 8202 9787
1952 2682 3982 5364 6337 8328 9861
2023 2714 4086 5375 6370 8427
2165 2855 4190 5472 6502 8442
2241 2861 4320 5581 6614 8462
2301 2895 4351 5820 6722 8616
2397 3116 4376 5961 6889 8903

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 494555
2nd Prize Rs.7000/- 98345
3rd Prize Rs.3500/-
08411 20895 29794 53748 57948
65527 85395 87787 92182 98348
4th Prize Rs.200/-
0558 2291 2374 3065 4908 6026 6643
7027 9950 9963
5th Prize Rs.100/-
0592 1037 3898 4788 4867 5304 5679
7004 7637 7829
6th Prize Rs.50/-
0001 1009 2420 4321 5869 7112 8938
0050 1050 2432 4698 5966 7166 9198
0110 1147 2466 4701 6210 7212 9213
0165 1205 2596 4711 6411 7259 9271
0207 1244 2795 4789 6577 7271 9389
0336 1363 2866 4951 6708 7456 9686
0408 1417 2894 5118 6767 7461 9733
0448 1456 2954 5238 6803 7780 9744
0470 1615 3252 5417 6808 7878 9862
0520 1731 3268 5447 6871 8090 9905
0629 1855 3286 5474 6881 8161
0737 1959 3322 5495 6890 8602
0825 1967 3339 5744 7023 8838
0898 2040 3672 5761 7059 8852
0901 2123 3964 5789 7080 8927

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:16/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 629938
2nd Prize Rs.7000/- 22767
3rd Prize Rs.3500/-
16481 23411 25558 26964 29026
32031 73067 82071 88508 98614
4th Prize Rs.200/-
0440 0573 2419 2798 4292 6274 7522
7820 9007 9715
5th Prize Rs.100/-
0189 0370 0511 0567 1206 2019 4743
5449 5742 8893
6th Prize Rs.50/-
0129 1235 3196 5472 6768 7918 9339
0149 1306 3256 5737 6778 8005 9401
0157 1376 3617 5746 6862 8089 9578
0190 1627 3720 5824 6885 8097 9609
0500 1640 3743 5833 6925 8161 9641
0521 2008 3945 5873 7012 8230 9655
0561 2024 4196 5901 7048 8416 9816
0595 2157 4267 5918 7113 8503 9910
0602 2235 4290 5981 7137 8574 9946
0730 2244 4509 5982 7172 8610 9949
0733 2350 4846 5990 7472 8778
0767 3001 4901 6445 7473 8786
0880 3026 4999 6515 7840 8821
0970 3043 5446 6546 7858 8954
1082 3128 5448 6734 7903 9316

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 156746
2nd Prize Rs.7000/- 45444
3rd Prize Rs.3500/-
12565 17169 23976 28391 42293
43936 51843 58060 79354 96211
4th Prize Rs.200/-
0451 0844 1329 3500 5612 6083 6192
6337 6787 8562
5th Prize Rs.100/-
0627 0740 2363 3975 5298 6476 6856
7248 8854 9628
6th Prize Rs.50/-
0156 1479 3117 4349 5433 6536 8174
0354 2040 3171 4350 5501 6756 8420
0460 2108 3239 4371 5532 6758 8496
0564 2117 3286 4381 5617 6808 8618
0646 2166 3326 4624 5677 6894 8991
0824 2169 3339 4706 5690 6995 9228
0862 2399 3597 4727 5755 7266 9323
0918 2497 3681 4751 5911 7408 9358
0968 2582 3743 5001 5931 7479 9735
1054 2620 3826 5080 5971 7493 9909
1265 2644 3918 5143 5983 7531
1273 2654 3999 5213 6051 7569
1364 2869 4045 5227 6278 7593
1393 2873 4204 5286 6358 7737
1419 3097 4313 5379 6464 7810

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:16/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 527207
2nd Prize Rs.7000/- 49748
3rd Prize Rs.3500/-
16265 27942 49188 51188 51742
62535 73209 84709 84931 95627
4th Prize Rs.200/-
1590 2806 4995 5768 6415 7134 7741
8616 9409 9869
5th Prize Rs.100/-
0574 0936 1674 1771 5550 5907 6464
7281 7569 8610
6th Prize Rs.50/-
0041 1850 3044 4192 5943 7988 9019
0143 1926 3173 4217 6116 8013 9020
0191 1952 3208 4261 6202 8173 9230
0395 2232 3313 4332 6239 8274 9334
0496 2335 3616 4639 6314 8307 9472
0577 2359 3660 4708 6569 8348 9601
0579 2460 3673 4768 6578 8354 9655
0619 2539 3813 4909 6745 8388 9853
0678 2650 3837 5022 6825 8560 9863
0727 2673 3889 5081 6958 8643 9922
1027 2694 3945 5169 7008 8676
1038 2846 3998 5188 7249 8751
1198 2939 4067 5379 7266 8752
1736 2952 4071 5608 7388 8910
1741 3031 4085 5619 7550 8947

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 237895
2nd Prize Rs.7000/- 61880
3rd Prize Rs.3500/-
15222 15587 26633 48686 59595
61473 72440 72696 83455 94109
4th Prize Rs.200/-
0224 1054 4189 4919 5083 6489 7382
7425 8336 8683
5th Prize Rs.100/-
0549 0607 1788 1956 2561 5730 5815
6271 6775 8401
6th Prize Rs.50/-
0107 1966 3875 5461 7418 8653 9480
0324 2009 4112 5642 7537 8667 9555
0564 2114 4320 5647 7557 8715 9619
0624 2138 4325 5790 7570 8784 9627
0762 2352 4406 5831 7584 8923 9751
0873 2731 4429 5865 7591 8940 9815
0912 2876 4448 5989 7600 8955 9831
1083 3117 4527 6187 7659 9026 9887
1089 3279 4916 6214 7733 9034 9997
1117 3321 4948 6234 7897 9037 9998
1146 3323 5127 6248 7977 9090
1423 3449 5181 6394 8010 9117
1452 3452 5319 6594 8131 9143
1521 3460 5430 7120 8331 9193
1831 3678 5454 7390 8457 9214

# ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి జెనీవాలోని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారతదేశపు కొత్త శాశ్వత ప్రతినిధిగా కేంద్రం నియమించింది. ఇండియన్ ఫారిన్ సర్వీస్ 1995 బ్యాచ్‌కు చెందిన అరిందమ్ బాగ్చిని భారతదేశం తరఫున యూఎస్ తదుపరి రాయబారి, శాశ్వత ప్రతినిధిగా నియమించినట్లు కేంద్ర విదేశాంగ శాఖ సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. అరిందమ్‌బాగ్చి త్వరలోనే ఈ బాధ్యతలను చేపట్టనున్నారు. అరిందమ్ బాగ్చి 2021లో భారతవిదేశాంగ శాఖ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఆ సమయంలో కోవిడ్ మహమ్మారి, వాస్తవ నియంత్రణ రేఖ వద్ద చైనాతో తలెత్తిన ప్రతిష్టంభన వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో జి20సదస్సుకు భారత్ ఆతిథ్యంఇవ్వడం, భాగస్వామ్యదేశాల్లో భారత్‌పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకోవడంతో ఆయనను యూఎన్ శాశ్వత ప్రతినిధిగా నియమించాలని కేంద్రం నిర్ణయించింది

# నైపుణ్యాభివృద్ధి కళాశాలలు

≫ చట్టం తీసుకుని వచ్చామన్నారు. సృజనాత్మక రంగంలో రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్దమైన వాటిలో డెల్, హెచ్‌పీ,టిసిఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ,సీఎంవో అధికార వర్గాలుఈ విషయమై కీలక సమాచారాన్ని అందిస్తూ జాతీయ అంతర్జాతీయ స్దాయిలో రాణించడానికి వీలుగా మన యువతను తీర్చిదిద్దాలని సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్దిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ది దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే సిఎం జగన్మోహనరెడ్డి ప్రకటించిన క్రమంలో నూతన పారి శ్రామిక విధానాన్ని అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగానే ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.గతంలో వారందించిన సమగ్ర నివేదికలకు అనుగుణంగా కార్యచరణ ఉండాలని తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ది రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,పరిశ్రమల స్దాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం,అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ది చేయడం.,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర ్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారు.ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ది దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు.ఎ.వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర ్సలు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు..మన రాష్ట్రంలో అపార మానవ వనరులున్నాయన్నారు. వివిధరంగాల్లో ఈ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు. స్దానికంగా మానవ వనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సిఎం జగనో ్మహనరెడ్డి అభిప్రాయ పడుతున్నారు.అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్,కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణ తీసుకునే పనిలేకుండా,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్ది అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్దల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ రా.1.26, విశాఖ రా.8.31
వ.రా.12.36-2.14,
దు.ఉ.8.21-9.08, 2)
రా.10.39-11.29, చిత్ర కార్తె
శుభసమయం ఉ.6.30-7.18
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మిథునం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి.

**తుల :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురైన సన్నిహితుల సాయం అందుకుంటారు.

**మకరం :** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**కుంభం :** సంతానంనాకు నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం.

**మీనం :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. వ్యాపారంలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు తప్పించుకోవడం కుదరదు

## కుప్పం నుంచి బాబు పోటీ చేస్తారనే నమ్మకం లేదు

## సిఎం జగన్ పాలనలో సుఖశాంతులతో ప్రజలు: చిత్తూరు ఎంపి రెడ్డప్ప



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న చిత్తూరు ఎంపి రెడ్డెప్ప

**కుప్పం, అక్టోబరు 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజల్లో సింపతీ (సానుభూతి) రాదని తప్పు చేసిన వారు చట్టాలనుంచి తప్పించుకోవడం కుదరదని స్కిల్ కేసులో అడ్డంగా దొరికిపోయారని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుప్పం నుంచి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు పోటీచేస్తారనే నమ్మకం తమకు లేదన్నారు. చంద్రబాబు ప్రజల డబ్బు దోచుకున్నారని అయితే చంద్రబాబు అరెస్ట్‌తో దేశం నేతలు ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నారని వారివి వికృతచేష్టలు అని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులను ఎవరైనా పాటించాల్సిందేనన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉన్నారన్నారు. నాలుగున్నర ఏళ్లలో దేశం శ్రేణులే వైకాపాను ఇబ్బంది పెట్టాలని చూశారన్నారు. వచ్చే ఎన్నిలు పేదలు, పెత్తందార్ల మధ్య జరిగేవన్నారు. తెలుగుదేశంతో యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యకర్తలు, నేతలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారంకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని, కార్యకర్తల సంతోషం కోసం సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, ఎమ్మెల్సీ డా॥ సిపాయి సుబ్రమణ్యం, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

## అవినీతి పరుని నీతిమంతునిగా నిరూపించేందుకు విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక అవినీతి పరుడిని నీతివంతునిగా నిరూపించేందుకు టిడిపితో కలిసి జనసేన.సిపిఐ. సిపిఎం పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తోందని వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ బహిరంగంగా, బరితెగించి రూ. 370కోట్లు బయటకు పంపించి హవాల ద్వారా చంద్రబాబు తీసుకున్నారన్నారు. కోర్టులో ఈ అంశంపై ఫైట్ చేసి నిర్దోషిగా నిరూపించుకోవాలన్నారు. మరో వైపు ప్రజా కోర్టులో తన నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. త్వరలోనే ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు. విచారణకు రాకుండా తప్పించుకొని జనంలోకి వెళ్లి 73 ఏళ్ల వయస్సులో నన్ను అరెస్ట్ చేసారని దొంగ ఏడుపులు ఏడ్చి సానుభూతి పొందాలని చేసారన్నారు. నిలువు దోపిడిచేసి, అడ్డంగా రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. వీళ్లు ఏప్రయత్నాలు చేసినా, జాకీలు పెట్టి లేపినా కూడా పైకి లేవలేకపోతున్నారు. అసలైన కొడుకే ఢిల్లీలో కూర్చుంటున్నారు. టిడిపి నాయకులు ఎవరు కూడా బయటకు రాలేకపోతున్నారు. దోషిఅన్నది జనానికి తెలిసిందన్నారు. చంద్రబాబు అవినీతి విషయంలో చట్టం తన పని చూసుకుంటుందన్నారు. పొద్దున లేస్తే వాళ్లు అవినీతి పరులంటూ మాట్లాడే కొందరు విపక్ష నేతలు చంద్రబాబు అవినీతి బహిర్గతమైన ఎందుకు సమర్ధిస్తున్నాయన్నారు. ఒకప్పుడు ఇవే రాజకీయ పక్షాలు చంద్రబాబు అవినీతిపై దుమ్మెత్తి వేసిన విషయం మరచిపోయయా అని ప్రశ్నించారు. కోర్టు పరిదిలోని అంశాలు వీరేందుకు ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారన్నారు. చంద్రబాబును ఈపక్షాలుఎందుకు సమర్ధిస్తున్నాయి, ఈ పక్షాలు చంద్రబాబు అవినీతి పరుడు కాదని నిరూపించగలవా? అని ప్రశ్నించారు.

# ఆకట్టుకుంటున్న జ్ఞానమ్మ బొమ్మల కొలువు

## కిట కిట లాడుతున్న అమ్మవారి ఆలయాలు

## అలంకరణలతో ఆకట్టుకుంటున్న అమ్మవార్లు



**శ్రీకాళహస్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు మిన్నుముట్టుతున్నాయి. చక్కటి అలంకరణలతో భక్తులను అకట్టుకుంటున్నాయి. ఆదివారం నుంచి దసరా సంబరాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుంచి పట్టణంలోనూ చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంతేకాక ఇటీవల కాలంలో మహిళలు ఓంశక్తి మాల ధరించి నిత్యపూజల్లో పునీతమౌతున్నారు.

**ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరాఉత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో బొమ్మలను ఏర్పాటు చేశారు. రక రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. చక్కటి విద్యుత్ దీపాలంకరణ జరిపారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు బుధవారం చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు. అలంకారాల్లో ఒక ఆలయం మించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.

**కనకాచలంపై ప్రత్యేకాకర్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

# అమరావతి అసైన్డ్ భూముల కేసు రీఓపెన్ చేసిన హైకోర్టు



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అసైన్డ్ ల్యాండుల కేసులో చంద్రబాబుపై నేరాభియోగం ఉన్న కేసును రీఓపెన్ చేయాలని ఏపీ హైకోర్టు నిర్ణయించింది. ఈ కేసులో ఇప్పటికే విచారణ పూర్తయింది. ఈ కేసుపై ఏపీ హైకోర్టు తీర్పును ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని సీఐడీ హైకోర్టులో పిటిషన్ వేసింది. కొత్త ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది., కొన్ని ఆడియోలు ఈ కేసుకు సంబంధించి ఉన్నాయని వివరించింది. వాటిని మంగళవారం కోర్టుకు అందజేస్తామని స్పష్టం చేసింది. కేసును తిరిగి తెరవడానికి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఎపి హైకోర్టు కోరింది. విచారణను నవంబర్1కి వాయిదా వేసింది. అమరావతిలో రాజధాని ఏర్పాటుకు ముందుగానే వ్యూహరచన చేసి, చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు భారీ భూములు సేకరించారని అభియోగం, అసైన్డ్ భూములను నిబంధనలను అనుగుణంగా స్వాధీనం చేసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి. గతంలో ఎపి హైకోర్టు ఈ కేసును మూసివేసినా,, సిఐడి ఆధారాలు అప్పగించడంతో తిరిగి విచారణకు ఆదేశించింది.

## పంచభూతాలను సక్రమంగా వినియోగించుకోవాలి

### ఆచార్య కుటుంబశాస్త్రి



**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** పంచభూతాలైన నేల, నింగి, నీరు, అగ్ని, గాలిని సక్రమంగా వినియోగించుకోవాలని వేదాలు ఘోషిస్తున్నాయని గుజరాత్‌లోని సోమనాథ్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య వెంపటి కుటుంబశాస్త్రి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నాదనీరాజనం వేదికపై నిర్వహిస్తున్న శ్రీనివాస వేద విద్వత్ సదస్సులో ఆయన మాట్లాడుతూ పంచభూతాలే ప్రకృతికి మూలమని, వీటిని రక్షించుకోవాలని సూచించారు. మానవజీవన వికాసానికి అవసరమైన అన్ని వియాలను మన పూర్వీకులు వేదాల ద్వారా అందించారని తెలిపారు. వేదవిజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు టిటిడి వేదవిద్వత్ సదస్సు నిర్వహించడం ఆనందనీయమన్నారు. ముందుకుగా వేదపండితులు నాలుగు వేదాల్లోని వేదాలను పారాయణం చేశారు.

# తెలంగాణాలో మూడోసారి కెసిఆర్ అఖండవిజయం సాధిస్తారు

## - తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి అఖండవిజయం సాధించి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఆయన అడుగుజాడల్లో తాము పనిచేసేందుకు మళ్లీ అవకాశం కల్పించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెంటనడిచామని, రాష్ట్ర పునర్నిర్మాణంలో ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామనిఅన్నారు. భవిష్యత్తులోనూ వారితో కలసి పనిచేసే అవకాశం కల్పించాలని భగవంతుడ్ని ప్రార్థించినట్లు గౌడ్ తెలిపారు. తెలంగాణాలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి కెసిఆర్ చేతుల మీదుగా బి.ఫారమ్ అందుకున్న తరువాత తొలిసారిగా తిరుమలకు వచ్చానన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం దర్శించుకున్నట్లు చెప్పారు. తనకెంతో ఆనందంగా ఉందని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని జోస్యం చెప్పారు. ఉదయం విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకుని వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు.



## చిన్నశేషవాహనంలో ఆధ్యాత్మిక గ్రంథాలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం పలువురు ఆధ్యాత్మిక వేత్తలు రచించిన మూడు గ్రందాలను ఆవిష్కరించారు. వైద్యం వేంకటేశ్వరాచార్యులు రచించిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసం, అంబికా అనంత్ రచించిన అంబ్రోసియల్ గ్లోరీ ఆఫ్ తిరుమల, తిరుమల లీలామృతం, చివుకుల రమాకాంత్‌శర్మ రచించిన మహర్షులు లోకోపకార వ్రతం గ్రంధాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, రచయితలు ఆవిష్కరించారు.

## నేటి నుంచి జన్మభూమి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే (రద్దుచేసిన) విశాఖపట్నం- లింగంపల్లి- విశాఖపట్నంల మధ్య తిరిగే జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు విశాఖపట్నం- మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12805 జన్మభూమి సూపర్ పాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 17 మంగళవారం నుంచి, లింగంపల్లి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12806 జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 18 బుధవారం పునఃప్రారంభం కానున్నాయి. అలాగే మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17 మంగళవారం నుంచి, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 బుధవారం నుంచి పునరుద్ధరించామని అన్నారు.

# భక్తురాలిలో భగవంతుడ్ని వీక్షించిన కానిస్టేబుల్

## -సేవాభావంతో మానవత్వం చాటుకుని..



**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే ఎక్కడైనా బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులు వారిపని వారుచేసుకెళ్ళడం గమనిస్తుంటాం. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో జరుగుతున్న వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసులు తమవంతుగా సేవచేసి మానవత్వం చాటుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా సోమవారం ఉదయం తిరుమలలో జరిగిన చిన్నశేషవాహనంసేవ రోజు ఆలయం వద్దకు చేరుకునేందుకు ఒక వృద్ధురాలు(60)రాంభగీచా బస్టాండు వద్ద చేతిలోని లగేజీసంచిని మోయలేక మోసుకుంటూ వస్తోంది. అక్కడే విధుల్లో ఉన్న బాపట్ల జిల్లా సుండూరు పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ రాజశేఖర్ ఆమెను గమనించాడు. వెంటనే బ్రహ్మోత్సవాల్లో సేవాభావం, భక్తుల్లో భగవంతుడ్ని చూస్తూ సేవచేయాలని హితవు చేసిన తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి సూక్తులు ప్రతిధ్వనించాయి. వెంటనే తనున్న చోటునుండి ముందుకు కదిలి వృద్ధురాలి లగేజీసంచిని తీసుకుని మరో చేత్తో ఆమె చేయిపట్టుకుని జాగ్రత్తగా ఆమె చేరాల్సిన చోటుకు చేర్చాడు. దీన్ని గమనించిన పలువురు శ్రీవారి భక్తులు, శ్రీవారి సేవకులు, తోటి పోలీసులు, స్థానికులు కానిస్టేబుల్ రాజశేఖర్ ఉదారస్వభావాన్ని అభినందించారు. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కానిస్టేబుల్‌ను ఆదర్శంగా తీసుకుని మిగిలిన పోలీసులు మానవతాదృక్పథంతో శ్రీవారి భక్తులకు సేవచేయాలని కోరారు. ఇదీ దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తున్నానని, స్వామివారి పిలుపుమేరకు వృద్ధురాలికి తనవంతుగా సాయం అందించానని కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



ఐదుతలల చిన్నశేషునిపై మలయప్ప కటాక్షం


## బద్రీనారాయణుడి అలంకారంలో శేషాద్రివాసుడు

### చిన్నశేషవాహనంపై అభయం

**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా భక్తులను కటాక్షిస్తున్నాడనంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు తార్కాణంగా శేషాచలం కొండల్లోని తిరుమలగిరుల్లో అంగరంగవైభవంగా మొదలైన శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు సోమవారం ఉదయం బద్రీనారాయణుడి అలంకారంలో శంఖుచక్రాలతో యోగముద్రలో ఐదుతలల చిన్నశేషునిపై వేంచేపుచేశారు. తిరుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించాడు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. చిన్నశేషునిపై కొలువుదీరిన స్వామివారిని దర్శిస్తే కుటుంబ శ్రేయస్సుతో బాటు కుండలీనీయోగ సిద్ధిఫలం లభిస్తుంది. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తెలంగాణామంత్రి శ్రీనివాస్ గౌడ్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వీణాపాణిగా వెంకన్న

### హంసవాహనంపై దేవదేవుడు



**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి చదువుల తల్లిగా శ్రీనివాసుడు అలంకారంలో వీణాపాణిగా సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. హంస అనేపదానికి అనేక అర్థాలున్నాయి. శ్రీనివాసుడు హంసవాహనంపై ఊరేగడం ఆనందదాయకం. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగి పుంగవుల మనస్సరస్సులలోవిహరిస్తారు. హంస స్వరూపుడైన దేవదేవుడు వీణాపాణిగా రాత్రి 7 గంటల నుండి 9గంటల వరకు తిరువీధులలో విహరిస్తూ భక్తులనుకటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాల్లో తొలిసారిగా

## వెహికల్ పాస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అప్లికేషన్

### ఒకే సంస్థ, ఒకే వెబ్‌సైట్, ఒకే మొబైల్‌యాప్



**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఇదివరకు ఎన్నడూలేనంతగా తొలిసారిగా వెహికల్ పాస్ మేనేజ్‌మెంట్ సిస్టస్ అప్లికేషన్ రూపొందించి తిరుపతి శివారుప్రాంతాల్లో వాహనాలకు పాస్‌లు మంజూరుచేశామని టిటిడి ఐటి జిఎం సందీప్‌రెడ్డి తెలిపారు. దీనిద్వారా తిరుమలలో వాహనాల రద్దీ పెరిగినపుడు విజిలెన్స్ అధికారులు తిరుపతిలోనే పార్కింగ్ వసతి కల్పించారని అన్నారు. బ్రహ్మోత్సవాల వాహనసేవలను సోషల్ మీడియాద్వారా ప్రత్యక్షప్రసారం చేస్తున్నామన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం తిరుమలలోని రాంభగీచా విశ్రాంతి గృహంలో ఉన్న మీడియాసెంటర్‌లో టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ పి.నీలిమ, టిటిడి ఐటి మేనేజర్లు నాదముని, నాగరాజరెడ్డితో కలసి ఐటి జిఎం సందీప్‌రెడ్డి పలు అంశాలను వివరించారు. టిటిడి ఐటి విభాగం ఎప్పటికప్పుడు ఆధునికత సాంకేతికతను అందిపుచ్చుకుని సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను రూపొందించడం ద్వారా శ్రీవారి భక్తులకు దర్శనం ,ఆర్జితసేవలు, గదులు, లడ్డూప్రసాదం తదితర సేవలను వేగంగా, పారదర్శకంగా అందిస్తోందన్నారు. ఒకేసంస్థ, ఒకే వెబ్‌సైట్, ఒకే మొబైల్‌యాప్ అనే నినాదం మేరకు వెబ్‌సైట్ పేరును "టిటిడేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"గా మార్చామని వెల్లడించారు. తద్వారా టిటిడికి సొంతంగా ట్రేడ్‌మార్క్ ఉంటుందని, నకిలీ వెబ్‌సైట్లను నియంత్రించే అవకాశం లభిస్తుందని అన్నారు.

2021వ సంవత్సరం నుండి టిటిడి వెబ్‌ఐట్, యాప్‌క్లౌడ్‌కు మారా యని, అప్పటినుంచి వేగవంతంగా దర్శన టిక్కెట్లు, దర్శన ఆర్జిత సేవలు, గదుల బుకింగ్ జరుగుతోం దన్నారు. తిరుపతిలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామని, తిరుమలలో పారదర్శకంగా గదులు కేటాయింపుకు ముఖగుర్తింపు ఆధారిత సాంకేతికతను అమలుచేస్తున్నామన్నారు. ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ తోబాటు తిరుమలలోని సిఆర్ఒ కార్యాలయంలో ఆఫ్‌లైన్ ఎలక్ట్రానిక్ లక్కీడిప్ అమలుచేస్తున్నామని తెలిపారు. స్విమ్స్, బర్డ్ ఆస్పత్రుల్లో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్ ద్వారా మెరుగైన పాలన జరుగుతోందన్నారు. టిటిడి ఉద్యోగుల ఇళ్లస్థలాలకు సంబంధించి డిప్‌ను ఎలక్ట్రానిక్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని ఐటి జిఎం సందీప్ తెలిపారు.

వార్త

కీర్తి, గౌరవం పొందాలంటే తక్కువగా, చక్కగా మాట్లాడాలి.
-ట్రెంచ్

# కప్పదాట్ల కట్టడెప్పుడు?

ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పలుగా చెరువు నిండిన గప్పలు పది వేలు చేరు గదరా సుమతీ..ఏనాడో అన్నారు సుమతీ శతక కారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో ఈ సంప్రదాయం ఉందేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకునే సుమతీశతకకారుడు వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది.ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఏ పార్టీకి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఈ కప్పదాట్లను ప్రోత్సహిస్తున్నాయి. పార్టీ సిద్ధాంతాలను అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంలో పడుతుందేమోననే అనుమానాలు కూడా ప్రజాస్వామ్యప్రియులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీల ఫిరాయింపులను నిరోధించడానికి ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి ఎన్నికల సమయంలో పార్టీలపరంగా పసుపు బియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ఒకనాడు ఉత్తర భారతదేశంలోనే ఆయారం గయారంలకు సంప్రదాయం ఉండేది. ఇప్పుడు దక్షిణాదిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఊపందుకున్నది. గతంలో లేదని కాదు. గతంలోనూ పార్టీలు మార్చారు. కానీ ఆనాడు సిద్ధాంత పరంగా విభేదాలు వచ్చినప్పుడు పార్టీలు మారేవారు. అంతేకాదు నైతిక విలువలతోపాటు ప్రజలకు ఏం చెప్పుకోవాలి? ఎలా తమను తాము సమర్థించుకోవాలి? అనే జంకు ఉండేది. అందుకే కార్యకర్తల సమావేశాన్ని విస్తృత స్థాయిలో ఏర్పాటుచేసి తాము ఎందుకు పార్టీ మార్చాల్సి వస్తుందో వివరంగా చెప్పి ఆ తర్వాతనే పార్టీ మారేవారు. ఇప్పుడు అవేమీ లేవు. పార్టీ మార్పులు ఒకటి, రెండు సందర్భాల్లో అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో లేక అధికార పీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని న్యాయంగా, ధర్మంగా నైతికంగా కప్పదాట్లు సరైనవని సమర్థించలేం. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికములందు ప్రాణ విత్త మాన భంగమందు జగతి గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు నఘము పొంద దదీప' అన్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకువచ్చిందికాదు. ఆనాడు వామనుడు రూపంలో వచ్చిన విష్ణుమూర్తికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవద్దని బలిచక్రవర్తి రాక్షసగురువు శుక్రాచార్యుడు చేసినహితబోధ ఇది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ఈ సడలింపులు ఇచ్చారు.అలాంటి కష్ట ఆపద పరిస్థితుల్లో కూడా బలి ఆ నీతిని పాటించలేదు. ఆయన అందుకే నేటికీ చిరస్మరణీయుడు అయ్యాడు.పోని కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అలాంటి ఆపద సమయంలో గీత దాటాడంటే కొంతవరకు అర్థంచేసుకోవచ్చు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. టిక్కెట్ రాలేదనో, పార్టీలోని తన ప్రత్యర్థికి టిక్కెట్ ఇచ్చారనో తదితర కారణాలతో గట్టు దాటుతున్నారు. పార్టీలు కూడా అలాంటి వారికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి.కొందరికైతే ఒకటికాదు రెండు స్థానాల్లో టిక్కెట్లు ఇవ్వడానికి కూడా ముందుకు వస్తున్నాయి. దాంతో రాజకీయాలు కలగాపులగంగా మారిపోయాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో, ఎప్పుడు మారుతారో అంచనాలకు అందని పరిస్థితి.నేతలు పార్టీలు మారినంత మాత్రాన ప్రజలు వారితోపాటు మారిపోతారనుకోవడం పొరపాటేమోననిపిస్తున్నది. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు రుజువైంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో చీలి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు ఆ పార్టీకి ఒక్క చెన్నారెడ్డి తప్ప పెద్ద నాయకుడు ఎవరూ లేరనే చెప్పొచ్చు.కొన్ని నియోజకవర్గాల్లో వెతికివెతికి బతిమాలి భంగపడి పార్టీ టిక్కెట్లు ఇచ్చినిలబెట్టారు.ఆనాటి ముఖ్యమంత్రి వెంగళరావు తోసహా మహామహానాయకులందరూ ఒకవైపు ఉండిపోయారు. ఎవరూ ఊహించని విధంగా ఆనాడు ఇందిరా కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. నాయకులవెంట ప్రజలులేరని ఆనాడు రుజువు అయింది. మళ్లీ తెలుగు దేశం ఆవిర్భవించినప్పుడు కూడా ఒక్క నాదెండ్ల భాస్కర్‌రావు తప్ప పేరుమోసిననాయకులెవరూ ఎన్టీఆర్‌తోలేరు.అది డ్రామా కంపెనీ అని ఎన్నికలతర్వాత మూసేస్తారని వ్యాఖ్యలు కూడా చేశారు.ఎవరి అంచనాలకు అందకుండా ఊహించని రీతిలో భారీ మెజార్టీతో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అంతెందుకు మొన్న తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి కూడా ఆదిలో పెద్దనాయకత్వంలేదు. కానీ ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. ఈ వాస్తవాలు గుర్తించాలి. పార్టీల ఫిరాయింపులపై అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. ఒకవేళ పార్టీ మార్చాల్సిన పరిస్థితేవస్తే వారు ప్రాతినిధ్యం వహి స్తున్న నియోజకవర్గానికివెళ్లి ఎందుకు పార్టీ మార్చాల్సి వచ్చిందో వివరించి పదవికి రాజీనామాచేసి తాము చేరిన కొత్తపార్టీనుంచి పోటీచేసి సంప్రదాయాన్ని అమలు చేయాలి. ఇదేదో కొత్తదికాదు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేసి చూపించిన సంప్రదాయం ఇది.అన్ని పార్టీలు అమలుకు శ్రీకారం చుడితేకానీ ఈ కప్పదాట్లు ఆగవు.అవసరమైతే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టం చేయాలి.అప్పుడే ప్రజాస్వామ్యానికి ఒక అర్థం ఉంటుంది.

భావాలు పెరిగే కొద్దీ మాటలు తగ్గుతాయి. విజ్ఞులు కాలాన్ని హరించడానికి గాక, దానిని కాపాడడానికే మాట్లాడుతారు.




బ్రూస్ బర్టన్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### మహిళల స్వావలంబనకు కృషిచేయాలి

ప్రపంచవ్యాప్తంగా ఉన్నజనాభాలో 75శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు.అందులో మహిళల శాతం ఎక్కువే. రెక్కాడితేకానీ డొక్కాడని బతుకులతో ఆర్థిక స్వావలంబన కోసం మగవారితోపాటు సమానంగా పొలం పనులకు, కూలీ పనులకు వెళ్లి వారితో ధీటుగా సంపాదిస్తూ మరలా ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ బాధ్యతల్లో భర్తతోపాటు మిగితా కుటుంబ సభ్యులకు అన్ని సమకూరుస్తూ రోజుకు 18 గంటలపాటునిర్విరామంగా పనిచేస్తున్నారు.వారికి తక్షణావసరాలైన ఆహారభద్రత, జీవిత భద్రత కల్పించకపోతే ఏపథకాలు వారికి ఆర్థిక స్వావలంబనను సమకూర్చలేవు.అనేక పథకాలతో ముందుకు వస్తున్న ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత మహిళలపై దృష్టి సారించి, మట్టిలో మణిక్యంలా చదువులేకపోయినా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించి మహిళా స్వావలంబన దిశగా పనిచేయాలి. మహిళా సాధికారతతోపాటు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### సొంత దేశంలోనే పరాయితనం

**గాజాలో** ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండ దానిపై హమాస్ తీవ్రవాద సంస్థ సాగించిన అమానుష దాడి కన్నా వెయ్యిరెట్లు హీనంగాఉంది. వేలాది అమాయక పౌరుల్నివధిస్తూ, ఆవాసాల్ని మౌలిక సదుపాయాల్ని నేలమట్టం చేస్తూ కొనసాగుతోంది. ఇప్పుడు ఒక్క రోజులో గాజా ఉత్తర ప్రాంతం విడిచి, దక్షిణ ప్రాంతానికి పోయిప్రాణాలు దక్కించుకోవాల్సిందిగా పది లక్షల మంది ప్రజల్ని ఆదేశించింది. 350 కిలోమీటర్ల పరిధి కూడా లేని ఆ ప్రాంతంలో సగం మంది జనాభాను సగం భూభాగం నుండి కట్టుబట్టలతో ఖాళీచేయమని తాఖీదు ఇవ్వడం అత్యంత అమానవీయం.ఇది పెద్దమానవ విషాదంగా పరిణమించగలదని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది.పాలస్తీనాకు సొంత దేశంలోనే సార్వభౌమత్యం లేని పరాయితనం భావం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మేనిఫెస్టోలో అసైన్డ్ ల్యాండ్

**దళితులకు** ఇచ్చిన 1978లో భూములకు నేటికీ చట్టపరమైన యాజమాన్యపరమైన హక్కులులేవు.వాటిసమస్యలను పరిష్కారిస్తామని బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల మేనిఫెస్టోలో అసైన్డ్ భూముల చట్టం వారికి హక్కుల గురించి హామీఇవ్వడం దళితుల కుటుంబాలకు చాలా ప్రయోజనకరం.దళిత కుటుంబాలు అసైన్డ్‌భూములను నమ్ముకుని రాష్ట్రంలో చాలా కుటుంబాలు ఉన్నాయి. .

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆందోళనలో ఆకలి కేకలు

**గ్లోబల్** హంగర్ ఇండెక్స్ 2023నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి.125దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆతర్వాతి యేడాది 107కి, తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహర లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. వంద పాయింట్ల స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది. 2000 సంవత్సరంలో ఈ స్కోరు 38.4 శాతంగా ఉన్నది. 2015 నుంచి ఆకలిపై పోరాటంలో దేశంలో పురోగతి లేదని ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించింది. 2017లో పోషకాహార లోపంతో బాధపడేవారి సంఖ్య 7.5శాతం ఉండగా, 2022లో 9.2 శాతానికి పెరిగింది. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

**తెలుగురాష్ట్రాల్లో** విద్యాసంస్థలు,పాఠశాలలు,కళాశాలలకు దసరా సెలవులు రావడంతో ప్రయాణాలు మొదలయ్యాయి. పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలరవాణాశాఖ కట్టడిచేయాలి.వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి. ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి. సౌకర్యవంతమైన సదుపాయాలుకల్పించి ఆర్టీసీలాభాల్లో నడిచేలా కృషి చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఓటరు చేతిలో పార్టీల భవిష్యత్

**తెలంగాణ** శాసనసభ ఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు.గత ఎన్నికల్లోనూ ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. పార్టీల భవిష్యత్తు ఓటరు చేతిలోఉంటుంది. ఓటరే తేల్చాలి.

-ఎం.రాజు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న పేదరికాన్ని నిర్మూలించలేరా?

***అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు.***



రామ కిష్టయ్య సంగనభట్ల

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా యేటా ఒక రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబరు 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. ప్రపంచవ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య.ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య,వైద్యం, రుణ సదుపాయం మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరుశాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు. కొందరి గుప్పిట్లోనే సంపద దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే 2015నాటికి అది పదిశాతానికి తగ్గింది.2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనుకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలాఉన్నా దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రికెట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది.పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపుకొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి వెలివేతల నుంచి బాధా సర్పదష్టులనూ విముక్తి కలిగించి అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు పంటలు విరగపండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇకభారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం.సాంకేతిక పరిజ్ఞానంవేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతరదేశాల్లో 50 శాతానికిపైగా మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారతదేశంలో వారిసంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకే రకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలుకనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు.విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు దాటి ఇన్నేళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు.అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతోముఖ్యం. ●



# అభద్రతా భావంలో మహిళలు!

రావుశ్రీ

చంద్రయాన్‌తో చందమామపై అడుగు పెట్టినామని సంబరాలు జరుపుకుంటున్న వేళ, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ద్వారా సంతోషంగా ఉన్నా భారత్‌లో అబలలపై అత్యాచారాలతో నైతికంగా పతనం చెందుతున్న మాట వాస్తవమే అని అందరూ గ్రహించాలి. గత దశాబ్దకాలంగా నిర్భయ,ఉన్నావ్, కథువా,దిశ, హత్రీస్ సంఘటనలు మరవకముందే నేడు మధ్యప్రదేశ్‌లో చిన్నారిపై అఘాయిత్యం చూసి అందునా తన రక్షణ కోసం అంగలార్చిన ఆ అమ్మాయి పరిస్థితి చూస్తుంటే మానవత్వమా నీవెక్కడ అనే ప్రశ్న యావత్ దేశంలో మారుమోగింది. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి.అసలు ఈ దేశానికి ఏమైంది?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా బాలికలు, మహిళలు, చిన్నారులపై ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలు మానభంగాలు పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ముక్కుపచ్చలారని చిన్నారులపై, పండు ముదుసలిపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయి. ఏమిటి ఈ విపరీతి ప్రవర్తనలు, మానసిక రుగ్మతలు అందరూ ఆలోచన చేయాలి. ఇటువంటి అఘాయిత్యాల నివారణకు అడ్డుకట్ట వేయాలి. ఇటీవల కాలంలో మహిళలు బాలికలు చిన్నారులు ముదుసలిపై కూడా వావివరసలు, వయస్సుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలకు పాల్పడటానికి ప్రధాన కారణం మద్యం, మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, కుటుంబ, ఆరోగ్యపరిస్థితులే కారణంగా కనపడుతున్నాయి. ఇటువంటి బాధితుల్లో ఎక్కువగా సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినవారు, మైనారిటీలు గిరిజనులు ఉండుట గమనార్హం. ముఖ్యంగా పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు అజమాయిషీ కరవవుతోంది. దీంతో సెల్,స్నేహితులతో సామాజిక మాధ్యమాల్లో విహరిస్తూ, అశ్లీల చిత్రాలు చూడటం, హింసా ప్రవృత్తికి లోనవడం వలన మైనర్ బాలుడు నుంచి వృద్ధుడు వరకూ ఇటీవల జరిగిన అఘాయిత్యాల్లో నిందితులుగా నమోదు అవుతున్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సంతోషం కంటే ఇటువంటి అమానుష ఘటనల ద్వారా నైతికంగా అధోగతికి దిగజారుతున్న విషయం అత్యంత బాధ కలిగిస్తున్న విషయం. గాంధీజీ కలలు కన్న ఆడది అర్ధరాత్రి, ఒంటరిగా నిర్భయంగా నడవాలి అని ఆశించిన మాట ఎలా వున్నా, ప్రస్తుతం దేశంలో పగలే నడవలేని స్థితిలో ఉండుట గమనార్హం. ముఖ్యంగా ఇటీవల కరోనా కాలంలో దేశవ్యాప్తంగా మహిళలు బాలికలపై జరిగినఅఘాయిత్యాలు అంతులేనివి. ఒక్క 2020లోనే దేశంలో రోజుకి సగటున 77 రేప్‌లు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి.కొన్నిలక్షల కేసులు నమోదు చేశారు. దేశ రాజధాని ఢిల్లీయే 'రేప్ క్యాపిటల్'గా మారుతూ ఆందోళన కలిగిస్తోంది. నిర్భయ, పోక్సో వంటి చట్టాలు దిశ పోలీసుస్టేషన్, షీటీం మహిళా పోలీసులు, దిశయాప్ వంటివి ఎన్నో ఉన్నా మహిళలకు రక్షణ భద్రత కల్పించలేకపోవడం బాధాకరం. దగ్గర బంధువులు, స్నేహితులు కొన్ని సందర్భాల్లో కన్నతండ్రే ఘాతుకాలకు దిగజారడం మన సమాజం ఎంతకు దిగజారుతున్నదో అందరూ గ్రహించాలి.ముఖ్యంగా పిల్లలపెంపకంలో తల్లిదండ్రులు టీచర్లపాత్రకీలకం అనిగ్రహించాలి.నైతిక, మానవీయ విలువలు నేర్పాలి. తల్లిదండ్రులు తమపిల్లలతో కలిసి రోజూ కొంత సమయం గడపాలి.పిల్లల స్నేహాలు అలవాట్లపై దృష్టి పెట్టాలి. సెల్‌ఫోన్లు వాడకం,వారుచూసే సామాజిక మాధ్యమాలు,ప్రోగ్రాంలు, యాప్‌లపై దృష్టిపెట్టాలి. అన్ని వయస్సుల వారు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగాఉండాలి. ఈస్వయ నియంత్రణ, సత్ప్రవర్తన కలిగి ఉండాలి. సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా మహిళలు బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.ప్రభుత్వాలు,పోలీసులు మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. అవగాహన కల్పించాలి. ముఖ్యంగా నగరాల్లో పట్టణాల్లో రాత్రిపూట గస్తీపెంచాలి. పబ్స్,పబ్లిక్ ప్లేస్‌లో నిఘావ్యవస్థను బలోపేతంచేయాలి.ఈవిధంగా ప్రజలు, తల్లిదండ్రులు,ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు, మీడియాకలిసి మహిళలు, బాలికలు భద్రతకై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ రకాల వివక్షతలను పారద్రోలాలి. అలాగే మహిళలు బాలికలు కూడా మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని రక్షణవిద్యలు నేర్చుకోవాలి. మోసాలకు, ఆకర్షణలకు దూరంగా ఉండాలి. వ్యామోహాల్లో, మాయమాటల్లో పడరాదు. అప్పుడు మాత్రమే దేశంలో మహిళలకు భద్రత చేకూరుతుంది. ●



# తగ్గుతున్న నోటా ఓటు ప్రభావం



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య భారతదేశ పాలకులను ఎన్నుకునే విధానంలో ప్రజలందరికీ సమాన ఓటు హక్కును డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారు. అలా దేశ ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాపాలన అందించుటకు పాలకులను ఎన్నుకుంటారు. ఈ విధానంలో దేశ స్వాతంత్ర్య అనంతరం ప్రజాస్వామ్య పాలనలో మొన్న 75 ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ నేడు ఎన్నికల్లో ధన ప్రభావంపై ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై అనేక ధర్మసందేహాలు వెలువడుతున్నాయి. అలాంటి వాటిలో ఎన్నికల విధానంలో ఓటు హక్కుగా నోటాను ప్రవేశపెట్టి సుమారు దశాబ్ద కాలం తర్వాత దాని ప్రభావం తగ్గుతున్నతీరుపై ప్రజాస్వామ్యంలోని పార్టీల చిత్తశుద్ధి, ఎన్నికల విధానంలో లోపాలను, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకుని ముందడుగు వేయాల్సి ఉంది. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. నోటా లేదా 'పైన ఏదీ లేదు' అనేది పోటీ చేసే అభ్యర్థులందరికీ తిరస్కరణ ఓటును అధికారికంగా నమోదు చేయడానికి ఓటరును అనుమతించే ఎంపిక. ఓటరు నోటాను ఎంచుకుంటే ఆ ఓటరు ఏ పార్టీకి ఓటు వేయలేదని సూచిస్తుంది. 27 సెప్టెంబరు 2013న ఎన్నికలలో 'పైన ఏదీ లేదు' ఓటును నమోదు చేసుకునే హక్కును వర్తింపచేయాలని భారత సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో బటన్‌ను పొందుపరచాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. మనతోపాటుగా నోటాను కొలంబియా, ఉక్రెయిన్, బ్రెజిల్, బంగ్లా దేశ్, ఫిన్లాండ్, స్పెయిన్, ఫ్రాన్స్ తదితర దేశాలు అనుమతిస్తు న్నాయి. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. ఈ గుర్తు అన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో చివరి ప్యానెల్‌లో కనిపిస్తుంది. 'నోటా' ఎంపిక ప్రధాన లక్ష్యం ఏమిటంటే అభ్యర్థులెవరికీ ఓటు వేయకూడదనుకునే ఓటర్లు తమ నిర్ణయం గోప్యతను ఉల్లంఘించకుండా తిరస్కరించే హక్కును వినియోగిం చుకునేలా చేయడం. పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటు వేయడానికి అర్హులు కాదని భావించినట్లయితే, ఓటరు తప్పనిసరిగా తిరస్కరణ ఓటును నమోదు చేయడానికి అర్హత కలిగి ఉండాలి. గతంలో ఇవిఎమ్‌లను ప్రవేశపెట్టడానికి ముందు, బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరిగినప్పుడు, ఓటర్లు ఏ అభ్యర్థి ఎదురుగా బ్యాలెట్ గుర్తును వేయనప్పుడు అభ్యర్థులందరినీ తిరస్కరించినట్టుగా భావించి ఆ ఓటును నోటాగా లెక్కించారు. అయితే ఇది బ్యాలెట్ గోప్యతను దెబ్బతీసింది.



ఎన్నికల నియమావళి ప్రకారం 1961 నియమం 49-ఒ ప్రకారం 'ఓటు వేయకూడదని నిర్ణయించుకున్న ఎలక్టర్. ఫారమ్ 17ఎలో ఓటర్ల నమోదులో తన ఎలక్టోరల్ రోల్ నంబర్ నమోదు చేసి ప్రతికూల ఓటు వేయవచ్చు. ప్రిసైడింగ్ అధికారి ఫారం 17ఎలో పేర్కొన్న ఓటరు సంతకం లేదా బొటన వేలుముద్రను పొందాలి. ఈవిఎంలను ప్రవేశపెట్టిన తర్వాత ఇక పై ఫారమ్ 49-ఒ ఫైల్ చేయాల్సిన అవసరం లేదు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. ఈ ఆప్షన్ వచ్చాక కూడా వివిధ రాజకీయ పార్టీలవారు మచ్చలేని అభ్యర్థులను బరిలో నిలిపే విషయంలో ఎటువంటి కట్టుదిట్టమైన నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదు. గెలుపు గుర్రాల పేరుతో అన్ని విధాల బలవంతులకే అన్ని పార్టీలు కూడా టికెట్లు ఇస్తున్న తీరును చూస్తున్నాం. అలాగే ఓటర్లు అభ్యర్థులను తిరస్కరించే నోటాకు ఎక్కువ ఓట్లు వేసిన పక్షంలో ఆ ప్రాతినిధ్య నియోజకవర్గంలో ఆ తర్వాత స్థానంలో ఓట్లు పొందిన అభ్యర్థిని గెలిచినట్లేనని తెలుస్తోంది. ఇలా నోటా ఓట్లను పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఓటర్లలో నోటాకు ఓటు వేయాలనే ఆసక్తి తగ్గిపోతోంది. నోటా ఓటు ప్రవేశపెట్టిన తర్వాత సుమారు దశాబ్దకాలంలో అనేక ధర్మసందేహాలు, అనుమానాలు, పరిష్కారం లేని సమస్యలు ఉద్భవించడంతో క్రమక్రమేణా నోటా ఓటు ప్రాధాన్యత తగ్గిపోవడం దాని ప్రభావం ఓటర్లపై చూపకపోవడం కనిపిస్తుంది. ఎన్నికల సంఘం ఓటు ప్రాధాన్యతను ప్రచారం చేస్తున్న మాదిరిగానే నోటాఓటు గురించిన ప్రచారం చైతన్యం ముమ్మరంగా చేయాల్సి ఉంది. మరోవైపు దీనికి ప్రత్యామ్నాయంగా తప్పనిసరి ఓటింగ్‌ను ప్రవేశపెట్టడం ప్రతికూల ఓటును వేయించడం లాంటి వాటితో పోలింగ్ శాతం పెరుగుతుంది. ఇది వ్యక్తి స్వేచ్ఛకు విరుద్ధమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి తోడ్పడుతుంది. ఎమ్మెల్సీ ఓటు మాదిరిగా ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఆధారంగా ఓటుకు విలువ కల్పిస్తే బాగుంటుందేమో! నోటా ఓటుకు ప్రాధాన్యత ఏర్పడడం గాని, ప్రాధాన్యత ఓటు ఏర్పరచడం గాని పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందేమో ఆలోచించాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం, న్యాయశాఖ ఈ నోటా ఓటు ప్రభావం క్రమక్రమంగా తగ్గుతున్న తీరుపై చర్చించి ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి వచ్చి న్యాయపరమైన చిక్కులేకుండా నోటాకు స్వయంప్రతిపత్తిని, ఓటు వినియోగ హక్కును పరిరక్షిస్తూ పరిష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిగ్గింగ్, దొంగ ఓట్లను కట్టుదిట్టమైన నిఘాతో నివారిస్తూ,ఓటర్లలో ఛాలెంజ్, టెండర్ ఓట్ల ప్రాధాన్యత, అవగాహన, చైతన్యం కలిగించాలి.మరోవైపు స్థానిక సంస్థలలో ఏకగ్రీవాల పేరుతో సామ,దాన, బేధ, దండోపాయాలను ఉపయోగించి ఓటు హక్కుకు విఘాతం కలిగిస్తున్న తీరు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఓటును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రపంచంలోనేఅతిగొప్ప ప్రజాస్వామ్య దేశంగా పేరు పొందుతున్న భారతదేశ ప్రతిష్టను ఇనుమడింప చేయడంతోపాటు,ఈ మధ్య అక్కడక్కడ వ్యక్తమవుతున్న అనేక సందేహాల పరిష్కార దిశగా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం న్యాయశాఖ రంగంలోకి దిగిపరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# 24 గంటలు పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

## : విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 16, ప్రభాతవార్త: 24 గంటలు పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి శనీశ్వరస్వామి ఆలయం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన, నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన టెంట్ల దగ్గర పారిశుద్ధ్య కార్మికుల యొక్క విధులను పర్యవేక్షించి వారి మస్తరు విధానాన్ని పరిశీలించారు. దసరా ఉత్సవాలకు సంబంధించి పారిశుద్ధ పనులు నిర్వహించే 3 షిఫ్ట్‌లలో 24 గంటలు అందుబాటులో ఉండాలని, మరుగుదొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూలైన్‌లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలన్నారు. సిబ్బందికి సకాలంలో టిఫిన్లు, భోజన ప్యాకెట్లు అందుతున్నదీ లేనిదీ సిబ్బందిని



అడిగి తెలుసుకొన్నారు. అదే విధంగా త్రాగు నీరు పంపిణీ పాయింట్‌లను పరిశీలించి నిరంతరం క్యూలైన్లలో ఉన్న భక్తులకు త్రాగు నీరు పంపిణీ పాయింట్‌లను పరిశీలించి నిరంతరం క్యూలైన్లలో ఉన్న భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. హోల్డింగ్ ఏరియా, బస్టాండు దగ్గర ఉన్న తాత్కాలిక మొబైల్ టాయిలెట్లను పరిశీలించి పరిశుభ్రంగా మెయిన్‌టైన్ చేయాలని అధికారులకు సూచించారు. దసరా ఉత్సవాలకు సంబంధించి రేపటి నుండి అధిక మొత్తంలో భక్తులు రావడానికి అవకాశం ఉన్నందున అధికారులకు దిశా నిర్దేశాలు ఇస్తూ అధికారులందరూ అందరు వారికి కేటాయించిన ప్రదేశాలలో నిరంతరం పర్యవేక్షణలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు విధిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు విధిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్), కెవి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, జోనల్ కమీషనర్-1, డాక్టర్ రవిచంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హెల్త్ ఆఫీసర్-3, ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇనస్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాల్లో శరన్నవరాత్రుల పూజలు

విజయవాడ(కృష్ణలంక), అక్టోబరు 16, ప్రభాతవార్త: కృష్ణలంక, మెట్లబజార్‌లోని వాసవీ సేవా సంఘ భవనంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం వాసవీ మాత భక్తులకు



గాయత్రీ దేవి అలంకారంతో దర్శన మిచ్చింది. అలంకార ఉభయ దాతలుగా గొంట్ల రామ్మోహనరావు, గుర్రం ఆంజనేయ ప్రసాద్, బైసాని గురుబ్రహ్మయ్య, వి.సుబ్రహ్మణ్యం తదితరులు వ్యవహరించారు. పూజారి పల్లి వెంకట నర్సింపరామూర్తి భక్తులచే విశేష కుంకుమ పూజాదికాలను నిర్వహింపచేశారు. అనంతరం సంఘాధ్యక్షులు మానేపల్లి మాణిక్యాలరావు దంపతులు, సంఘ గౌరవ సలహాదారు మట్లా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గొంట్ల రామ్మోహనరావు తదితరులు భక్తులకు పూజాదికాల అనంతరం అల్పాహారంతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. నేడు వాసవీ మాత అన్నపూర్ణా దేవి అలంకారంతో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు వారు తెలిపారు.

# ఎల్‌టిఏ సిస్టమ్స్ అభివృద్ధితో వాయు రవాణా సులభతరం

## ఐఐటి ఏరో స్పేస్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ పంత్

మంగళగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త : విమాన యానరంగంలోని లైటర దేన్ ఎయిర్ సిస్టమ్స్ (ఎల్ఏ)ను అభివృద్ధి చేయడం ప్రారంభిస్తే, రాబోయే 10ఏళ్ళలో భారత్ సమర్థవంతమైన వాయు రవాణా, ఆకాశయానానికి నాయకత్వం వహించే వీలుందని ముంబాయి ఐఐటి ఏరోస్పేస్ ప్రొఫెసర్ ఆచార్య రాజ్ కుమార్ పంత్ పేర్కొన్నారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని మెకానికల్



ఇంజనీరింగ్ విభాగం సోమవారం ఏర్పాటు చేసిన ఏరోస్పేస్ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి ఆచార్య రాజ్‌కుమార్ పంత్ ప్రసంగించారు. ముంబై లేబోరేటరీలో ఎయిర్‌షిప్‌ల అభివృద్ధిపై నిర్వహించిన పరిశోధనలను విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా ఇస్రో, డిఆర్‌డిఓ ల సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులను కూడా వివరించారు. ఈ సందర్భంగా హాట్ ఎయిర్ బెలూన్ల ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను సందర్శించి ఆచార్య రాజ్‌కుమార్ పంత్ విద్యార్థులకు పరిశోధనల పరంగా పలు సూచనలు చేశారు వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా, ప్రొఫెసర్ రంజిత్ థాపా, ప్రొఫెసర్ ప్రకాశ్ జాదవ్ లు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు డిగ్రీ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు16, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సులకు జూలైలో నిర్వహించిన 2వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సోమవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏసిఇ రెడ్డి ప్రకాశరావు మాట్లాడుతూ బిఏ, బికాం, బిఎస్సీ, బిబిఏ, బిఏఓఎల్ కోర్సుల ఫలితాలకు సంబందించిన రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులు చేసుకునే వారు ఈనెల 30వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1200లను, జిరాక్స్ కాపీలను, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.1700 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫలితాలను యూనివర్సిటీ



వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు, డిగ్రీ, పీజీ పరీక్షల కోఆర్డినేటర్‌లు ఆచార్య సంధ్యాకోలే, ఆచార్య ఉదయకుమార్, సిఇ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు హైదరాబాద్‌ల్లో రిక్రూట్‌మెంట్

విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త :జాతీయ స్థాయి కంపెనీ (24)7, ఎఐ ఇంటెంట్ డ్రీవెన్ కస్టమర్ పరిష్కారాలను కాంటాక్ట్ సెంటర్ సర్వీసెస్‌ను అందిస్తారు. బెంగుళూరు, హైదరాబాద్ కేంద్రాల్లో రిక్రూట్‌మెంట్‌ను ఉదృతం చేశారు. వాయిస్ మరియు చాట్ సేవలు రెండింటికి గాను కస్టమర్ సపోర్ట్ అడ్వయిజర్లను ఎక్కువగా తీసుకొంటున్నారు. (24)7 ఎఐ వారు కీలక టైర్2, 3 సిటీలైన్ల మైసూరు, మంగుళూరు, హుబ్లీ, దార్వాడ్, చిత్తూరు, తిరుపతి, కోయంబత్తూరు, వైజాగ్ విజయవాడలను లక్ష్యంగా చేసుకొని కంపెనీ తన అవసరాల్లో 40శాతం కంటే ఎక్కువ మందిని టైర్2 నగరాల అభ్యర్థులతో నియమించుకుంది.

# విజయవాడ వార్త

## ఇన్ఫోసిస్ సమావేశంలో మంత్రి రజనీ

చిలకలూరిపేట, అక్టోబర్16, ప్రభాతవార్త: విశాఖపట్నం మదురవాడ ఐటి హిల్‌నెంబర్ 2 వద్ద ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం




జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, మరియు విశాఖజిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని పాల్గొన్నారు.

## మాఘ మహాకవి రచనలపై అవగాహన సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు16, ప్రభాతవార్త: వర్సిటీలో తెలుగు, సంస్కృత అకాడమీల ఆధ్వర్యంలో సోమవారం మాఘ మహాకవి రచనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ 7వ శతాబ్దంకు చెందిన మాఘ మహాకవి రచనలు నేటి యువతకు అందించేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత మాతృభాషతో పాటుగా జాతీయ, అంతర్జాతీయ భాషల్లో పట్టుసాధించాలని సూచించారు. వర్సిటీలో బాషా అధ్యయన కేంద్రాలను ఏర్పాటు



చేస్తున్నామని అందులో తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్ భాషాకోర్సులకు వేదికగా ఉంటుందన్నారు. తెలుగు-సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ మాఘ మహాకవి అకాడమీలను అభివృద్ధిపరచేందుకు పలు కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అందులోభాగంగానే గతంలో కాళిదాసు రచనలపై సదస్సు నిర్వహించామన్నారు. ప్రస్తుతం మాఘ మహాకవి రచనలపై అవగాహన సదస్సు ఏర్పాటుచేశామన్నారు. 7వ శతాబ్దంలో మాఘ మహాకవి ఎంతో ప్రతిష్టులన్నారు. ఆయన రచనల్లో ఎంతో వైశిష్టం ఉంటుందని పేర్కొన్నారు. సంస్కృత భాష అన్ని భాషలకు మూలంగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు సంస్కృతంపై పట్టు సాధించాలని సూచించారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ మాఘకవి విశిష్టతను వివరించారు. అనంతరం సంస్కృత బాషకు విశిష్ట సేవలను అందిస్తున్న ఆచార్య కోగంటి శ్రీరంగ నాయకి, ఉపద్రష్ట డాక్టర్ వెంకటరమణ మూర్తిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి, ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సిఎం పైశాచిక ఆనందం'



ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ సిఎం చంద్రబాబును సిఎం జగన్ రెడ్డి తప్పుడు కేసుల్లో రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపి తాడేపల్లి కొంపలో పైశాచిక ఆనందం పొందుతున్నాడని, ఈ ఆనందం ఎంతోకాలం ఉండదని, రాబోయే ఎన్నికల్లో 2024లో ప్రజా సహకారంతో, సానుభూతితో చంద్రబాబు సిఎం కావడం ఖాయమని తద్వారా సిఎం జగన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలుకెళ్లడం ఖాయమని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎ కొండూరు మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎ కొండూరులో మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు పార్టీ శ్రేణులతో నాయకులతో కలసి చంద్రబాబుకు మద్దతుగా నల్ల రిబ్బన్లతో చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఆలయాల్లో 'శరన్నవరాత్రుల' రద్దీ

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 16, ప్రభాత వార్త : శ్రీదేవి శరన న్నవరాత్ర మహోత్స వాలు నగరంలో ఘనంగా నిర్వహిస్తు న్నారు. వివిధ అలంకారాలతో అమ్మవారిని భక్తులు పూజించి పరవశించి పోతు



న్నారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చనలు జరిగాయి. బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేం కటేశ్వరస్వామి ఆలయంలో, విద్యానగర్ శ్రీసాయినాథ సన్నిదానంలో శ్రీగాయత్రి దేవిగా అమ్మవారు భక్తులను కటాక్షించారు.

## అమెజాన్‌పే నూతన శ్రేణి వెల్లడి

విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త :పండుగ సీజన్ ఆరంభంతో ఉత్తేజభరితమైన చెల్లింపు ఆఫర్స్ వాడడం ద్వారా మీరు అదనపు విలువను పొందుతూ భారీగా ఆదా చేయవచ్చని అమెజాన్ పేర్కొంది అమెజాన్ పే ద్వారా అత్యంత విజయవంతమైన చెల్లింపు అనుభవాన్ని కలిగి ఉన్నారని ప్రత్యేకమైన ఆఫర్స్ బహుమతులు నిర్ధారిస్తాయి. అమెజాన్ పేతో ఏ విధంగా భారీగా ఆదా చేయవచ్చో పరిశీలిస్తే... ప్రైమ్ సభ్యునిగా మారడానికి ఈ పండుగ సీజన్ ఉత్తమమైన సమయమని పేర్కొంది.

# వృద్ధులు, వికలాంగులకు అమ్మవారి దర్శనం కలిగేలా సహకరించాలి : సిపి

విజయవాడ క్రైం, అక్టోబరు 16, ప్రభాతవార్త: వృద్ధులు, వికలాంగులకు అమ్మవారి దర్శనం కలిగేలా సహకరించాలని విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. సోమవారం ఆయన దుర్గ గుడి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఆయన కనకదుర్గానగర్, ప్రసాదం కౌంటర్ల వద్ద అన్న ప్రసాద వితరణ ప్రదేశాల్లో రద్దీని గమనిస్తూ



ఆయా ప్రదేశాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాటు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ వేడుకల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అందరికి అమ్మవారి దర్శనం అయ్యే విధంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. దసరా మహోత్సవాలకు వచ్చిన వృద్ధులు, దివ్యాంగులు, ఎక్కడా ఇబ్బందులు పడకుండా అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక పోలీస్ సేవాదల్‌ను ఏర్పాటు చేసామన్నారు. వారితో సభ్యులు ప్రేమగా నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని, ఏఐజి ఎం.రవీంద్రబాబు, ఏసిపిలు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష

**ఎంపి మోపిదేవి వెంకటరమణ**

రేపల్లె, అక్టోబర్ 16, ప్రభాతవార్త : ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం స్థానిక ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముందుగానే ప్రతి ఇంటికెళ్ళి రోగులను గుర్తించి బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యత కలిగిన డాక్టర్లు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేయటం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నారని, మందులు ఉచితంగా ఇస్తున్నారన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ వైద్యశాలల్లో శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారని తెలియచేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక రూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో470 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారని ఆయన

## 'జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఆరోగ్య సంజీవని'

ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :తిరువూరు పట్టణ పరిధిలో 4వ సచివాలయంలో సుగాలి కాలనీలో సంకా వారి కళ్యాణ మండపంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక మున్సిపాలిటి చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. 7,9వ



వార్డులో స్పెషలిస్ట్ డాక్టర్లు పి.మణిబాబు, డాక్టర్ ఏసోబు, డా॥ఆశాలత పర్యవేక్షణలో వివిధ రకాల రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇంకా ఈ శిబిరంలో తిరువూరు నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు మూడు దుర్గారావు, పరసా శ్రీనివాసరావు తంగిరాల వెంకటరెడ్డి, మోదుగు ప్రసాద్, పరసా సత్యనారాయణ షేక్ నదియా అజీజ్, ఇనుపనూరి రవి, టౌల్ హెల్త్ సూపర్‌వైజర్ కోరుకొండ రవి, హెల్త్ విజిటర్ షేక్ ఆశాబి, పిపి యూనిట్ హెల్త్ విజిటర్ శ్యామలాదేవి, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లు, హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు పూరేటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు సిఐగా షేక్ అబ్దుల్ నబీ నియామకం

ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సిఐ)గా షేక్ అబ్దుల్ నబీని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కాంతిరాణ టాటా నియమించారు.




## 'నిరసన ర్యాలీలు జగన్‌కు కనువిప్పు కావాలి'

ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ మైలవరం నియోజకవర్గం గొల్లపూడి (విజయవాడ రూరల్) ఆఫీసులో కుటుంబ సభ్యులు, మైనార్టీ శ్రేణులతో, నాయకులతో కలిసి నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఈ సందరభంగా ఫైజాన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి అయ్యే క్వాలిటీ గల మచ్చలేని గొప్ప పరిపాలన దక్షుడు చంద్రబాబుపై ఎన్నికల ముందు తప్పుడు కేసుల్లో ఇరాక్‌లోని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నాడని, చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీపై చంద్రబాబు ప్రజల్లో అపారమైన సానుభూతి పెల్లుబికుతుందని, ఇదే పరిస్థితి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు అనుకూల పరిస్థితులు ఏర్పడి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, భారతదేశంలోనే రాకుండా ప్రపంచ దేశాల్లో చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించడం చంద్రబాబు నీతికి, నిజాయితీ, సమర్థతకు ధీటురాయిగా మిగులుతుందని ఫైజాన్ పేర్కొన్నారు.



## సిఎంకు మంత్రి రజనీ ఘనస్వాగతం



చిలకలూరిపేట, అక్టోబర్16, ప్రభాతవార్త: విశాఖపట్నంలో ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యయంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, మరియు విశాఖపట్నం జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని సోమవారం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## వైకాపాపై నమ్మకం లేకనే తెదేపాలో చేరికలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్16, ప్రభాతవార్త: సిఎం జగన్, వైసిపిపై నమ్మకం లేక తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పలువురు ముస్లింలు యూనిట్ ఇన్‌చార్జి షేక్ కరిముల్లా (షేక్



బీడింగ్ కరిముల్లా) ఆధ్వర్యంలో షేక్ మస్తాన్, షేక్ ఖాదర్, షేక్ సుభాని, షేక్ అర్షిద, షేక్ తహెర్‌భాషా, షేక్ జహీర్, షేక్ యూసబ్‌వలి, షేక్ షజీద్, షేక్ అక్బర్‌భాషా, షేక్ షరీపుద్దిన్, ఆసీఫ్,ముల్లా సాధిక్‌లు టిడిపిలో చేరారు. వీరందరికి మాజీమంత్రి ప్రత్తిపాటి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ అధికారపార్టీ మోసపూరిత మాటలు విని ప్రజలు విసిగిపోయారన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి జెండా ఎగురవేయనున్నదని, పార్టీ శ్రేణులు భాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

## చేతులకు సంకెళ్లతో తెదేపా నేతల నిరసన



నాదెండ్ల, అక్టోబర్16, ప్రభాత వార్త: మండలంలోని అమీన్ సాహెబ్‌పాలెంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీమంత్రి నారా లోకేష్, మరియు మాజీమంత్రి ప్రత్తిపాటి పిలుపుమేరకు తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు చేతులకు సంకెళ్లు వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

చిలకలూరిపేట, అక్టోబర్16, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు జైలునుంచి త్వరగా విడుదల కావాలని కోరుకుంటూ సోమవారం బొప్పూడి గ్రామంలో ఉన్న వినాయకుడి గుడిలో, మరియు దర్గాలో



టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెడ్డవాడు ఎన్ని వేషాలు వేసినా చివరకి ఓటమి ఖాయం అని అన్నారు. అక్రమ కేసులనుంచి చంద్రబాబుకు విముక్తి కలగాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కడిగి ముత్యంలాబయటకు రావాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు గోపాళం నాగేశ్వరరావు, గుంటు హరిబాబు, తొండెపు వెంకయ్య, ఈదర వెంకట్రావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు చెన్నంశెట్టి పద్మ, గుంటు వెంకటసుబ్బారావు, గ్రామ తెలుగుయువత అధ్యక్షడు పూసల నవీన్, నల్లమోతు వీరాస్వామి, ఇంటూరి శ్రీనివాసరావు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంసిఎ విద్యార్థినికి ఆర్థికసాయం

చిలకలూరిపేట, అక్టోబర్16, ప్రభాతవార్త: పట్టణంలోని 13వ వార్డులో ఎంసిఎ చదువుతున్న విద్యార్ధిని రుఖ్సానకి కాలేజీ ఫీజు నిమిత్తం రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని సోమవారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అందచేశారు. ఈ కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్‌భాష, పట్నం కరిముల్లా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రజలపక్షాన 'జనసేన' అవినీతిపై పోరాటం'

చిలకలూరిపేట, అక్టోబర్16, ప్రభాతవార్త: జనసేన పార్టీ నిరంతరం ప్రజలపక్షాన నిలబడి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజిని అన్నారు. సోమవారం మండలంలోని గోవిందపురం గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో జరిగిన కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీమతి



కన్నారజిని, జనసేన నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజీ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ లాభాపేక్ష లేకుండా చనిపోయిన కౌలురైతుల కుటుంబానికి రూ లక్ష చొప్పున మూడువేల మందికి అందించారన్నారు. అదేవిధంగా ఉద్దానం సమస్యల నుండి ప్రజలను కాపాడారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో మోసపు మాటలను నమ్మవద్దని, మంచిచేసే వారికి ఓటు వెయాలని వారు ప్రజలకు సూచించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ గత వారం గ్రామంలో నిర్వహించిన మెగా కంటివైద్య శిబిరంలో 16మందికిఉచితంగా చుక్కడాలు తీయించడం జరిగిందన్నారు. అదేవిధంగా 74మందికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కనీసం మంచినీటి సదుపాయం కూడా ప్రభుత్వం ఎర్పాటు చేయలేకపోయిందని బాలాజీ విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామానికి మంచినీటి సదుపాయం ఎర్పాటుచేయాలని బాలాజీ డిమాండ్‌చేశారు.

## 'స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలి'

చిలకలూరిపేటటౌన్, అక్టోబర్16, ప్రభాతవార్త: విద్యుత్ స్మార్ట్‌మీటర్ల ఎర్పాటును ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు డిమాండ్ చేశారు.



వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో పెంచిన విద్యుత్ చార్జీల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలను సిపిఐ నాయకులు ప్రజలకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు మాట్లాడుతూ విద్యుత్‌ను రూ 10నుంచి, 20 రూపాయిల వరకు కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడుతుందని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రజల కళ్లుగప్పి దొడ్డిదారిన సర్దుబాబు చార్జిల భారం ప్రజలపై మోపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు, సిపిఐ నాయకులు బొంతా భగత్‌సింగ్, చౌటుపల్లి ఆశీర్వాదం, అమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లింగంగుంట్లలో బాల్య వివాహ రహిత కార్యక్రమం

నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త : మండలంలోని లింగంగుంట్ల గ్రామ ఎస్.టి.కాలనీలో సోమవారం బాల్య వివాహ రహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీరాజ్ అధికారి డాక్టర్ పి.రమణయ్య ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్, మహిళా పోలీస్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం నుండి యానాది కాలనీ వరకు ర్యాలీ నిర్వహించామన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాల వలన కలిగే ప్రమాదాలను, నష్టాలను వివరించారు. తప్పనిసరిగా బాలురకు 21 సంవత్సరాలు, బాలికలకు 18 సంవత్సరాలు నిండాలని వారు హితవు పలికారు.

## ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

నరసరావుపేట టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త : నరసరావుపేట ఏఐటియుసి కార్యాలయంలో సోమవారం కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి హాజరయ్యారు.నవంబర్ 26,27,28 తేదీలలో విజయవాడలో రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఛలో రాజ్‌భవన్ పేరుతో మహాధ ర్నాను నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. నవంబర్ 11న పల్నాడు జిల్లా




ఏఐటియుసి మహాసభలు జరుగుతా యన్నారు. రాధాకృష్ణ మూర్తితో పాటు కాసా రాంబాబు, వైదన వెంకట్, రామకృష్ణ, శ్రీనివాసరావు, జాన్ సైదా, జక్రం తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## శివ కుటుంబం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సూచనలు

నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద నిర్మించనున్న శివ కుటుంబానికి సంబంధించి నిర్మాణ పనుల ముందస్తు పనులను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీ నివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. దేవాదాయశాఖ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన



ఎన్ఎస్‌పి కాలువ వద్ద సాయంత్రం వారితో చర్చించారు. శివ కుటుంబ నిర్మాణ పనులు ఆర్అండ్‌బి రహదారిపైకి రాకుండా, ట్రాఫిక్‌కు సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ నిర్మాణాలకు సంబంధించి రూ.కోటి 20 లక్షలతో అధికారులు అంచనాలు తయారు చేశారని తెలియజేశారు. ఇందుకు సంబంధించి దేవాదాయశాఖ నుండి రూ.80 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. శివరాత్రి తిరునాళ్లకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరించి పరమశివుని దర్శనం చేసుకొని ఇక్కడి నుండి కొండపైకి వెళ్లే విధంగా నిర్మాణాలు ఉంటాయన్నారు. పుణ్యస్నానాలు ఆచరించే వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వచ్చే శివరాత్రి నాటికి అన్ని హంగులతో శివ కుటుంబం భక్తులకు కనువిందు చేస్తుందని ఆయన తెలిపారు. అదే విధంగా నిర్మాణ పనులను పూర్తి నాణ్యతతో, వేగంగానూ జరగాలన్నారు. దీంతో పాటు ట్రాఫిక్‌కు ఎక్కడా అవాంతరాలు లేకుండా ఈ నిర్మాణాలు ఉండాలని దేవాదాయశాఖ అధికారులకు మ్యాప్‌ను పరిశీలించి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు- సుబ్బాయమ్మ, జెడ్పీటీసీ చిట్టిబాబు, పార్టీ నాయకులు మారూరి శివారెడ్డి, త్రికోటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు లింగారెడ్డి, అధికారులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ కలెక్షన్ రవాణా వ్యాన్ ప్రారంభం

నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో ఐసిఐసిఐ సహకారంతో బ్లడ్ బ్యాంక్ కలెక్షన్ రవాణా వ్యాన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రారంభించారు. కార్యక్రమానికి బ్లడ్ బ్యాంక్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత



వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈ సందర్భంగా మాట్లాడారు. రెడ్‌క్రాస్ సభ్యులు శరత్‌బాబు, బత్తుల మురళి, కోశాధికారి మురళీకృష్ణ, కె.ఎం.ఎన్.వి.శ్రీనివాసగుప్తా, రహంతుల్లా, దేవీఎల్ ప్రసాద్, రాకేష్, శ్రీవర్ధన్, శిరీష తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషమని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బ్లడ్ కలెక్షన్ వ్యాన్‌ను జిల్లా కలెక్టర్, జేసి శ్యామ్‌ప్రసాద్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అధికారుల చొరవతో బ్లడ్ కలెక్షన్ వ్యాన్ మంజూరైందని తెలిపారు. రెడ్‌క్రాస్ సంస్థకు జిల్లా కలెక్టర్ అందిస్తున్న చేయూత, ప్రోత్సాహకాన్ని ఆయన గుర్తు చేశారు. వేరే జిల్లాల నుండి సైతం రక్తం సేకరించి జిల్లా కేంద్రమైన నరసరావుపేట బ్లడ్ సెంటర్‌కు ఈ వ్యాన్ ద్వారా తరలించవచ్చన్నారు. ఇందుకు ఆర్థిక సహకారం అందజేసిన ఐసిఐసిఐ ఫౌండేషన్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తుంగపాడులో టిడిపి రిలే దీక్షలు

రొంపిచర్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్త : మండలంలోని తుంగపాడు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా రిలే నిరాహారదీక్షలు జరిగాయి. దీక్షలను పార్టీ



నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్, పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గత 38 రోజుల నుండి అక్రమంగా తమ నాయకుడు చంద్రబాబును జైల్లో ఉంచడం జరిగిందన్నారు. ఇంతవరకు సరైన ఆధారాలను ప్రభుత్వం చూపలేకపోయిందన్నారు. చంద్రబాబు కూడా జైలు నుండి వచ్చారని చెప్పేందుకే అధికారపార్టీ ఆయనను అరెస్ట్ చేయించి జైలుకు పంపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 43 సెంటర్లను ఏర్పాటు చేసి రెండు లక్షల మంది విద్యార్ధులకు అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు శిక్షణ ఇప్పించారని తెలిపారు. దాని ద్వారానే వేలాది మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు. డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , పార్టీ నాయకులు జగ్గయ్య, రామారావు, కొలికొండ కొండలు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో 34వ రోజు రిలే నిరాహారదీక్షలు

నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారం 34వ రోజుకు



చేరాయి. దీక్షా కార క్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, రామారావు, కావూరి శ్రీనివాసరావు, తోక రత్తయ్య, అంకమ్మ, చంద్రమౌళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. దీక్షలను ప్రారంభించిన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ధర్నా నిర్వహిస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. 38 రోజులకు పైగా జైల్లో చంద్రబాబును బంధించారన్నారు. అవినీతి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష్యతో ఇందుకు పాల్పడిందన్నారు. ప్రజలందరూ ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఎన్నికలు సమీపించే కొద్ది అధికారపార్టీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి కావాలి అంటే, ప్రజలకు సంక్షేమం జరగాలి అంటే తిరిగి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.

**కోటప్పకొండలో ఐటిడిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు...**

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో సోమవారం ఐటిడిపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఐటిడిపి నాయకులు మోకాళ్ళతో మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని ఈ సందర్భంగా స్వామివారిని వారు వేడుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని ఐటిడిపి నాయకులు తెలియజేశారు.

## బసికాపురంలో రూ.5.77 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త : బసికాపురం గ్రామంలో రూ.5.77 కోట్లతో గ్రామస్తులకు అభివృద్ధి, సంక్షేమం అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం



మండలంలోని బసికాపురం, కొత్తపాలెం గ్రామాలలో నూతన గ్రామ సచివాలయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల ఇంటి వద్దకే అభివృద్ధిని, సంక్షేమాన్ని తీసుకువచ్చిందన్నారు. సచివాల యాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తుందన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఏ పని అయినా తమ గ్రామంలోనే అయ్యే విధంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయానికి అవసరమైనటువంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అన్నదాతలకు చేరువ చేసిందన్నారు. గ్రామాలలో ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే పెద్ద పట్టణాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అయితే నేడు ఆ పరిస్థితి లేకుండా విలేజ్ క్లీనిక్‌లను, జగనన్న ఆరోగ్యసురక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడంతో వైద్యసేవలు చేరువ అయ్యాయన్నారు. ప్రజలకు పూర్తి ఉచితంగా సత వ్వర వైద్యసేవలు అందుతున్నాయన్నారు. నూతన గ్రామ సచివాలయాన్ని రూ.40 లక్షలతో నిర్మించామన్నారు.కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, కార్పోరేషన్ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రీదేవిగా భక్తులకు దర్శమిచ్చిన అమ్మవారు





యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త : శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు సోమవారం అమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. సకలదేవతల స్వరూపం గాయత్రీదేవి, అన్ని మంత్రాలకు మూలశక్తి అమాత, ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో శంఖం, చక్రం, గద అంకుశం ధరించి అమ్మవారు దర్శనమిస్తుంది. ఈమెను ధ్యానిస్తే అనంత మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలు శాంతిస్తాయి. బ్రహ్మజ్ఞానం కలుగుతుంది. గాయత్రీ ఉపాసనవల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. గాయత్రీ మంత్రజపం చతుర్వేదం పారాయణ ఫలితాన్ని ఇస్తుందని పండితులు తెలుపుతున్నారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ..పేదలకు గొప్పవరం



యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త : రెక్కాడితేగాని డొక్కాడని సామాన్య గ్రామీణ ప్రాంతవాసులకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వారికి కార్పొరేట్ వైద్య సేవలు అందజేయటం పేదలకు గొప్పవరం లాంటిదని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను అమె ముఖ్య అతిధిగా విచ్చేసి స్ధానిక సర్పంచ్ పోలవతి, యడ్లపాడు పిఎసిఎస్ ఛైర్మన్ బళల శివరామకృష్ణతో కలసి శిబిరాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. వైద్య శిబిరాలకు విచ్చేసి పేర్లు నమోదుచేసుకున్న వారికి స్వయానా అమె నమోదు పత్రాలను అందజేసారు.

## వైద్య శిబిరాలకు విశేష స్పందన..4679మందికి పరీక్షలు



యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త : మండలంలో జరిగిన జగనన్న సురక్ష అరోగ్య వైద్య శిబిరాలకు విశేష స్పందన వచ్చిందని వైద్య శాఖ అధికారులు తెలుపుతున్నారు. మండల పరిధిలోని 11 సచివాలయాల పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరాలలో మొత్తం 4679మందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగిందని, ఇందులో రక్త పరీక్షలు, బీపీ, షుగర్, హైట్, వెయిట్ మరియు అవసరమైన వారికి ఇసిజి పరీక్షలు నిర్వహించి అందులో అవసరమైన 235మందని అరోగ్యశ్రీ హాస్పిటల్స్‌కి రిఫర్ చేటయం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ శిబిరాలలో జగనన్న కంటి వెలుగు క్రింద మొత్తం 1564మందికి కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన 1204మందికి కళ్ల అద్దాలు కొరకు, 14 కంటి అపరేషన్‌లు కొరకు రిఫర్ చేయడమైందన్నారు. ఈ కార్యక్రమాలలో వైద్య అరోగ్య శాఖ వైద్య శాల వైద్యులతోపాటు ప్రత్యేకంగా క్యాపులకు వివిధ నిష్ణాతులైన వైద్యులు, స్ధానిక మండల స్ధాయి అధికారులు, గ్రామ స్ధాయి సచివాలయ సిబ్బంది, వైద్య శిబ్బంది తమ తమ సేవలను అందజేయటం జరిగిందని తెలిపారు.

## రైతుల భూములకు నష్టపరిహారం ఇప్పించాలని వినతి



యడ్లపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైదవోలు, యడ్లపాడు, తిమ్మాపురం, జగ్గాపురం, కారుచోల గ్రామాల నుండి 220కెవి విద్యుత్ లైన్ వేయటం జరిగిందని, అయితే వాటికి సంబంధించిన భూపరిహారం అందలేదని, కావున రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే రైతులకు పోయిన భూమిని సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు పంపి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటి తహశీల్దార్ ఎస్ శ్యామలతకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు కల్లూరి రామారావు, పోపూరి శివయ్య, మాదం నాగేశ్వరరావు, జె శంకరరావు, కె వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 'జగనన్నకు చెబుదాం' ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎస్పీ

నరసరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి




ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం, ఆన్‌లైన్ మోసాలు, కుటుంబ, ఆర్థిక, ఆస్తి, పొలం తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించినట్లు వారు తెలిపారు. నిర్ణీత సమయంలో ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. ఫిర్యాదుల పట్ల తగిన శ్రద్ధ చూపాలని పోలీస్ అధికారులకు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఎస్పీలు కె.వి.మహేష్, బి.ఆదినారాయణ, యు.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు బాధ్యతతో మెలగాలి: పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి

మాచర్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్తః ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేయడమే తమ బాధ్యతగా మెలగాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల



యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం రచ్చమలపాడు సర్పంచ్‌గా పిన్నెబోయిన తిరుపతమ్మ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు నిత్యం శ్రమిస్తు ఉండాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించినప్పుడు పదవికి తగిన న్యాయం చేసిన వారవుతారన్నారు. అనంతరం తిరుపతమ్మను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


## రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు: రూరల్ సీఐ సమీవుల్లా

మాచర్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్తః రక్తదానంతో అత్యవసర సమయాల్లో ఆపదలో ఉన్న వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని మాచర్ల రూరల్ సీఐ సమీవుల్లా అన్నారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొర్రపాటి మల్లికార్జునరావు జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని



బీసీ సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ సమీవుల్లా ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదానంపై ఉన్న అపోహానాలను ప్రతి ఒక్కరూ విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సెక్రటరీ బృంగా రమణారావు, జంగాల సైదారావు, షేక్ బాదన్‌బాయి, పిచ్చయ్యగౌడ్, నంధ్యాల శ్రీనివాసరావు, తుపాకుల శ్రీకాంత్, బీమవరపు శ్రీనివాసరావు, శ్రీకాంత్, రాజేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరి దేవిగా వాసవీ అమ్మవారు దర్శనం



మాచర్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్తః పట్టణంలో వేంచేసియున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సోమవారం అర్ధనారీశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గాజుల అలంకరణలో అమ్మవారి దర్శనం

దుర్గి, అక్టోబర్ 16, ప్రభాతవార్త : శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని సోమవారం గాజుల అలంకరణలో భక్తులకు దర్శనం ఇప్పించారు.ఉదయం గణపతిపూజ, రుద్రాభిషేకం, సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రుద్రహోమం, మృత్యుంజయ హోమం పలువురు పుణ్య దంపతులు పీటల మీద కూర్చొనగా వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.



## జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దాం: రూత్‌రాణి

పొన్నూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త: ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేర్చిన జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దామని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి పిలుపునిచ్చారు. జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ పాదయాత్ర చేస్తున్న కాపూరి జయకుమార్‌కు రూత్‌రాణి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రూత్‌రాణి మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి నాడు దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పథకాలు అమలు చేస్తే, ఆయన తనయుడు జగన్మోహనరెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారు.జయకుమార్ సెప్టెంబరు 12న ఇడుపాయల పాయలో రాజశేఖరరెడ్డి ఘాట్ నుంచి ప్రారంభించిన జగనన్న సంకల్ప పాదయాత్ర పొన్నూరుకు చేరుకొంది. ఈ సందర్భంగా రూత్‌రాణి జయకుమార్‌కు సంఘీభావం తెలిపారు.



## పరిశోధకులు వినూత్న కార్యక్రమాల్లో నిమగ్నమవ్వాలి

పొన్నూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త: దేశ సమగ్ర ప్రగతికి దోహదపడే వినూత్న కార్యక్రమాలలో పరిశోధకులు నిమగ్నమవ్వాలని హైదరాబాద్‌లోని ఐఐసిటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కె.భానుప్రకాష్ అన్నారు.చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ ఆధ్వర్యంలోని కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ యూజింగ్ ఇన్-సిలికో టూల్స్ ఫర్ కెమికల్/బయోలాజికల్ అప్లికేషన్స్ అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి వర్క్‌షాపు ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని ఐఐసిటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కె.భానుప్రకాష్ వివిధ రకాల రసాయన మూలకాలు, వాటి స్వరూపాలు, ప్రయోజనాలు, సొసైటీ ప్రగతికి దోహదపడే అంశాలను విద్యార్థులతో పంచుకున్నారు. కంప్యూటింగ్ విధానాలు మరియు పరమాణు అంచనాలు అనే అంశంపై మాట్లాడుతూ అణువుల లక్షణాలను అంచనా వేయడానికి గణన పద్ధతులను ఉపయోగించడం, అణువుల లక్షణాలను అంచనా వేయడానికి కొత్త పద్ధతుల అభివృద్ధి, అలాగే ఒకదానితో ఒకటి పరస్పర చర్యలు, ఇటీవల విజయాలను తెలియజేశారు. మరో అతిథి ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ డీఎల్‌వీకే ప్రసాద్ మాట్లాడుతూ ఉత్ప్రేరకము, బయోకెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్‌తో సహా వివిధ రంగాలలో కంప్యూటేషనల్ కెమిస్ట్రీ యొక్క ప్రయోజనాలను వివరించారు. తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. విద్యార్థులు తమ సహజ, సమకాలీన ఆలోచనల నుంచి బయటకు వచ్చి కొత్తగా ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



## కనువిందు చేస్తున్న అలంకారాలు





పొన్నూరు, అక్టోబర్ 16,ప్రభాత వార్త: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పట్టణంలోని వివిధ దేవాలయాల్లో అమ్మవార్ల అలంకరణలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. అమ్మ వార్లను వివిధ రకాలుగా అలంక రిస్తూ భక్తుల దర్శనార్థం ఉంచుతున్నారు. తెలగాపాలెం రామమందిరంలోని ఏర్పాటు చేసిన అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో వాసవి మాత అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు కనువిందు చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల అభిషేకాలు, విశేషపూజలతో దేవాలయాలు మార్మోగిపోతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొంటున్నారు. తెలగాపాలెంలో అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ రామాచార్యులు పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి!!



పొన్నూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు సోమవారం తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి నివేశన స్థలాల కోసం ఎదురు చూస్తున్నామని, ఈసారైనా ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని అర్జీలో కోరారు. చాలీ చాలని జీతాలతోజీవితం వెళ్ళబోస్తున్న తమపై అధికారులు కనికరం చూపించాలని కోరారు. అద్దె ఇళ్ళల్లో జీవితం చాలా దుర్భరంగా ఉంటుందన్నారు. విలేకర్ల సమస్యపై స్పందించిన తహశీల్దార్ శ్రీకాంత్ స్థలాలు ఇప్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు, బషీర్, గిరి, శేషు, అనీల్ తదితరులున్నారు.

## పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష: ఎంపిపి భవనం పద్మలీల

పొన్నూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పరిపాలనను ఇంటి ముంగిటకే తెచ్చిన జగన్మోహనరెడ్డి పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష తెచ్చారన్నారు. దీని ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఆయా ఇండ్లలోని రోగుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. దీని ద్వారా వైద్యం అందించడం సులభతరమ వుతుంద న్నారు. వివిధ రకాల పరీక్షలు ఇంటి వద్దే నిర్వహించి రోగి యొక్క కేషీట్ తయారు చేయడం జరుగుతు ందన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వైద్యం అందించడం సులువు అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పద్మలీల పరిశీలించారు. నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారపదార్థాలు చాలా రుచిగా ఉన్నాయని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆడిగోపుల శ్రీనివాసరావు, సర్పంచి అక్కి నాగరాజు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సేవకు ప్రతిరూపం షేక్ యాసిన్: మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా

పొన్నూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త: సేవకు ప్రతిరూపం షేక్ యాసిన్ అని, ఆయన జీవించియున్న కాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా అన్నారు. యాసిన్ జయంతిని పురస్కరించుకొని గోతాలస్వామి ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు, అనాథలకు అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా సైపుల్లా మాట్లాడుతూ షేక్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే ఆయన మరణించడం చాలా బాధాకరమన్నారు. ముస్లింల సంక్షేమానికి ఎంతో సేవ చేయాలని ఆయన పరితపించేవారన్నారు. యాసిన్ ఆశయ సాధనకు కృషి చేస్తామని సైపుల్లా హామీ ఇచ్చారు. సుదీర్ఘకాలం రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న నాయకుడు షేక్ యాసిన్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మామ), వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమ్మద్, వలిబాషా, ఎస్‌ఎం బాషా తదితరులు పాల్గొన్నారు.



## సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు వేడుకలు

మంగళగిరి,అక్టోబర్ 16,ప్రభాతవార్త : సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు వేడుకలను చిరంజీవి రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాజ టోల్‌ప్లాజా వద్దగల ఆమోదిని అనాధ శరణాలయంలో బాలబాలికలకు మిఠా యిలు,పండ్లు పంపిణీ చేశారు.తొలుత కేక్ కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు .కంకణాల శంకర్ మాట్లా డుతూ సాయి ధరమ్ తేజ్ ఆటంకాలను ఎదుర్కొని కష్టపడి సినీ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నా న్నారు. మెగాస్టార్ చిరంజీవి పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ సూచనలతో మంచి సందేశాత్మకంగా చిత్రాలు తీస్తున్నారన్నారు.సాయిధరమ్ తేజ్ మరిన్ని విజయోత్సవ చిత్రాల్లో నటించాలని హీరోగా ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో పలువురు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## 'స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి'

బాపట్ల,అక్టోబర్16,ప్రభాతవార్త : స ్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్ధానిక జిలా ్ల కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ సర్వే సంబందించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. మండల స్ధాయిలో సర్వేయర్లు భూముల సర్వే సమస్యల పై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా స్పందన కార్యక్రమంలో సమస్యలపై అర్జీలు రీ ఓపెన్‌కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స ్పందన అర్జీలు రీ ఓపెన్ అవుతుంటే దానికి గల కారణాలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. జిల్లాలో రెవిన్యూ,పంచాయితీరాజ్ శాఖల్లో అర్జీలు రీ ఓపెన్ అవుతున్నాయన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు ఈ క్రాఫ్ మరియు క్రాఫ్ బుకింగ్ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,సిపివో భరత్‌కుమార్,డిపిఒ దాసరి రాంబాబు,డ్వామా పిడి శంకర్‌నాయక్,డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణన వెంటనే చేపట్టాలి

బాపట్ల,అక్టోబర్ 16,ప్రభాతవార్త : అం ధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరిత గతిన కుల జనగణను చేపట్టాలని సమాజవాదీపార్టీ జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సమాజవాదీ పార్టీ అధ్వర్యంలో కుల జనగణన చెపట్టాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాని ్నఅందించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజవాదీ పార్టీ జాతీయ అద్యక్షులు అఖిలేష్ యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రాల్లో స్పందనకార్యక్రమంలో అర్జీలనుఅ ందిచటం జరిగిందన్నారు. నవంబర్ 15 తర్వాత ఏపి ప్రభుత్వం కుల జనగణన చెపట్టనున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన విషయాన్ని తెలియజేసారు. గతంలో కూడా ముఖ్యమ ం్రతి జగన్మోహాన్‌రెడ్డి 92 సంవత్స రాలుగా కుల జనగణన జరగకపోవడం వలన బీసిలకు సంభందించిన సంక్షేమ పథకాలు తయారి అమలు విషయంలో వారికి సరైన న్యాయం జరగటంలేదని ఆయన తెలియజేయడం జరిగిందన్నారు. బీహార్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే కుల జనగణను అమలు జరిపి వివరాలు ఇటివల గాందీ జయంతి నాడు విడుదల చేశారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## సాహిత్యం పట్ల యువత దృష్టి సారించాలి

బాపట్ల,అక్టోబర్ 16,ప్రభాతవార్త : యువత ఉన్నత విద్యకు మూలస్థభంమైన సాహిత్యం పట్ల దృష్టి సారించాలని బాపట్ల జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి అన్నారు. శ్రీ భావపురి విద్యా సంస్థల ప్రాంగణంలో జిల్లా రచయితల సంఘం అధ్వర్యంలో సోమవారం యువ కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ఉద్యోగాలకే పరిమితమైన నేటి యువత సాహిత్యం పట్ల మకు ్కవ చూపాలన్నారు. సమాజానికి హితం చేకూర్చే సాహిత్య పఠనం విద్యార్ధుల భావి జీవితానికి చుక్కానివం టిదన్నారు. విజ్ఞానంతో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చే సాహిత్య గ్రంధాలు తెలుగులో అనేకం ఉన్నాయన్నారు. వాటిని చదవటం ద్వారా తెలుగు భాషను కూడా అబివృద్ది చేసుకోవచ్చునన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో నే కాక త్వరలో చీరాల.పర్చూరు. అద్దంకి,మార్టురు.వేమూరులతో కూడా యువ కవి సమే ్మళనాలు ఏర్పాటు చేసి నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో సాహిత్య వికాసానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. చీరాలకు చెందిన ప్రముఖ కవి మరియు కధా రచయిత వడలి రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్ధులకు కవిత్యం మరియు కధా రచనలో శిక్షణ ఇచ్చేనందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు కూడా విశేష సంఖ ్యలో ఇటువంటి సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొనవలసిన అవసరం ఉందన్నారు. జిల్లా రచయిత సంఘం జిల్లా అద్యక్షులు తిమ్మనశ్యామ్ సుందర్ మాట్లాడుతూ కవి సమే ్మళ్ళనంలో పాల్గొన్న యువ కవులకు ప్రశంసా పత్రాలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో దేశ 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జంయతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. ఈకార ్యక్రమంలో నందిరాజు విజయ్‌కుమార్,ఆవులు వెంకటేశ్వర్లు,వందనసమర్పన చేశారు.అన్నం పూర్ణచంద్రరావు,పోలాసం వీరాంజనేయులు,కె.సుబ్బారావు,వలి,మస్తాన్‌వలి,చామర్తి కిషోర్,తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహ రహితసమాజ ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత

కర్లపాలెం,అక్టోబర్ 16,ప్రభాతవార్త : బాల్యవివాహ రహిత సమాజ ఏర్పాటు లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహశీల్దార్ కేశవనారాయణ అన్నారు. స్దానిక మండల సమాఖ్య కార్యాలయం నుంచి మండల సమాఖ్య అద్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహాన ర్యాలీని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తహశీల్దార్ కేశవనారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాలు,బాల్య వివాహ నిరోదక చట్టం2006 ప్రకారం అమ్మాయి వయస్సు 18 సంవత్స రాలు కన్నా తక్కువ అబ్బాయి వయస్సు 21 సంవత్స రాల కన్నా తక్కువ ఉండివివాహాం చేసినాదానిని బాల్య వివాహమంటారన్నారు. బాల్య వివాహాల వలన మాతృ మరణాలు,పరిపక్వత లోపం వలన కుటుంబ కలహాలు,దంపతుల మద్య అవగాహన లోపం తో పాటు శిశు మరణాలు,పిల్లల శారీరక ,మానసిక ఎదుగుదల లో లోపం తోపాటు ఆర్దికసమస్యలు కూడా తలెత్తుతాయన్నారు. మహిళా సంఘాలు నడుం కట్టి సంఘాలలో బాల్య వివాహ నిర్మోలనపై చర్చలు జరిపి ప్రతి కుటుంబంలో అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దటంలో ముఖ్య పాత్ర వహించాలన్నారు. బాపట్ల జిల్లా వైసిపి సెక్రటరీ పి.పరమానందకుమార్,మండల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి,బార్గవి స్కూల్ అధినేత సమాఖ్య సలహాదారు పేరాల సురేష్,సిజిజిబి బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర ్ క్రాంతి పధం సిబ్బ ంది,ఎపిఎం ఎన్ శ్రీనివాసరెడ్డి, సిసిలు ఎస్ పుర్ణచంద్రరావు,శివకోటేశ్వరరావు,సోమేశ్వరి,విఓఎలు శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## 31వ వార్డులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ' చైతన్య యాత్ర

తెనాలి, అక్టోబరు 16, ప్రభాత వార్త : రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడి యువత భవిష్యత్‌కు గ్యారెంటీనిచ్చే చంద్రబాబు పాలనకు అవకాశం కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సి న అవసరం ఆసన్నమ వుతుందని భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్రలో నాయకులు ముక్త కంఠంలో పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక చెంచుపే టలోని 31వ వార్డులో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ ప్రాంత తెలుగుదేశం సీనియర్ నాయకులు భవిష్యత్‌కు గ్యారెంటీ యాత్రను చెంచుపేట ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ నుండి ప్రారంభించారు. నాయకులు ఇంటింటికి వెళ్ళి వాస్తవ పరిస్థితులు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావి చిన్ని, రావి సూర్యకిరణ్‌తేజ, మహ్మద్ ఖుద్దూస్, రమ్య, రమాదేవి, కనక రాంబాబు పలువురు పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు



కొల్లూరు, అక్టోబరు 16, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై మోపిన అక్రమ కేసులు నుండి విడుదల పొంది, మరల రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలనే తలంపుతో పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ల ఆధ్వర్యంలో సోమవారం కొల్లూరు విష్ణులయం ముందు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్ దంపతుల నిర్వహించారు.

## సమన్వయంతో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్



తెనాలి, అక్టోబరు 16, ప్రభాత వార్త : సమన్వయంతో మౌలిక సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కౌన్సిల్ హాలులో జీరో అవర్‌లో వివిధ వార్డుల కౌన్సిలర్లు లేవనెత్తిన సమస్యకు ఆపదర్మ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ సమాధానం ఇచ్చారు. మున్సిపల్ పురపాలక సంఘ పరిధిలో గత ఎన్నికల అనంతరం ఛైర్మన్ పదవిని రెండున్నర సంవత్సరాల వంతున తీర్మానించుకున్న క్రమంలో ఈనెల 10వ తేదిన ఛైర్‌పర్సన్ పదవికి ఖాలేదానసీమ్ రాజీనామా సమర్పించిన క్రమంలో పురపాలక సంఘం చట్టం ప్రకారం సెక్షన్ 55 నిబంధనల మేరకు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరించే వారు ఆపదర్మ ఛైర్మన్‌గా అవకాశాన్ని పొందుతారు. ఈ క్రమంలో సోమవారం కౌన్సిల్ హాలులో ఆపదర్మ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని 15అంశాలకు గాను 13వ అంశాన్ని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ షేక్ దుబాయ్‌బాబు కలుగజేసుకుని వాయిదా వేయించారు. 13వ అంశం మున్సిపల్ కార్యాలయం వెనుక నిర్మాణ దశలో ఉన్న కాంప్లెక్సు ఖాలేదా నసీమ్ పెట్టాలన్న అంశాన్ని ప్రస్తావిస్తూ ఇంత వరకు కాంప్లెక్సు పూర్తి కాలేదు కాబట్టి కాంప్లెక్సు పూర్తి అయిన తరువాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుందామన్నారు. అదే విధంగా వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ముస్లిం, మైనార్టీ వర్గాలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన అంశాలను సమావేశంలో మెజార్టీలోని ఆమోదించిన క్రమంలో అధ్యక్షత స్థానంలో ఉన్న ఆపదర్మ ఛైర్మన్ అజెండా అంశాలను ఆమోదించినట్లు ప్రకటించారు. జీరో అవర్‌లో పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో పేరుకుపోతున్న మౌలిక వసతుల కల్పనపై జరుగుతున్న జాప్యాన్ని వివరిస్తూ వార్డుల్లో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. 3వ వార్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఆ వార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య తగు చర్యలు తీసుకోవాలని కోరారు. 32వ వార్డులో విద్యుత్ దీపాల సమస్యను ఆ వార్డు కౌన్సిలర్ అహ్మద్ బేగ్ ప్రస్తావించారు. అదే విధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన పనులకు టెండర్లు పిలిచి వర్కులు మొదలు పెట్టినా పనులు వేగ వంతంగా జరగడం లేదని,25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య తమ వార్డు సమస్యలను ప్రస్తావించారు. ఆయా వార్డుల మౌళిక వసతుల కల్పన అంశంలో అందరి సహకారంతో తన వంతుగా కృషి చేస్తానని ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ వివరించారు. అనంతరం ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మాలేపాటి హరిప్రసాద్‌ను మున్సిపల్ కమీషనర్, వివిధ విభాగాల సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి తమ అభినందనలు తెలిపారు. ఇదే క్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు మాలేపాటి హరిప్రసాద్‌ను పుష్పగుచ్చాలతో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి సేవలో మనోహర్

తెనాలి, అక్టోబరు 16, ప్రభాత వార్త : దేవిశరనవరాత్రోత్సవాల ప్రాధాన్యత క్రమంలో పట్టణంలోని వివిధ ఆలయాల్లో నవరాత్రోత్సవాలు 2వ రోజు అయిన సోమవారం అమ్మవారికి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం దేవిచౌక్‌లో 92వ శరన్నవరాత్రోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అమ్మవారు 2వ రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ కార్యవర్గం నాదెండ్ల మనోహర్‌కు సాదర స్వాగతం పలికారు. నాదెండ్ల మనోహర్ అమ్మవారి సేవలో తరించారు. రాజరాజేశ్వరి సేవా సంఘం కార్యనిర్వాహక వర్గం తాడేపల్లి వెంకట సుబ్రమణ్యశాస్త్రి, చింతల శివరామ ప్రసాద్, విష్ణుబొట్ల రత్నాకర శాస్త్రి, బాలకృష్ణమూర్తి, దండిబొట్ల పూర్ణభాస్కర్, పోలేపెద్ది రామకృష్ణ, పాతూరి కోదండ రామమూర్తి, జొన్నలగడ్డ సూర్యభగవాన్ తదితర కమిటీ సభ్యులు మనోహర్ వెంట ఉండి పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. కాగా 2వ రోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీలాస్య కూచిపూడి నాట్యాలయం నాట్య గురువు రాము శిష్యులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు భక్తులను అలరించాయి.



## చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తి వేయాలి

తెనాలి, అక్టోబరు 16, ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై ఆధారాలు లేని అక్రమ కేసులు బనాయించి రిమాండ్ పేరుతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించిన క్రమంలో బాబు ఆరోగ్య పరిస్థితిపై అనేక



అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తి వేయాలంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. బాబుతో మేము సైతం రిలే నిరాహార దీక్షలు స్థానిక బోసురోడ్డులోని స్వరాజ్ సెంటర్‌లో వినూత్న రీతిలో కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం 34వ రోజు దీక్షల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శిబిరాన్ని సందర్శించి దీక్షలో ఉన్న వారికి సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ప్రజల అవసరాల పట్ల స్పష్టమైన విధాన నిర్ణయాలు తీసుకునే తీరిక లేకుండా పోయిందని కేవలం ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఏ విధంగా మరింత ఇబ్బందులకు గురి చేయాలి ఎలాంటి కేసులు బనాయించాలిప్రతిపక్ష పార్టీలను ఎలా విచిన్నం చేయాలి అనే దోరణి తప్ప మరోకటి కనిపించడం లేదని ప్రతికార వాంచ దోరణికి త్వరలో ప్రజలకు బుద్ధి చెబుతారని ఆలపాటి అన్నారు. దీనికి తగు మూల్యం రానున్న ఎన్నికల్లో చెల్లించుకోక తప్పదన్నారు. ఈ రిలే దీక్షలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మాజీ అధ్యక్షులు మహ్మాద్ ఖుద్దూస్, రావి చిన్ని, ఎన్టీఆర్ జగన్, గుమ్మడి ప్రసాద్, తదితర పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందివెలుగులో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

తెనాలి, అక్టోబరు 16, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఎంతో





ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని నందివెలుగు గ్రామ సచివాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలు పొందుతున్న వారిని ఎమ్మెల్యే శివకుమారన పరామర్శించారు. వైద్యులు ద్వారా మెరుగైన సేవలు అందేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. వైద్య సేవలతో పాటు ఖరీదైన మందులు కూడా శిబిరం ద్వారా అందజేయడం జరుగుతుందని ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్య సిబ్బందికి మెరుగైన వైద్య సేవల నిమిత్తం పలు సూచనలు చేశారు.

**నందివెలుగులో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

దేవిశరన్నవరాత్రోత్సవాల సందర్భంగా గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఉత్సవాల సందర్భంగా సోమవారం అమ్మవారికి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. కాగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే శివకుమార్ సాదర స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ఆరోగ్య సురక్షలో నేత్ర వైద్య సేవలకు పెరుగుతున్న ప్రాధాన్యత

తెనాలి, అక్టోబరు 16, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో నేత్ర వైద్య సేవలకు వచ్చే వారి సంఖ్య ప్రతిచోట గణనీయంగా ఎక్కువగా ఉంటుంది మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. స్థానిక చినరావూరు తోటలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం సేవలను కమీషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కాగా వార్డు కౌన్సిలర్ దాసరి వీర వసంతరావు శిబిరాన్ని ప్రారంభించారు. మదర్‌థెరిస్సా మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ద్వారా జనరల్ 125మంది, గైనకాలజీ ఓపి 39మంది, ఫిజిషియన్ ఓపి 84మంది, హస్తమాలజీ ఓపి 66మంది వైద్య సేవలు పొందారు. ఆరోగ్య సురక్ష వైద్య సేవలకు నేత్ర వైద్య సమస్యలు ఉన్న వారు ఎక్కువగా వృద్ధులు వస్తున్నారని, వారికి మెరుగైన సేవలు అందించే చర్యలను వైద్య శిబిరాల్లో తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ జస్వంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ కారుమూరు హెలెన్ నిర్మల, వైద్యాధికారి డాక్టర్ డి.కృష్ణకిషోర్, డాక్టర్ వి.మోనికకుమార్, వి.దేవికారాణి, డాక్టర్ సంహిత, డాక్టర్ మనీషా, పలువురు వైసిపి నాయకులు, డిప్యూటీ ఫారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, యుఎల్‌బి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, దీపాల శ్రీనివాసరావు, ఎం.సుధాకర్‌రెడ్డి, తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# బర్త్‌డే సందర్భంగా పోలీసులకు రూ.20లక్షల విరాళం



హీరో సాయిధరమ్‌తేజ్‌కు నేటితో 36 ఏళ్లు నిండాయి. మన సుప్రీమ్ హీరో తన విశాల హృదయంతో నేడు మన సమాజం అలాగే మన భద్రత కోసం పోరాడే పౌరుల క్షేమ కోసం విరాళాలు ఇచ్చారు.. భారత సైన్యం కోసం 10 లక్షలు, తెలంగా, ఎపి పోలీసు అకాడమీకు చెరొక రూ.5లక్షలు విరాళంగా ఇచ్చారు.. గత ఏడాది పేదరికంలో ఉన్న వృద్ధ మహిళ పక్కా ఇళ్లు కోసం విరాళమిచ్చిన విజయం ప్రజల దగ్గర చేసింది.. రిపబ్లిక్ వంటి మంచి అర్ధవంతమైన సినిమాలకు పేరుగాంచిన అదద్భుతమైన నటుడు, సైనికులనడు ఎంతోగౌరవిస్తారు.. ఇటీవల ది సోల్ ఆఫ్ సత్య అనే షార్ట్‌ఫిల్మ్‌లో సైనికుడిగా నటించిన విషయం తెలిసిందే.. సంపత్ నంది దర్శకత్వంలో సాయిధరమ్‌తేజ్ ముఖ్యపాత్రలో త్వరలో తెరకెక్కనున్న గాంజా శంకర్ మూవీ యాక్షన్ ఎంటర్‌టైనర్ నుంచి నేడు ఫస్ట్ హై విడుదలైంది.

# సైంధవ్ యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రిలీజ్


విక్టరీ వెంకటేష్ పాన్‌ఇండియా చిత్రం సైంధవ్, తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. శైలేష్‌కొలను దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అన్ని ప్రధాన పాత్రలను గతంలోనే రివీల్ చేశారు.. టీజర్‌లో రెండు విభిన్న కోణాలు కన్పిస్తునానననయి.. ఇది ఫ్యామిలీ డ్రామాగా ప్రారంభ మైనప్పటికీ, హీరో కారణంగా పూర్తికాని పెద్దఅసైన్‌మెంట్‌ను తీసుకునే భయంకరమైన విలన్‌గా నవాజుద్దీన్ సిద్ధిఖీని పరిచయం చేయటంతోపాటు సినిమా కోర్ పాయింట్ ఆసక్తికరంగా ప్రజెంట్ చేశారు.. నవాజుదీనదన్ సిద్ధిఖీ తన పనిని నెరవేర్చటానికి ఎంతకైనా తెగించే క్రూరమైన విలన్‌గా కన్పించారు.. వెంకటేష్ మాట్లాడుతూ, నా మొదటి సినిమా నుంచి 75వ సినిమాల సైంధవ్ వరకు నన్ను ఎంతగానో ప్రేమించి ఆదరించి అభిమానిస్తున్న ప్రేక్షకలకు కృతజ్ఞతలు అన్నారు. మీ ప్రేమ అభిమానం ఆప్యాయత వలనే ఈప్రయాణం సాధ్యపడిందన్నారు. ప్రేక్షకులకు, అభిమా నులకు చిత్ర పరిశ్రమకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అన్నా రు. బలమైన ఎమోషన్, యాక్షన్‌కు స్కోప్ ఉన్న కథ అన్నారు. వెంటనే ఒకే చేయటం జరిగిందన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఇంటెన్స్ యాక్షన్, ఎమో షన్స్‌ను ప్రేక్షకులు




తప్పకుండా ఎంజాయ్ చేస్తారన్నారు. ఇందులో నా పాత్ర క్రేజీ అండ్ వైల్డ్‌గా ఉంటుం దన్నారు. అన్నీ ఎమోషన్స్ ఉంటాయన్నారు. ఫ్యామిలీ ఆడియెన్స్ అందరికీ నచ్చుతుం దన్నారు. ఇందులో కొత్త వెంకీని చూస్తారన్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, దర్శకుడు శైలేష్ కొలను, వెంకట్ బోయనపల్లి, ఎస్. మణికందన్ తదితరులు మాట్లాడారు. ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ,

# తెలుగులో 'దీపావళి'గా తమిళ మూవీ కీడ...

ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ చత్రం కీడ. ఆర్‌ఏ వెంకట్ దర్శకత్వం వహించారు. పూ రాము, కాళీ వెంకట్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. జాతీయ అంతర్జాయతీ చలనచిత్రోత్సవాల్లో ప్రశంసలు అందుకుంది. ఇపుడీ చిత్రాన్ని తెలుగులో





దీపావళిగా అనువదిస్తునాననరు. నవంబర్ 11న తెలుగు, తమిళ, భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. దీపావళిలో ఓ తాత, మనవడు, మేక చుట్టూ కథ తిరుగుతుంది.. అలాగే అందమైన ప్రేమకథ కూడ ఉంది.. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ దర్శకుడు వెంకట్ రాసిన కథ నచ్చటంతో స్రవంతి రవికిశోర్ నిర్మించటానికి ముందుకొచ్చారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కథ వినగానేకనెక్ట్ అయ్యానని అనాననరు. దర్శకుడిని కథ మొత్తం రికార్డు చేసి పంపమని అడిగానని, కథ నచ్చటంతో ఒకేచేశానని అనాననరు. దర్శకుడికి తొలి చిత్రం అయినా బాగా తీశారన్నారు. నవంబర్ 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ఆర్ ఏ వెంకట్, తదితరులు మాట్లాడారు..

# 'నవాబ్' చిత్రం ఫస్ట్‌లుక్..

హరిహర క్రియేషన్స్ బ్యానర్‌పై ఆర్‌ఎం నిర్మాణ సారథ్యంలోరవిచరణ్ దర్శకత్వం వహిస్తున్న తాజా పాన్‌ఇండియా చిత్రం నవాబ్... ముఖేష్ గుప్తా, అనన్య నాగళ్ల జంటగా నటిస్తున్న ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను చూడగానే ఒక మాస్సివ్ ఇంపాక్ట్ క్రియేట్ అవుతుంది. రా అండ్ రస్టిక్ లుక్‌తో ముందు డబ్బుల కట్టలు, వెనుక డంప్ యార్డు మధ్యలో రక్తపు మరకలతో ఇంటెన్సివ్‌గా సిగర్ తాగుతున్న హీరో పోస్టర్ కచ్చితంగా సమ్ థింగ్ స్పెషల్‌గా కన్పిస్తూ చూడగానే ఆకట్టుకుంటుంది. ఈచిత్రం ఒక డంప్ యార్డుచుట్టూ అల్లుకున్న కథ అని, ఆద్యంతం ఉత్కంఠ భరితమైన థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ని నరపేక్షకుడికి నవాడ్ చిత్రం అందిస్తుందని మేకర్స్ తెలిపారు.. యాక్షన్ డ్రామాతో పాటు ప్రేక్షకుడిని సీటు అంచున కూర్చోబెట్టి



థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అలాగే హృదయాన్ని కదిలించే ఎమోషనల్ సన్నివేశాలు సినిమాలో కీలకమని చిత్ర యూనిట్ పేర్కొంది.. ప్రస్తుతం నవాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుందని త్వరలోనే షూటింగ్ పనులు పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభం చేసుకుంటుందని వీలైనంత త్వరగా మూవీ విడుదలకు సంబంధించిన ప్రకటనను వెల్లడించే అవకాశం ఉందని మేకర్స్ తెలిపారు. రవి చరణ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునాననరు.. ఆస్కార్ అందుకున్న ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు కొరియోగ్రఫీ అందించిన ప్రేమ్ రక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో తెరకెక్కుతోంది..

vaartha.com



న్యూ ఫొటోషూట్ నూపుర్ సనోన్

# 'నేనెక్కడున్నా' రిలీజ్ డేట్

సీనియర్ హిందీ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగుచలన చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్న సినిమా నేనెక్కడున్నా. మాధవ్ కోదాడ దర్శకత్వం వహించారు. ఆయనకూ తొలి చిత్రమిది. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతోంది.. ఈచిత్రంలో ఎయిర్ టెల్ ఫేమ్ సశా చెత్రి హీరోయిన్. కెబిఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. నవంబర్ 17న థియేటర్లలోసినిమానువిడుదల చేయనున్నారు. దర్శకుడు మాధవ్ కోదాడ



మాట్లాడుతూ, జర్నలిజం , పాలిటిక్స్ నేపథ్యంలో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ అని అన్నారు. సశా చెత్రి, మిమో చక్రవర్తి ఇద్దరూ జర్నలిస్టు పాత్రల్లో కన్పిసానతరు. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల ఊహకు అందని మలుపులతో ఉత్కంఠభరితంగా సినిమాసాగుతుంది.. స్త్రీలకు బాగా కనెక్ట్ అయ్యే విమెన్ ఓరియెంటెడ్ సినిమా ఇది అన్నారు. దీంతోపాటు జర్నలిజంపై రాజకీయాల ప్రభావం ఎలా ఉంటుందనేది సినిమాలో చూపించామన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, సినిమా ఫస్ట్‌కాపీ రెడీ అయ్యిందన్నారు.. ఇటీవల సెన్సార్ పూర్తిచేసుకుం దన్నారు. ముంబై, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో చిత్రీకరించినట్టు తెలిపారు..స్టోరీ, మ్యూ జిక్, విజువల్స్ డైరెక్షన్ మా సినిమాకు బలం అన్నారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్ నృత్యదర్శకత్వంలో రష్యన్ బెల్లీ డ్యాన్సర్లతో చేసి పబ్‌సాంగ్ హైలెట్‌గా ఉంటుందన్నారు. నవంబర్ 17న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, శియాజీ షిండే , అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణితదితరులు నటిస్తున్నారు.

## టైగర్ నాగేశ్వరరావు అన్ని ఎలిమెంట్స్‌తో

# గట్టిగా అలరిస్తుంది: రవితేజ

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లో ఎంతోఆసక్తిగా రాబోతున్న చిత్రం పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తునాననరు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.. అక్టోబర్ 20న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలోయూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, ఈసినిమా ప్రతి బ్లాక్ అద్భుతంగా వచ్చిందంటే కారణం మా డివోపి మది అన్నారు.. మా యాక్షన్ కొరియోగ్రాఫర్స్ పీటర్ హెయిన్స్, రామ్‌లక్ష్మణ్ చాలా బ్రిలియంట్



యాక్షన్‌ను డిజైన్ చేశారన్నారు. రియల్ లొకేషన్స్ రియల్ యాక్షన్, ఈసినిమాయాక్షన్ ఎమోషన్ ఇంత రియల్‌గా రావటానికి మరోకారణం అన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు గట్టిగా అలరిస్తుందని నమ్మకంతోఉన్నామన్నారు. అభిషేక్ అగర్వాల్ ఎక్కడా రాజీపడకుండా తీశారన్నారు. సినిమా చాలా భారీగా ఉంటుందన్నారు.. జీవి ప్రకాష్ మంచి సంగీతం అందించారన్నారు. అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, ఈచిత్రం జర్నీ పూర్తికావటంపై నాకు డిఫరెంట్ ఫీలింగ్ ఉందన్నారు. వంశీతో నాలుగేళ్ల జర్నీ మమల్ని నమ్మిన రవితేజ గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి నందగోపాల్ గుప్తా, మయాంక్ సింఘానియా, దర్శకుడు వంశీ, హరీశ్ శంకర్, గోపీచంద్ మలినేని, విజయేంద్రప్రసాద్, బివిఎస్ రవి, నాగవంశీ, టీజీ విశ్వప్రసాద్, వివేక్, మిర్యాల రవీందర్‌రెడ్డి, రేణుదేశాయ్, నూపుర్ సనన్, గాయత్రి భరధ్వాజ్ తదితరులు మాట్లాడారు.

# టైగర్ 3 సంగతులు



టాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ చిత్రం టైగర్ 3. అక్టోబర్ 16న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్‌ను యష్‌రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా విడుదల చేశారు. ఈచిత్రాన్ని దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈమేరకు మేకర్స్ ఓ ప్రణాళికనుసిద్ధం చేశారు.. మనీష్ వర్మ దర్శకత్వం వహించారు.. సల్మాన్‌కు జోడీగా కత్రినా కైఫ్ నటించింది. ఇమ్రాన్ హష్మి కీలకపాత్రలో నటించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'వాట్ ది ఫిష్' ఫస్ట్‌లుక్

రాకింగ్ స్టార్ మంచు మనోజ్, క్రేజీ ప్రాజెక్టు వాట్ ది ఫిష్‌తో కమ్ బ్యాక్ ఇస్తున్నారు. నూతన దర్శకుడు వరుణ్ కోరుకొండ దర్శకత్వంతోపాటు ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. పాన్‌ఇం డియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న ఈచిత్రాన్ని సిక్స్ సినిమాస్ విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు.. మనోజ్‌ను విభిన్న గెటప్ లో ప్రజెంట్ చేస్తూ ఇదివరకే విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్‌కుమంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం లో కీలకపాత్ర పోషి స్తున్న వెన్నెల కిశోర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈసినిమా అడ్వెంచర్ షూటింగ్ టొరంటో నగరం, కెనడాలో వివిధ ప్రదేశాల్లో జరిగింది.. వివిధ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నా హాలు చేస్తున్నారు.



# 'మాన్షన్ 24' ప్రీరిలీజ్ వేడుక

దర్శకుడు ఓంకార్ ఈసారి మాన్షన్24 అనే సరికొత్త హారర్ వెబ్‌సిరీస్‌తో రాబోతునాననరు. హాట్‌స్టార్స్ స్పెషల్స్‌గా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ వెబ్‌సిరీస్ మంగళవారం నుంచి స్ట్రీమింగ్ కానుంది.. మాన్షన్ 24లో సత్యరాజ్, వరలక్ష్మిశరత్‌కుమార్, అవికాగోర్, బిందు మాధవి, నందు, మానస్ తదితరులు నటిస్తునాననరు.. మాన్షన్ 24 ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు ఓంకార్ మాట్లాడుతూ, నేను చేసే ప్రతి ప్రాజెక్టును ఆదరిస్తూ వస్తున్నారన్నారు.. నేను రూపొందించిన ఫస్ట్ వెబ్‌సిరీస్ అన్నారు. మాన్షన్ 24 ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో నటి అవికాగోర్ మాట్లాడుతూ,ఓంకార్ గారితో పనిచేయటం ఒక ఫ్యామిలీతో ఉన్న ఫీలింగ్ కల్గిస్తుందనాననరు. ఇందులో తాను ఇప్పటి దాకా చేయని ఒక డిఫరెంట్ క్యారెక్టర్‌ను చేశానని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్, నటుడు మానస్, నటుడు శ్రీమాన్,రాజీవ్ కనకాల, అభినయ, అర్చనా ,నందు, వరలక్ష్మీశరత్‌కుమార్, సత్యరాజ్ తదితరులు మాట్లాడారు.



# మార్చురీలుగా ఐస్‌క్రీం ట్రక్కులు!



## గాజాలో దయనీయ పరిస్థితులు

**గాజా, అక్టోబరు 16:** హమాస్ ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ జరుపుతున్న వరుస వైమానిక దాడులతో గాజాలో అత్యంత విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతుండగా వారి మృతదేహాలను భద్రపరిచేందుకు చోటు సరిపోవడం లేదు. దీంతో ఐస్‌క్రీమ్ ట్రక్కులనే మార్చురీలుగా వినియోగిస్తున్నారు. గత 10రోజులుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటివరకు 2,600 మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను భద్రపరిచేందుకు స్థానిక ఆస్పత్రుల్లోని మార్చురీలు నిండుకున్నాయి. అటు శ్మశాన వాటికల్లోనూ స్థలం సరిపోకపోవడంతో ఇలా ఐస్‌క్రీమ్ ట్రక్కులను వినియోగిస్తున్నామని డెయిర్ అల్ బలాహ్ ప్రాంతంలోని షుహదా అల్ అక్సా ఆస్పత్రి వైద్యులు డా. యస్సేర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. బయటివైపు పిల్లలు చాలా ఆనందంగా ఐస్‌క్రీమ్‌ను ఎంజాయ్ చేస్తున్న చిత్రాలున్న ఈ ట్రక్కుల్లో లోపలివైపు మాటల్లో వర్ణించలేని విషాదం దాగుంది. పదుల సంఖ్యలో మృతదేహాలను ఇందులో ఉంచాల్సి వచ్చింది. ఈ ట్రక్కులు కూడా నిండితుండటంతో కొన్ని మృతదేహాలను టెంట్ల కింద ఉంచాం' అంటూ ఆయన ఉద్వేగానికిలోనయ్యారు. గాజాలోని ఇతర ప్రాంతాల్లోనూ పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 7,600 మందికిపైగా గాయపడ్డారు. వారికి చికిత్స చేయించేందుకు అవసరమైనన్నీ మందులు కూడా అందుబాటులో లేవు. ఆస్పత్రి పడకలు నిండుకోవడంతో చాలామంది కారిడార్లు, ఆవరణలోని చెట్ల కింద ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. మరోవైపు ఈ దాడుల్లో మరణించిన వారి సామూహిక ఖననాల కోసం అత్యవసర శ్మశనాలను సిద్ధం చేస్తున్నట్లు గాజా అధికారులు వెల్లడించారు.

## టెల్అవీవ్‌లో 'ఆపరేషన్ అజయ్' విమానానికి సాంకేతిక లోపం

**టెల్అవీవ్:** ఆపరేషన్ అజయ్ కింద న్యూఢిల్లీ నుంచి టెల్‌అవీవ్ వెళ్లిన స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు ఈ విమానాన్ని జోర్డాన్‌కు తరలించారు. హమాస్‌తో యుద్ధం కారణంగా ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ అజయ్' పేరుతో విమానాలను నడుపుతోంది. స్పైస్‌జెట్‌కు చెందిన ఎ-340 విమానం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటోంది.

స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం కారణంగా జోర్డాన్‌కు విమానం తరలించడంపై విమానాయాన సంస్థ తక్షణం ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే ఎ-340 విమానం టెల్‌అవీవ్ వెళ్లినట్లు మాత్రం తెలిపింది. కాగా, ఆపరేషన్ అజయ్ పేరుతో కేంద్రం ఇంత వరకూ నాలుగు విమానాల్లో ఇజ్రాయెల్ నుంచి భారతీయులను న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. 274 మంది ప్రయాణికులతో ప్రత్యేక విమానం ఆదివారం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరు కుంది. కల్లోలిత ప్రాంతాల్లో చిక్కుకున్న సుమారు 18000 మందిభారతీయుల్లో స్వదేశానికి రావాలని కోరుకుంటున్నవారిని వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఈనెల12న ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది.



## 'మా చేతులు ట్రిగ్గర్‌పైనే': ఇజ్రాయెల్‌కు ఇరాన్ మరో హెచ్చరిక


**బీరుట్, అక్టోబరు 16:** హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న భీకర దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. పాలస్తీనియన్లపై దురాక్రమణను తక్షణమే ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌పై కఠిన చర్యలు చేపట్టేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమిరబ్దొల్లాహియాన్ చెప్పినట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. "గాజాలో ఇజ్రాయెల్ దురాక్రమణ ఆపకపోతే, ఈ ప్రాంతంలోని అన్ని దేశాల చేతులు ట్రిగ్గర్‌పైనే ఉన్నాయి' అని హొస్సేన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హమాస్ దాడుల నాటి నుంచి ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటిస్తున్న అమెరికాకు కూడా ఇరాన్ దుయ్యబట్టింది. "ఇలాంటి పరిస్థితులు నియంత్రిస్తామని, ఘర్షణలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా చూస్తామని ఎవరూ హామీ ఇవ్వలేరు. యుద్ధాన్ని ఆపాలని, సంక్షోభాన్ని అరికట్టాలనే ఆసక్తి ఉన్నవారు, గాజాలో పౌరులపై జరుగుతున్న అనాగరిక దాడులను అడ్డుకోవాలి' అని అమెరికాను ఉద్దేశిస్తూ హొస్సేన్ పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ హస్తం ఉండొచ్చని తొలుత అనుమానాలు వ్యక్తమైన విషయం విదితమే. అయితే ఆ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఈ క్రమంలోనే ఇటీవల అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ మాట్లాడుతూ, ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ నేరుగా జోక్యం చేసుకునే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే హొస్సేన్ తాజాగా అగ్రరాజ్యాన్ని లక్ష్యం గా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గతవారం కూడా ఇరాన్ ఇటువంటి హెచ్చరి కలే చేసిన విషయం విదితమే. ఈ యుద్ధంలో హిజ్బుల్లా చేరితే, ఇది మధ్య ప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించవచ్చని, తద్వారా ఇజ్రాయెల్ భారీఉపద్రవాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. లెబనాన్‌లోని హిజ్బుల్లా సంస్థకు ఇరాన్ అండదండలున్న విషయం విదితమే.

## బందీలను తక్షణమే విడిచిపెట్టండి: హమాస్‌ను కోరిన ఐరాస చీఫ్



**జెరూసలెం, అక్టోబరు 16:** హమాస్ ఆధీనంలోని బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాలని ఐక్యరాజ్య సమితి (ఐరాస) చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజా వాసుల కోసం సాయాన్ని తరలించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుటెరస్ ఒక ప్రకటన విడుదల చేశారు." ఈ నాయకీయ పరిణామాల మధ్య నేను రెండు మానవీయత విజ్ఞప్తులు చేయాలనుకుంటున్నా. హమాస్ బేషరతుగా బందీలను విడుదల చేయాలి. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజాలోని ప్రజలు, కార్మికుల కోసం ఎటువంటి ఆవరోధాలు లేకుండా మానవతా సాయం చేరేట్లు చూడాలి. ఈ రెండు చాలా ముఖ్యమైనవి. వీటిని బేరసారాల్లో ఆయుధాలుగా వాడకుండా ఉండడం సరైన పని' అని గుటెరస్ పేర్కొన్నారు. గాజాలో నీరు, విద్యుత్తు, నిత్యావసరాల నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహారం, నీరు, ఆహారేతర వస్తువులు, ఔషధాల నిల్వలు ఈజిప్ట్, జోర్డాన్, వెస్ట్‌బ్యాంక్, ఇజ్రాయెల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని కొన్ని గంటల్లోనే గాజాలోకి తరలించవచ్చని పేర్కొన్నారు. వీటిని గాజాలో నిస్వార్థంగా పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి సిబ్బందికి, ఎన్‌జివోలకు అందిస్తే, వారు గాజా మొత్తానికి అందుబాటులోకి తీసుకువస్తారన్నారు. ఇందుకోసం సరఫరాలకు ఆటంకం లేకుండా చూడడం కీలకమని గుటెరస్ తెలిపారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) ఆందోళన వ్యక్తం చేసింది. డబ్ల్యూహెచ్ఒ డైరెక్టర్ టెడ్రోస్ అథనామ్ మాట్లాడుతూ," హమాస్ దాడులు అతి క్రూరమైనవి. ప్రతి ఒక్కరూ ఈ దాడుల్ని ఖండించాల్సిందే. బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ప్రజల్ని హమాస్ వెంటనే విడిచిపెట్టాలి' అని కోరారు. అలాగే ఇజ్రాయెల్ దాడుల వల్లఅమాయక పాలస్తీనా ప్రజలు, చిన్నారులు మూల్యం చెల్లించుకోవల్సి వస్తోందని, లక్షల మంది ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాలస్తీనా వాసులకు వారెందుకు ఆశ్రయం ఇవ్వడంలేదు : నిక్కిహేలీ



**వాషింగ్టన్, అక్టోబరు16:** అరబ్ దేశాల తీరును అమెరికా రిపబ్లికన్ పార్టీ నేత హేలీ తప్పు పట్టారు. ఆ దేశాలు పాలస్తీనా శరణార్థులకు ఎందుకు ఆశ్రమయం ఇవ్వడం లేదని నిలదీశారు. ఆమెరికాలోని రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న నిక్కీ హేలీ గాజా శరణార్థుల విషయంలో అరబ్ దేవాల వైఖరిని తప్పు పట్టారు. గాజలో సంక్షోభంలో చిక్కుకొన్న పౌరులకు ఆశ్రయం ఇచ్చేందుకు అరబ్ దేశాలు ద్వారాలు ఎందుకు తెరవడం లేదని నిలదీశారు. మరోవైపు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను ఇరాన్‌తో న్యూక్లియర్ డీల్ విషంలో తప్పు పట్టారు. ఇరాన్ శక్తి పుంజుకొని హమాస్, హెజ్బుల్లా గ్రూపులను బలోపేతం చేసిందన్నారు. ఆమె సీఎస్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు." అమాయక పాలస్తీనా వాసులు ఇటువంటి పరిస్థితులను కోరుకోరు. మనం వారి విషంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మరోవైపు అరబ్ దేశాలు ఎక్కడున్నాయి. కతర్, లెబనాన్, జోర్డాన్, ఈజిప్ట్ ఎక్కడ? మనదేశం (ఆమెరికా) నుంచి ఈజిప్ట్‌కు ఏటా బిలియన్‌డాలర్లు ఇస్తామని మీకు తెలుసా? ఇప్పుడు వారు పాలస్తీనా వాసుల కోసం ఎందుకు గేట్లు తెరవడం లేదు అని నిక్కీ హేలీ ప్రశ్నించారు. నేరుగా చెప్పాలంటే శరణార్థుల చాటున హమాస్ బలగాలు వారి దేశాల్లో ప్రవేశిస్తాయనే భయంతోనే ఆశ్రయం ఇవ్వడం లేదని నిందించారు. అలాంటి దేశాలు ఇజ్రాయెల్‌ను మాత్రం నిందిస్తాయని అన్నారు. వాస్తవానికి ఈ దేశాలకు హమాస్‌ను ఆపే శక్తి ఉందని హేలీ అభిప్రాయపడ్డారు. అమాయక ప్రజలను వదిలేయాలని వారు ఆ సంస్థకు చెప్పొచ్చారు. మరోవైపు జోబైడెన్ ఇరాన్‌తో డీల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నిక్కీ హేలీ తప్పు పట్టారు. గతంలో ఒబామా కూడా ఇదే చేశారన్నారు. అదే సమయంలో ఇరాన్ మాత్రం హమాస్‌కు సాయం చేస్తోందని పేర్కొన్నారు. గాజా శరణార్థుల కోసం రఫా వద్ద ఈజిప్ట్ సరిహద్దులు తెరవకపోవడం ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసి ఇటీవల స్పందించారు. గాజాపట్టాలోని ప్రజలకు సాయం అందించేందుకు కృషి చేస్తాం. వారికి అవసరమైన వైద్య, మానవతాసాయం అందించేందుకు పనిచేస్తాం. కానీ వారికి సాయం చేయడంలో ఈజిప్ట్ సామర్థ్యానికి పరిమితి ఉంది. కానీ, అదేసమయంలో మనం భారీ మూల్యంచెల్లించకుండా శాంతి,భద్రతను సాధించేందకు యత్నించాలి పేర్కొన్నారు.ప్రస్తుతం ఈజిప్ట్‌లో సూడాన్, సిరియా యెమెన్, లిబియా నుంచి వచ్చిన 90లక్షల మంది శరణార్థులు ఉన్నారు

# హమాస్ అగ్రనేత యాహ్యా సిన్‌వార్‌పైనే ఇజ్రాయెల్ గురి

## అతడిని మట్టుబెట్టేందుకు నలువైపుల నుంచి యత్నం

**జెరూసలెం, అక్టోబరు16:** హమాస్ హెడ్‌పై ఇజ్రాయెల్ గురిపెట్టింది. అతడే తమకు ప్రత్యక్ష శత్రువని ప్రకటించారు. మా లక్ష్యాల జాబితాలో అతడు బృందం మొత్తం ఉందని ఐడీఎఫ్ ప్రతినిధి ప్రకటించారు. ఇంతకీ ఎవరా వ్యక్తి? గాజాలో హమాస్ అగ్రనేతపై ఐడీఎఫ్(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) గురి పెట్టింది. ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ దాడుల్లో అతడు కీలక పాత్ర పోషించినట్లు అనుమానిస్తున్నారు. అతడు తమ దేశానికే కాదు..ప్రపంచ మొత్తానికి శత్రువు అంటూ ఐడీఎఫ్ ట్విటర్ హ్యాండిల్‌లో పోస్టు చేసింది. అతడే యాహ్యా సిన్‌వార్..! అతడు, అతడి అనుచరులు తమ లక్ష్యాల్లో ఉన్నారని ఇజ్రాయెల్ రక్షణ దళాల ప్రతినిధి వెల్లడించారు. యాహ్యా అసలు పేరు యహ్యా ఇబ్రహీం హస్సన్ సిన్‌వార్. అతడు 1962లో గాజాలోని ఖాన్ యూనిస్‌లోని శరణార్థి శిబిరంలో పుట్టారు. అతడి పూర్వీకులు 1948 వరకు నేటి దక్షిణ ఇజ్రాయెల్‌లోని అష్కెలోన్‌లో ఉండేవారు. అప్పట్లో ఈ ప్రదేశం ఈజిప్ట్ ఆధీనంలో ఉండేది. ఆ తర్వాత సిన్‌వార్ కుటుంబం గాజాకు తరలి వెళ్లింది. అతడు గాజా విశ్వవిద్యాలయం నుంచి అరబిక్ స్టడీస్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. సిన్‌వార్ రెండు దశాబ్దాల పాటు జైల్లో గడిపాడు. 1982లో విధ్వంసక చర్యలకు పాల్పడుతున్న నేరంపై తొలిసారి అరెస్టయ్యాడు.1985లో జైలు నుంచి విడుదలై. మరొకరితో కలిసి మజ్ద్ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేశాడు. అప్పుడే కొత్తగా ఏర్పడ్డ హమాస్‌లో ఇది కీలక విభాగంగా మారింది. పాలస్తీనా ఉద్యమంలో ఉంటూ ఇజ్రాయెల్‌తో సంబంధాలు పెట్టుకొన్న వారిని హత్య చేసినట్లు మజ్ద్ విభాగం అభియోగాలు ఎదుర్కొంది. ఈ క్రమంలోనే సిన్‌వార్ 1988లో అరెస్ట్ కాగా.. 1989లో ఇతడికి జీవిత ఖైదు విధించారు. ఆ తర్వాత పలుమార్లు జైలు నుంచి తప్పించుకోవడానికి యత్నించి దొరికిపోయాడు. 2008లో ఇతడి మెదడులో కణితి రావడంతో శస్త్రచికిత్స చేశారు. 2011లో ఇతడి జీవితంలో కీలక పరిణామం చోటు చేసుకొంది. 2006లో హమాస్ అపహరించిన గిలియద్ షలిట్ అనే సైనికుడి కోసం 2011లో ఇజ్రాయెల్ మొత్తం 1026 మందిని విడుదల



చేసింది. విడుదలైన తర్వాత అతడు హమాస్‌లో వేగంగా అగ్రస్థానానికి చేరుకొన్నాడు. ముఖ్యంగా మిలిటరీ వింగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 2015లో సిన్‌వార్‌ను అమెరికా విదేశాంగశాఖ ఉగ్రవాదిగా ప్రటించింది. హమాస్‌లోని అల్‌కస్సామ్ బ్రిగేడ్ల ఏర్పాటుకు ముందున్న సంస్థను ఇతడే ఏర్పాటు చేసినట్లు అమెరికా వెల్లడించింది. ప్రస్తుతం హమాష్ అధిపతిగా ఎన్నికయ్యాడు.హమాస్‌లో సంస్థ పొలిటక్ బ్యూరోకు ఇస్మాయిల్ హనియా అధ్యక్షుడు. అతడు స్వచ్ఛందంగా ప్రవాసంలో ఉంటున్నాడు. దీంతో గాజాపట్టీలో అప్రకటిత పాలకుడు సిన్‌ఆవరే. అతడు ఇజ్రాయెల్ రాజీని అంగీకరించడని..దాడులకే మొగ్గు చూపుతాడని పేరుంది. హమాస్‌లోని అన్ని ర్యాంకు సంస్థకు పూర్తి విదేయతతో ఉండాలని బలంగా కోరుకుంటాడు. ఈ క్రమంలో కిందిస్థాయి ఆపరేటీవ్‌లపై నిఘా పెడుతుంటాడు. ఇందులో భాగంగానే అతడు హమాస్ కమాండర్ మమమ్మద్ ఇషిత్విని హత్య చేయించాడు. అతడు నైతికంగా నేరానికి పాల్పడ్డాడని ఆరోపించాడు. ఇషిత్వి స్వలింగ సంపర్కం నెరిపై అలవాటు కారణంగా అతడిని చంపించినట్లు తెలుస్తోంది. ఈ బలహీనతతో అతడిని ఎవరైనా తమ స్వప్రయోజనాలకు వాడుకొంటారనే భయంతోనే ఈ హత్య చేయించాడు.ఇజ్రాయెల్‌పై దాడుల్లో సిన్‌వార్ కీలకపానరత పోషించనట్లు ఐడీఎఫ్ ఆరోపిస్తోంది. శనివారం ఐడీఎఫ్ ప్రతినిది లెఫ్టినెంట్ కర్నల్ రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ" సిన్‌వార్ రాక్షసుడు. ఈదాడుల మాస్టర్ మైండ్ అతడ్డే అని వెల్లడించారు సిన్‌వార్‌ను ఇజ్రాయిల్‌ను ఏమాత్రం సహించదని చెప్పారు. సిన్‌వార్‌తో సహా అతడి బృందం మొత్తం మా లక్ష్యాల జాబితాలో ఉందన్నారు.

## మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి పొత్తు విఫలం

**భోపాల్, అక్టోబరు 16:** వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఇండియా కూటమి త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే అసెంబ్లీక ఎన్నికల్లో మాత్రం ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల విషయంలో ఇరు పార్టీల మధ్య సాగిన చర్చలు విఫలం కావడంతో పరస్పరం అభ్యర్థుల్ని పోటీకి దింపుకుంటున్నాయి. దీంతో ఈ అవకాశాన్ని వాడుకుని పైచేయి సాధించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీల మధ్య పొత్తుపై ఇప్పటి వరకూ ఉన్న ఆశలుకాస్తా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనతో ఆవిరయ్యాయి. మధ్యప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో ఎస్పీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన ఏడు స్థానాల్లో నాలుగుస్థానాలకు పేర్లు ఉన్నాయి. దీంతో ఎస్పీస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఇండియా కూటమిలో చిచ్చుకు కారణమవుతోంది. అఖిలేష్ యాదవ్ నేతృత్వం లోని ఎస్పీ తన ఇండియా కూటమి భాగస్వామికి తీవ్ర హెచ్చరికలు పంపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా మరో తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించింది.కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన నాలుగు స్థానాల్లో చిత్రాంగి,మెహగావ్, భండర్, రాజ్‌నగర్ ఉన్నాయి.

## మణిపూర్ భగ్గుమంటున్నా ఇజ్రాయెల్ వార్‌పైనే మోడీకి ఆసక్తి:రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు16:** ఓ వైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీమాత్రం ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. ఓవైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఇజ్రా యెల్ హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మిజో రాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండను విస్మరించి ఇజ్రాయెల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఆసక్తి చూపుతుండటం తనకు విస్మయం కలిగిస్తోందని అన్నారు.ఈ ఏడాది జూన్‌లో తాను మణిపూర్ సందర్శించినప్పుడు అక్కడ చూసిన విషయాలను నమ్మలేకపోయానని చెప్పారు. మణిపూర్‌ను బీజేపీ నాశనం చేసిందని,ఇప్పుడది ఓరాష్ట్రంలా కాదని, రెండురాష్ట్రాల మైతీ,కకి వర్గాల మధ్య ఘర్షణలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు.ఇంత జరిగినా మణిపూర్‌ను సందర్శించడం ముఖ్యమనే విషయాన్ని ప్రధాని గుర్తించలేదని అన్నారు.

## మహిళా బిల్లు తక్షణం అమలు చేయాలి: సుప్రీంలో పిటిషన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. వచ్చే యేడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందే వీటిని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఇటీవల అది చట్టరూపం దాల్చిన విషయం విదితమే. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా బిల్లునే నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ నెలలో పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలిపాయి. జనగణన, డీలిమిటేషన్ తర్వాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలిపారు. ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండడంపై కాంగ్రెస్ నేత డాక్టర్ జయఠాకూర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.చట్టంఅమలుకు ఉన్నఅడ్డంకులను చెలనవిగా ప్రకటించి తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. పార్లమెంట్‌లో ఇటీవల ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు.

## లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ పేరును.. చేర్చేయోచనలో సిబిఐ, ఇడి

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) పేరును చేర్చడం దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. నిందుతుల జాబితాలో ఆప్ పేరును చేర్చే యోచనలో ఉన్నట్లు సీబీఐ, ఈడీ దర్యాప్తుసంస్థలు సోమవారం తాజాగా సుప్రీంకు తెలిపాయి. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆదనపు సొసిసిటర్ జనరల్‌ఎస్.వి.రాజు కోర్టుకు ఈ విషయాన్ని వెల్లడించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని కొన్ని సెక్షన్లు, నిబంధనల ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చాలని దర్యాప్తు సంస్థలు యోచిస్తున్నట్లు ఏఎస్‌జీ రాజు తెలిపారు. ఈవాదనలు విన్న సుప్రీం ద్విసభ్యధర్మాసనం ఈ కేసులో ఆప్(ఎఎపి) పై వేరే అభియోగాలు ఏమైనా మోపుతారా? అని ప్రశ్నించింది. దీనిపై మంగళవారం నాటికి స్పష్టతనివ్వాలని సూచించింది. అనంతరం బెయిల్ పిటిషన్లపై తదుపరి విచారణను రేపటికి వాయిదావేసింది.

నిఠారీ వరుస హత్యల కేసు..

## మరణశిక్ష పడిన ఆ ఇద్దరూ నిర్దోషులే!



**ప్రయాగ్‌రాజ్, అక్టోబరు 16:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసులో ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘటనకు సంబంధించిన పలు కేసుల్లో దోషులుగా తేలి మరణశిక్ష ఎదుర్కొంటున్న సురేందర్ కోలీ, మొనిందర్ సింగ్ పంధేర్‌ను నిర్దోషులుగా పరిగణిస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్షను రద్దు చేసింది. నోయిడాలోని నిఠారీ గ్రామంలో 2005నుంచి 2006 మధ్య ఈ వరుస హత్యలు చోటు చేసుకున్నాయి. 2006 డిసెంబరులో స్థానిక వ్యాపారవేత్త మొనిందర్ సింగ్ పంధేర్ ఇంటి సమీపంలోని ఓ మురికి కాలువలో కొన్ని మానవ అవశేషాలు కనిపించాయి. ఆ శరీరభాగాలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా ఈ వరుస హత్యలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తులో పంధేర్ ఇంటి వెనక పెరట్లో అనేక మంది చిన్నారులు, యువతుల అస్థిపంజరాలు బయటపడ్డాయి. ఇవన్నీ ఆ ప్రాంతంలో అదృశ్యమైన వారివిగా గుర్తించారు. అనంతరం ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టగా, ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పంధేర్ ఇంట్లో పనిచేసే సురేందర్ కోలీ చిన్నారులను స్వీట్లు, చాక్లెట్లు ఆశ చూపి ఇంటికి ఆహ్వానించేవాడని దర్యాప్తులో తేలింది. అనంతరం వారిని హత్య చేసి, మృత దేహాలపై లైంగిక దాడి చేశారని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఆ తర్వాత శరీర భాగాలను ఇంటి వెనక భాగంలో విసిరేశాడని సిబిఐ ఆరోపించింది. వీరు నరమాంసభక్షకులనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో పంధేర్, సురేందర్ కోలీపై మొత్తం 19 కేసులు నమోదు చేశారు. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా వీటిలో మూడింటిని మూసివేశారు. మిగిలిన కేసుల్లో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, 12 కేసుల్లో సురేందర్ కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంధేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా బయటపడగా, రెండు కేసుల్లో దోషిగా తేలి మరణశిక్ష పడింది. అయితే ఈ మరణశిక్షలను సవాల్ చేస్తూ వీరిద్దరూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సోమవారం తీర్పును వెలువరించింది. వీరిద్దరికి వ్యతిరేకంగా ప్రత్యక్ష సాక్ష్యాలు, సరైన ఆధారాలు లేని కారణంగా ఈ కేసుల్లో వీరిని నిర్దోషులుగా ప్రకటించింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్షను రద్దుచేసింది. కాగా ఈ నిఠారీ హత్యలకు సంబంధించి మరో కేసులో సురేందర్ కోలీ మరణశిక్షను గతంలో అలహాబాద్ హైకోర్టుసమర్థించింది. ఇంకో కేసులో అతడి ఉరిశిక్షను జీవిత ఖైదుకు తగ్గించారు.

## ఫోన్‌కాల్ రికార్డింగ్ గోప్యత హక్కు ఉల్లంఘన: చత్తీస్‌గఢ్ హైకోర్టు

### విడాకుల కేసులో ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

**బిలాస్‌పూర్, అక్టోబరు 16:** అవతలి వ్యక్తికి తెలియకుండా ఫోన్‌కాల్‌ను రికార్డు చేయడాన్ని రాజ్యాంగంలోని అధికరణం 21 కింద గోప్యత హక్కు ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని చత్తీస్‌గఢ్ హైకోర్టు స్పష్టం చేసింది. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న నిర్వహణ ఖర్చుల కేసుకు సంబంధించిన తన భర్త (44) పిటిషన్‌ను అనుమతిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ మహిళ (38) హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా భార్య అనుమతి లేకుండా భర్త ఆమె ఫోను సంభాషణలను రికార్డు చేసిన విషయం ఉన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. చత్తీస్‌గఢ్‌లోని మహాసముంద్ జిల్లాకు చెందిన ఈ కేసులో తన భర్త నుంచి నిర్వహణ ఖర్చులు ఇప్పించాల్సిందిగా సదరు మహిళ తొలుత ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫోనులో తాను రికార్డు చేసిన ఆమె సంభాషణల ఆధారంగా తన భార్యను మరోసారి విచారించాలని భర్త ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ వేశారు. ఆమెకు ఇతరులతోనూ సంబంధాలు ఉన్నాయన్న విషయం ఫోను రికార్డింగ్ ద్వారా రుజువైతే, విడాకుల తర్వాత తాను మెయింటెనెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నది అతడి ఉద్దేశం. భర్త వినతిని స్వీకరించిన కుటుంబ న్యాయస్థానం తీరును భార్య హైకోర్టులో సవాల్ చేశారు. మహిళ గోప్యత హక్కును భంగపరిచేలా ఫోన్ రికార్డింగును ఆధారంగా భర్త పిటిషన్‌ను అనుమతించడం ద్వారా ఫ్యామిలీ కోర్టు చట్టపరమైన తప్పిదం చేసిందని హైకోర్టులో బాధితురాలి న్యాయవాది వైభవ్ ఎ. గోవర్ధన్ వాదించారు. తన వాదనకు మద్దతుగా గతంలో సుప్రీంకోర్టు, మధ్యప్రదేశ్ హైకోర్టులు ఇచ్చిన కొన్ని తీర్పులను ఆయన ఉదహరించారు. వాదనల తర్వాత కుటుంబ కోర్టు ఉత్తర్వులను కొట్టివేస్తున్నట్లు చత్తీస్‌గఢ్ హైకోర్టు జడ్జి జస్టిస్ రాకేశ్ మోహన్ పాండే ప్రకటించారు. ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త దరఖాస్తును కుటుంబ న్యాయస్థానం అనుమతించడం చట్టపరమైన తప్పిదమే అని పేర్కొన్నారు.

## అఫ్గానిస్థాన్‌లో మళ్లీ భూకంపం



**కాబూల్, అక్టోబరు16:** అఫ్గానిస్తాన్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఈ నెల 7వ తేదీన శక్తివంతమైన భూకంపం చోటుచేసుకున్న హెరాట్ ప్రావిన్స్‌లోనే ఆదివారం మళ్లీ భూమి కంపంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం హెరాట్ ప్రావిన్స్ రాజధాని హెరాట్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో భూమికి 8 కిలోమీటలర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు.తాజా భూకంప తాకిడికి నలుగురు చనిపోగా మరో 150మందికి పైగా గాయపడినట్లు స్వచ్ఛంద సంస్థలు తెలిపాయి. బలోచ్ ప్రాంతానికి రబట్ సాంగి జిల్లాలోని కొన్ని గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవాల్సి ఉండగా, మృతల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7న భూకంపం సంభవించిన హెరాట్ ప్రావిన్స్‌లో గ్రామాలకు గ్రామాలే తుడిచి పెట్టుకుపోయాయి. మొత్తం 2 వేలమందికి పైగా చనిపోగా మృతుల్లో 90శాతం వరకు మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

## 26 యేళ్లకే విషాదం: బ్యూటీ క్వీన్ , మిస్ వరల్డ్ కంటెస్టెంట్ కన్నుమూత




**ఉరుగ్వే, అక్టోబరు16:** మాజీ మిస్ వరెల్ట్ కంటెస్టెంట్, అడ్వర్టైజింగ్ మోడల్ షెరికా డి ఆర్మాస్(26) కన్నుమూశారు. గత కొంతకాలంగా గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న అక్టోబర్ 13న తుది శ్వాస విడిచారని సోదరుడు మేక్ డి ఆర్మాస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. షెరికా అకాల మరణం సొంత దేశం ఉరుగ్వేతోపాటు, ప్రపంచవ్యాప్తంగా ద్రిగ్భాంతి వ్యక్తమైంది. 2015లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో ఉరేగ్వేకు ప్రాతినిధ్యం వహించారు. షేరికా, కీమోథె రఫీ,రేడియోథెరఫీ చికిత్సలతో దాదాపు రెండేళ్లపాటు ఈ మహమ్మారిపై పోరా టం చేశారు. అర్మాస్ మరణంపై స్నేహితులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఒక స్నేహితురాలిగా మీ అప్యాయత, మీ ఆనందం ఎప్పటికీ మర్చిపోలేనివంటూ మిస్ ఉరుగ్వే 2021లోలాడి లాస్ శాంటోస్ అర్మాస్‌కు నివాళులు అర్పిం చారు.2015 చైనాలో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో మిస్ వరల్డ్ పోటీలో షెరికా డి ఆర్మాస్ 30లో టాప్ స్థానం దక్కించుకోలేకపోయినప్పటికి, ఆరుగురు 18 ఏళ్ల పోటీదారుల్లో ఒకరిగా నిలిచింది. బ్యూటీ మోడల్ అయినా, అడ్వర్టైజింగ్ మోడల్ అయినా, క్యాట్‌వాక్ మోడల్ అయినా తాను ఎప్పుడూ మోడల్‌గా ఉండాలని కోరుకుంటున్నానని అర్మాసస్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అంతే కాదు తనకు ఫ్యాషన్‌కి సంబంధించిన ప్రతిదీ ఇష్టమన, అందాల పోటీలో, మిస్ యూని వర్స్‌లో పాల్గొనడం అమ్మాయికల, అనేక సవాళ్లతో నిండిన ఈ అనుభవం తనకు దక్కడంపై సంతోషం వ్యక్తం చేసింది కూడా.షెడీ అర్మా అర్మాస్ స్టూడియో పేరుతో హెయిర్, వ్యక్తగత సంరక్షణకు సంబంధించిన ఉత్పత్తుల వ్యాపారాన్ని కూడా మొదలు పెట్టింది. అంతేకాదు. కేన్సర్‌తో బాధ పడుతున్న పిల్లల చికిత్స చేసే పేరెజ్ స్క్రిమినీ ఫౌండేషన్ కోసం కొంత సమయాన్ని వెచ్చించినట్టు తెలుస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, గర్భాశయ కేన్సర్ అనేది మహిళలకు వచ్చే కేన్సర్లలో నాలుగవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మారిపోయింది.

# దుర్గమ్మ దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు : ఇఒ

### మొదటి రోజు ఆదాయం రు.41లక్షలు

### సంతృప్తికరంగా దర్శనం కలిగేలా ఏర్పాట్లు

### చిన్నపాటి లోపాలను సమీక్షించి చర్యలు తీసుకున్నామన్న చైర్మన్



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ, చైర్మన్ లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఈ ఏడాది బెజవాడ దుర్గమ్మను దర్శించుకోవానికి దసరా ఉత్సవాల్లో రెండవరోజు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొదటి రోజున దుర్గమ్మను 95వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు. ఈ సందర్భంగా వివిధ సేవలు, లడ్డు ప్రసాదాల విక్రయాలు తదితరాల ద్వారా రు.41లక్షల 60వేల 675ల ఆదాయం లభించిందన్నారు. అలాగే సోమవారం శ్రీ గాయత్రి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మను దర్శించుకోవానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. సోమవారం సాయంత్రం 5గంటల వరకు రు.500లు, రు.1400 టికెట్లద్వారా రు.7లక్షలు, రు.300 టికెట్లు, రు.950 టికెట్ల ద్వారా రు.2,85,00, అలాగే వంద రూపాయల టికెట్లు ద్వారా రు.2లక్షలఆదాయం,వరోక్ష ప్రత్యేకకుంకుమార్చన ద్వారా రు.33వేలు, వెరసి రు.20,20, 223ల ఆదాయం లభించిందన్నారు.

**అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లు: చైర్మన్ కర్నాటి రాంబాబు:** ఈ ఏడాది దసరాఉత్సవాలకు అధికసంఖ్యలో భక్తులకు వచ్చే అవకాశముందని ముందుగా తాము ఊహించి ఆ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఈ రెండు రోజుల్లో జరిగిన ఏర్పాట్లు సమీక్షించుకుని ఎక్కడైనా లోపాలుంటే వాటిని సరిదిద్దేలా అధికారులకు,సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. అలాగే తొలి రోజు ఆదివారం కావడంతో దుర్గమ్మను దర్శించుకోవానికి వచ్చిన భక్తులందరికి సంతృప్తికరంగా దర్శన ఏర్పాట్లు చేశామన్నారు.

# సాగర్ జలాలు అందక ఎండిపోతున్న పంటలు

### 25 వేల ఎకరాల్లో ఎండిపోతున్న పైర్లు

### టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్



సాగునీరు లేక ఎండిపోతున్న మిరప తోటలను రైతులతో కలిసి పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఎన్ఎస్పి కాల్వలకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామంలో సోమవారం పర్యటించిన రాజగోపాల్ సాగునీరులేక ఎండిపోతున్న మిరప తోటలను పరిశీలించి రైతుల గోడు ఆలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేకపోవటం వలన, సాగర్ జలాలు అందకపోవటం వల్ల పంటలు ఎండిపోయి రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. తెలంగాణా వరకు వచ్చిన సాగర్ జలాలను ఆంధ్రాలోని జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలకు అందించేలా ప్రభుత్వం శ్రద్ధ వహించాలన్నారు. ఎకరా మిర్చి సాగుకు దాదాపు లక్ష రూపాయలు వ్యయం అవుతుందని, సరైన తరుణంలో సాగునీరు రాక రైతులు నష్టపోతున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సాగర్ జలాలను తమ వాటాను తెలంగాణా నుండి తీసుకురాలేని పరిస్థితుల్లో స్థానిక ఎంఎల్ఏ ఉన్నారని విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని పోలంపల్లి ఆనకట్ట మరమ్మతులను రెండు నెలలైనా పూర్తిచెయ్యలేక పోయారని విమర్శించారు. సాగర్ జలాలను నమ్ముకుని నియోజకవర్గ పరిధిలో దాదాపు 25 వేల ఎకరాల్లో మిర్చి తోటలను సాగుచేశారని, రైతులు నేడు దిక్కుతోచని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతునన్నారు. తక్షణమే సాగునీరు అందించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య, నూతలపాటి కృష్ణ, గజ్జి కృష్ణమూర్తి, నల్లపునేని కొండ, నల్లపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**బాబుతో నేను సైతం:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ను నిరసిస్తూ సోమవారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో బాబుతో నేను సైతం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేయటమే చంద్రబాబు చేసిన నేరమా, వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకుని రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబును అంత పాపం చేశారా అంటూ ప్రభుత్వాన్ని తూలనాడారు. అభివృద్ధి చేసిన మనిషి జైలులో ఉంటే నేరస్తులంతా రోడ్లపై స్వేచ్ఛగా సంచరిస్తున్నారని ఆరోపించారు. రాబోవు కాలంలో వైఎస్ఆర్సిపికి ప్రజలు సమాధి కట్టడం తధ్యమన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు రావూరి విశ్వనాథం, కారుపాటి దేవిడ్, ముత్తినేని అశోక్, రావూరి శ్రీనివాసరావు, మల్లెబోయిన జ్వాల, దోగుపర్తి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. కాగా అన్నక్యాంటీన్లో 469వ రోజు సోమవారం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

# సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనమే లక్ష్యం : కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

### ప్రొటోకాల్ ప్రకారమే విఐపి దర్శనాలు

### సిఫార్సులకు తావులేదని వెల్లడి



దుర్గమ్మ ఆలయంలో ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాల్లో బెజవాడ దుర్గమ్మను దర్శించుకోవానికి వచ్చే సామాన్య భక్తులు పెద్దపీట వేసి వారికి సంతృప్తికరంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు వెల్లడించారు. సోమవారం ఆయన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను నగర సిపి క్రాంతిరాణా టాటా ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఈయన ఆలయ ప్రాంగణమంతా కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అందే సౌకర్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య భక్తజనానికి సులభతరంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నామని, దీనికోసం ప్రొటోకాల్ ప్రకారమే విఐపి దర్శనాలకు అనుమతిస్తున్నామన్నారు. సిఫార్సులకు ఎటువంటి అవకాశం కల్పించడం లేదని వెల్లడించారు. భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణి చేసే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ డా పి సంపత్ కుమార్, సబ్కలెక్టర్ అధితి సింగ్, నగర సిపి క్రాంతిరాణా టాటా, డిసిపి విశాల్గున్ని, ఆలయ ఇఒ, చైర్మన్లు పాల్గొన్నారు.

# చంద్రబాబుది అవినీతి పాలన.. జగన్‌ది సంక్షేమ పాలన

### అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబునాయుడు పాలన అవినీతి మయం అయితే.. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలన అభివృద్ధి, సంక్షేమ పాలన అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అవినీతి చేశాడు కాబట్టే ఆధారాలతో జైలుకు వెళ్లాడని, చట్టం దృష్టిలో అందరూ సమానులేనని చట్టానికి చంద్రబాబునాయుడు ఏమన్నా అతీతుడా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల్లో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందేలా చూడాలని అక్కడ్ను సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం పని చేస్తూ మనసున్న నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవాన్ని అందిస్తున్నారని, కొనియాడారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గుమ్మం వద్దకే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలు చూరగొంటున్నారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల పాలనలో ప్రతి స్కీంలోనూ స్కాంలకు పాల్పడిన వారు చేసిన అవినీతి ఆధారాలతో సహా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు ప్రమేయం స్పష్టం కావడం వల్లే కోర్టు ఆయనకు రిమాండ్ విధించిందన్నారు. తన అవినీతిని కప్పి పుచ్చుకుని చంద్రబాబు అరెస్టుపై రాజకీయ లబ్ది పొందేందుకే టీడీపీ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, విమర్శించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి తన పాలనలో ఏ ఒక్క ప్రజా సంక్షేమ పథకన్ని ప్రజలకు అందించకపోగా స్కాంలకు ఆద్యుడిగా చంద్రబాబునాయుడు నిలిచారని, విమర్శించారు. టీడీపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కొవ్వొత్తులు వెలిగించినా, కంచాలు మోగించినా, చేతులకు సంకెళ్లువేసుకున్నా ప్రజలు ఎవరూ నమ్మేపరిస్థితి లేదని ఎమ్మెల్యే అనంత స్పష్టంచేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్లు నాగవినిత, సాకేచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సురక్ష కేంద్రంలో వైద్యసేవలపై డాక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

# కమనీయం స్వామి అమ్మవార్ల నగర విహారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** భక్తజనం జేజేలందుకుంటూ శ్రీ గంగాభవాని సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు నగర వీధుల్లో సోమవారం అభయ ప్రధానం చేస్తూ విహరించారు. అడుగడుగునా భక్తులు జై దుర్గ, జైజై దుర్గా, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు జయహో అంటూ మంగళ నీరాజనాలు పట్టారు. నగర విహారం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో తిరిగి ఆలయంలోకి తొడ్కొని వెళ్ళి వేదమంత్రాల నడుమ హారతులు, నివే దనలను అర్చక స్వాములు పూర్తిచేశారు. కార్యక్రమంలో ఇఒ రామారావు పాల్గొన్నారు.



భక్తుల నీరాజనాల మధ్య నగర విహారం చేస్తున్న శ్రీ గంగాభవాని సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు

# ఢిల్లీలో నారా లోకేష్‌ను, టిడిపి ఎంపిలను కలిసిన జ్యోతుల నవీన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,కాకినాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** తన తండ్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలియజేస్తూ చంద్రబాబుకు మద్దతును కూడగట్టేందుకు ఢిల్లీలో పర్యటిస్తున్న జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కలిసి ఆయనతో పాటు టిడిపి ఎంపిలు గల్లా జయదేవ్, కనకమెడల రవీంద్రకుమార్ వైసిపి తిరుగుబాటు ఎంపికనుమూరి రఘురామ కృష్ణంరాజులను కలిసి వైసిపి ప్రభు త్వం చేస్తున్న దురాగతాలపై పోరాటం సాధించేందు లోకేష్ ఢీల్లీలో టిడిపి ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన వ్యక్తి అని ఆయన కోసం లోకేష్ ఢీల్లీలో పోరాటం సాగిస్తున్నారని ఆయనకు మద్దతుగా ఢీల్లీ చేరుకోవడం జరిగిందన్నారు. జ్యోతుల నవీన్‌తో పాటు మాజీ లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ బాలయోగి, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ ఉన్నారు.

# కూచిపూడిని విశ్వ విఖ్యాతం చేసిన మహనీయులను మరువలేం: మంత్రి రోజా

### గురువు వెంపటి చిన సత్యం జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

### చిన సత్యం పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా చర్యలు



వెంపటి చిన సత్యం చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న మంత్రులు రోజా,జోగి రమేష్

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** కూచిపూడి నృత్యాన్ని విశ్వవిఖ్యాతం చేసిన మహనీయులను మరువలేమని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జి ఆర్‌కె రోజా కొనియాడారు.పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి నాట్య సాంప్రదాయ పరిరక్షణకి, పునరుద్ధరణకి,ప్రాచుర్యానికి ఎంతో కృషి చేశారన్నారు.ఆయన పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం చేపడుతుందన్నారు, కృష్ణాజిల్లా,మొవ్వ మండలం,కూచిపూడి గ్రామంలోని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ జిల్లా యంత్రాంగం, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్,కూచిపూడి అకాడమి చెన్నై,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం,జయహో భారతీయం సంయుక్త అధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా అక్షర,ఇమాంసి,అన్షికలు టెంపుల్ నృత్యం,కూచిపూడి ఆర్ట్ అకాడమీ అధ్వర్యంలో డాక్టర్ వెంపటి చినసత్యం మనవరాలు కామేశ్వర బృందం చెన్నై వారి అధ్వర్యంలో మహిషాసుర మర్థిని నృత్యం ఎంతో అద్భుతంగా కమనీయంగా ప్రదర్శించారు. అలాగే నాలుగవ ప్రపంచ కూడిపూడి దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వెయ్యి మంది విద్యార్థులు డాక్టర్ వెంపటి చిన సత్యం రూపొందించిన బ్రహ్మాంజలి మహా బృంద నృత్యం ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసింది. తొలుత ఇంఛార్జి మంత్రి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వెంపటి చిన సత్యం జీవిత విశేషాలను తెలిపి చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రక్షాళనం చేసి డాక్టర్ వెంపటి చిన సత్యం వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర స్భృజనాత్మకత సాంస్కృతిక సమితి సిఈవో ఆర్.మల్లిఖార్జునరావు రూపొందించిన డాక్టర్ వెంపటి చిన సత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ మన సంస్కృతి కళలను సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులన్నారు. ఈ వేడుకలతో కూచిపూడి ప్రాంతమంతా అంగరంగ వైభవంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. డాక్టర్ వెంపటి చినసత్యం కూడిపూడి గ్రామంలో పుట్టి ఆ గ్రామానికి పరిమితం కాకుండా కూచిపూడి నృత్యాన్ని ప్రంపంచంలో మారుమోగేలా కృషి చేశారన్నారు.అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతి క సమితి సిఈఓ ఆర్ మల్లిఖార్జునరావు రూపొందించిన డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రానికి వెళ్ళినా ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఏ కార్యక్రమంలో నైనా మొదట తెలుగు నేలను తెలుగు ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా కూచిపూడి నృత్యంతో ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం మఱనించి 13 సంవత్సరాలయినప్పటికి వారి శిష్యులు ప్రదర్శించే హావభావాలు,నృత్యంలో సజీవమై కనిపిస్తుందన్నారు. సనిమా పరిశ్రమలో కూడ వైజయంతి మాల,హేమమాలిని, జయలలిత,ప్రభ,చంద్రకళ,మంజుభార్గవి వంటి ఎందరో నటీమణులు వారి వద్ద శిష్యరికం చేశారన్నారు.జిల్లా కలెక్టర్ పి.రాజుబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి ఏదో ఒక కళారూపం ముఖ్యంగా చెప్పుకుంటున్నామని,ఆ ప్రకారం రాష్ట్రానికి కూచిపూడి నృత్యం, ఒరిస్సాకు ఒడిస్సి, ఉత్తర ప్రదేశ్‌కు కథకళి, కేరళకు మోహిని అట్టం వంటి కళారూపాలు ఎంతగానో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. పామర్రు శాసనసభ్యులు ఖైలే అనిల్ మాట్లాడుతూ తాను ప్రానిధ్యం వహించే నియోజక వర్గం పరిధిలో మహానుభావులు డాక్టర్ వెంపటి చిన సత్యం జన్మించిన కూచిపూడి గ్రామం ఉండటం వారి ద్వారా కూచిపూడి నృత్యం పంపంచానికి పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రాష్ట్రంలో రెండు కళాశాలలున్నాయని తెలుగు విశ్వ విద్యాలయ ప్రాంగణాన్ని కూచిపూడిలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ నర్తకి కేంద్రం సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజు భార్గవికి డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని మంత్రులు అతిథులు అందచేసి ఘనంగా సత్కరించారు. చినసత్యం జీవిత విశేషాలను తెలియచేసే పుస్తకాన్ని ఈ సందర్భంగా మంత్రులు,అతిథులు ఆవిష్కరించారు. శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం కూచిపూడి ప్రధానాచార్యులు,కేంద్ర సంగీత నృత్య అక ఆడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రిసి సిద్ధేంద్ర యోగి పురస్కారం నాట్యాచార్యులు మాధవ పెద్ది మూర్తికి వెంపటి చినసత్యం జీవిత సాఫల్యం పురస్కారం,వేదాంతం రాధేశ్యాంకు డాక్టర్ పద్మశ్రీ శోభానాయముడు జీవిత సాఫల్య పురస్కారం, పార్వతి రామచంద్రన్ కుమారి లంక అన్నపూర్ణ జీవిత సాఫల్య పురస్కారం,పటాన్ మొహిద్దీన్ ఖాన్‌కు వెంపటి వెంకట్ సేవా పురస్కారాలను మంత్రులు అతిథులు అందచేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి,రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్‌పర్సన్ వంగపండు ఉష,అధికార భాషా సంఘ సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్ మల్లిఖార్జునరావు,డిఆర్‌ఓ పి.వెంకటరమణ, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్,డిర్డిఎడి డ్వామా పిడీలు పిఎస్ఆర్ ప్రసాద్,సూర్యనారాయణ,విద్యుత్ అధికారి భాస్కరరావు, తహసీల్దార్ ఆంజనేయ ప్రసాద్,వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పలువురుకళాకారులు పాల్గొన్నారు.

# భక్తులకు సకల సదుపాయాలు: ఆలయానికి దూరం కైలాస్ సదన్

### అందమైన పార్కు ఆహ్లాదకర వాతావరణం

### రవాణా సదుపాయం కల్పిస్తాం:

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాదాయశాఖ చక్కటి అతిథి గృహాలను నిర్మించింది. ఆలయానికి సుమారు కిలో మీటర్ దూరంలోని భరద్వాజ తీర్థం సమీపంలో చక్కటి వసతి గృహాలను నిర్మించింది, ఇక్కడ తిరుమలలో కూడా లేని విధంగా కాటేజీల తరహాలో 104 గదులను నిర్మించారు. ఇక్కడ చుట్టు కొండలు మధ్యలో కోనేరు పక్కనే అతిథి గృహాలు నిర్మించారు. అయితే ఈ అతిథి గహాలకు సంబంధించి కర్నాటక,తమిళనాడు భక్తులకు సమాచారం లేదు. వచ్చిన భక్తులు శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనాభవనం వద్దకు వెళ్ళి విచారిస్తే తప్ప తెలియదు.గతంలో సిఆర్ఓ కార్యాలయం పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపంలో ఉండేది. అప్పుడు ఇటు తమిళనాడు అటు కర్నాటక, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు సమగ్ర సమాచారం ఉండేది. అంతేకాక ఇక్కడ పేద భక్తులు సెదతీరే వారు. ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు. ప్రస్తుతం ఇక్కడ సిఆర్ఓ కార్యాలయం ఏర్పాటు చేసి భక్తులకు సేవలందిస్తే రోజూ కైలాస సదన్‌లోని 104 గదులు ఫుల్ అవుతాయి. దేవస్థానం లక్ష్యం నెరవేరుతుంది, భక్తులకు ఇక్కడ చక్కటి వసతులున్నట్లు సంకేతాలు పోతాయి.కానీ ఎందుకో ఆ దిశగా సాగటం లేదు. **కైలాససదన్ కథా కమామీషు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం గత ప్రభుత్వం 2017లో ఇక్కడ వంద గదుల సత్రాలను నిర్మించుటకు తీర్మానించారు. అప్పటి దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాల రావు చే భరద్వాజ తీర్థంలో ఆహ్లాద కర వాతావరణంలో సత్రాల నిర్మాణానికి నిర్ణయించారు. అయితే భవనాలకు శంకుస్థాపన చేయటానికి వచ్చిన సమయంలో 125 గదులుగా మార్చారు. అంచనాలను రూ.12కోట్లకు పెంచారు. ఈ భవనాల నిర్మాణం పూర్తి అయి రెండు సంవత్సరాలు దాటింది. అయినా ప్రారంబోత్సవం చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.ఈ భవనాలను రూ.9.7కోట్ల అంచనాలతో నిర్మించారు. ఇందులో ఫర్నిచర్ కోసం రూ.1.2కోట్లు కేటాయించారు. ప్రహరిగోడ నిర్మాణానికి రూ.70 వేలు మంజూరు చేసారు. ఎసిలకు రూ.60వేలు కేటాయించారు. గతంలో ఇక్కడకు వెళ్ళాలంటే సరైన మార్గం ఉండేది కాదు. అయితే గత రెండేళ్లలో చక్కటి సిమెంటు రోడ్డును రూ.3కోట్లతో నిర్మించారు.ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా మారింది. ఇక్కడే టిటిడిచే రూ.5కోట్లతో నిర్మించిన డార్మెంటరీలున్నాయి. కైలాస సదన్ లో దిగిన భక్తులకు భక్తి భావంతో మనోల్లాసం కల్గిస్తుంది.

**భక్తుల సదుపాయం కోసం . . .:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సదుపాయం కోసం తిప్పలు పడుతున్నట్లు నిత్యం విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వారాతంలో రద్దీ పెరుగుతుంది. దాంతో ప్రైవేటు లాడ్జిలు నిలువు దోపిడికి పాల్పడుతున్నారు.దాంతో ఈ సమస్యను గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి ఆలస్యం చేయకుండా ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావటంలో విజయం సాధించారు.ఏడాదిగా ఇక్కడ గదులు అద్దెకు ఇస్తున్నారు. ప్రతి రోజూ 30నుంచి 40 గదులు ఫుల్ అవుతున్నట్లు దేవస్థానం రికార్డులు చెబుతున్నాయి. అంతేకాక శని ఆదివారాల్లో పూర్తిగానిండుతున్నట్లు రికార్డులున్నాయి. సత్రాలు ప్రారం భించారు.కానీ అక్కడ సదుపాయాలు మెరుగుపరచాల్సి ఉంది.

**రవాణాసదుపాయం కల్పిస్తాం:ఇఓ**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులకు కైలాస్‌సదన్‌లో గదులు కేటాయిస్తున్నారు.కానీ అక్కడకు వెళ్ళటానికి ఆటోల వాళ్లు మనిషికి కనీసం రూ.50 డిమాండ్ చేస్తున్నారు. చక్కటి సిమెంటు రోడ్లును నిర్మించారు. విద్యుత్ లైట్లశోభను కల్పించారు.కానీ ఆలయానికి దూరం కావటంతో భక్తులు పడుతున్న తిప్పలను సోమవారం ప్రభాతవార్త ఇఓ కె వి సాగర్‌బాబు దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే ఎఇఓ సతీష్‌మాలిక్‌కు ఇక్కడ గదులు బుక్ చేసిన వారికి సత్రాల వద్దకు చేర్చటానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే కృష్ణారెడ్డి మండపం వద్ద మరో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటుకు సంబందించి పరిశీలిస్తామని వివరణ ఇచ్చారు.




శ్రీకాళహస్తీశ్వరాయం నిర్మించిన 125గదుల సత్రాల కైలాససదన్ , ఇన్‌సెట్‌లో ఇఓ సాగర్‌బాబు

# తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మరోపక్క ఎక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం దాదాపు పూర్తికావచ్చిన నేపథ్యంలో వర్షాలు ముఖం చాటేశాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు అక్కడక్కడా తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రం వైపు తూర్పు, ఈశాన్య దిశ నుండి గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో వర్షాలు కురిసేవీలుందని తెలిపింది. అయితే భారీ వర్షాలు మాత్రం కురిసే అవకాశాలు లేవని, అక్కడక్కడ జల్లులు పడతాయని పేర్కొంది. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రాగా, జూన్ నెలలో ఆశించిన సాయిలో వర్షాలు కురియ లేదు. జూలై చివరి వారంలో వానలు దంచికొట్టాయి. అగస్టులో పెద్దగా కురవకపోయినా, సెప్టెంబరు నెలలో అడపాదడపా వర్షపాతం రికార్డయింది.

# ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

## ● బడంగ్‌పేట 'జనగర్జన' సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్


మహేశ్వరం జనగర్జన సభలో ప్రసంగిస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, చిత్రంలో కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, ప్రకాశ్ జావ్డేకర్ తదితరులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మి మోసపోవద్దని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని సిరిపురం యాదయ్య స్మారక మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు నియోజకవర్గ బిజెపి జన గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ తెలంగాణను దగా చేస్తున్నాయని అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఖ్యాతి ఏ ఒక్క పార్టీది కాదనీ అది ముమ్మాటికి తెలంగాణ యువతకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి కెసిఆర్ సిఎం అయిన తర్వాత అవినీతి ఢిల్లీ వరకు పాకిందని ఆయన పరోక్షంగా కవితను ఉద్దేశించి అన్నారు. దేశంలోనే వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ కావడానికి కెసిఆరే కారణమని రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు.
అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చకుండా మళ్లీ అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారనీ తెలంగాణలోని వనరులను దోచుకుంటూ ప్రైవేటు లిమిటెడ్ చేసిన కెసిఆర్, ఆయన కుటుంబ పెత్తనాన్ని నిలువరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.
వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకానుంది అంటే అది బిజెపిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి కీలక పాత్ర వహించిందని ఆయన గుర్తు చేశారు. 1984లో బిజెపి రెండు పార్లమెంట్ స్థానాలు సాధిస్తే అందులో ఒకటి గుజరాత్‌లో మరొకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ అని ఆయన గుర్తు చేశారు. ఆ రోజు బిజెపి గెలుపుకు నాంది పలికిన గుజరాత్ సిఎంగా మోడీ పాలనలో మోడల్ స్టేట్‌గా తయారైందనీ తెలంగాణ మాత్రం నేటికీ వెనుకబడిన రాష్ట్రంగా ఉందని ఆయన అన్నారు.
కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి జరిగే ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.
వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, జాతీయ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర బిజెపి ఇంఛార్జి ప్రకాశ్ జవదేకర్, పార్టీ నాయకులు చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, కొలన్ శంకర్‌రెడ్డి, పాపయ్యగౌడ్, జంగయ్య యాదవ్, కొప్పు బాష, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు

### ప్రవళిక ఆత్మహత్యపై కవిత మౌనం తగదు

### తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు వచ్చింది. మా గ్యారెంటీ స్కీంలకు డబ్బులు ఎలా అని ప్రశ్నించిన కెటిఆర్ ఇపుడు మీ బడ్జెట్ గురించి ఎందుకు చెప్పడంలేదు.ప్రవళిక లాంటి వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మాకు బాధేస్తుంది. సూసైడ్‌లో ఎక్కడ కూడా ప్రేమవ్యవహారంలేదు. కెటిఆర్ విర్రవీగి మాట్లాడుతున్నారన్నారు.కెటిఆర్ సంస్కార హీనుడు. గ్యారెంటీలకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి అని ప్రశ్నించాడు కెటిఆర్ మీబడ్జెట్ లెక్కలు చెప్పండి .ప్రవళిక ఆత్మహత్యపై కవిత ఎందుకు మాట్లాడటంలేదు. ప్రవళిక విషయంలో కవిత మౌనం తగదు. ఒక ఆడబిడ్డపై అబాండాలు వేస్తున్నారని మధుయాష్కీ మండి పడ్డారు. కెసిఆర్ 2014,18లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు పరచలేదు ఇపుడు కొత్తగా మోసం చేయడమే అని ఎకసెక్కాలు ఆడారు. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపిలుగా అత్యంత కీలకమైన పాత్ర ఆచరించాం. మాకు రాజకీయ భవిష్యత్‌పై ఆలోచనలేదు. రాష్ట్రం ఏర్పడితే చాలు అనుకున్నాం. యువత ఆత్మహత్యలు బాధిస్తున్నాయి. టికెట్ల విషయంలో మాకు ఏలాంటి ఆందోళన లేదు.కొన్నిసార్లు టికెట్లు ఆశించినా రాకపోవచ్చు పార్టీ గెలుపుకోసం పనిచేయాలి ఫస్ట్‌లిస్ట్ సెకండ్ లిస్ట్ అనేది ఉండదు ఏలిస్టులో వచ్చినా అభ్యర్థి అని మధుయాష్కీ అన్నారు.


శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్ కుమార్‌గౌడ్ తదితరులు

# వైన్స్, బార్లలో గౌడ్‌లకు 50 శాతం ఇవ్వాలి

### కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌కు

### కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** వైన్సు, బార్లలో గౌడ్స్‌కు 50 శాతం కల్పించే విధంగా మానిఫెస్టోలో పెట్టాలని కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్‌బాబును తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ విన్నవించింది. ఈమేరకు చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కల్లుగీత వృత్తి కనుమరుగవుతున్న నేపథ్యంలో ఆయా కులాల్లోని యువత నిరుద్యోగంతో ఇబ్బందులకు గువుతు న్నారన్నారు. కల్లుగీత వృత్తిదారులకు కల్లుగీత సొసైటీలకు 50శాతం వైన్సు లు...బార్లు కేటాయించి సబ్సిడీతో కూడిన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో17లిక్కర్ కంపెనీలు ఆంధ్రవాళ్ల చేతిలో ఉన్నాయని తక్షణమే వారి ఆగ్రిమెంట్లను రద్దు చేసి గౌడ్స్‌కు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా యాభైఏళ్లు పైబడిన వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్, కల్లుగీత కార్పొరేషన్‌కు బడ్జెట్ , ప్రమాదం మరణించినా, తీవ్ర గాయాలపాలైనా గీత వృత్తిదారులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రమా దాల నివారణకు సేఫ్టీ పరికరాలు, జన్‌గామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నపేరు, సూర్యపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని వీటిని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# మత్స్య అభివృద్ధికి రూ.1,000 కోట్ల రుణం

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** తెలంగాణలో రెండో దశ కింద సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అమలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమాఖ్య (టీఎస్ఎఫ్ఎఫ్)కు 1,000 కోట్ల రూపాయల మేర రుణాన్ని మంజూరు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి మత్స్యకార సమాఖ్య అధికారులు ఇటీవల ఢిల్లీలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అధికారులతో చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ కింద దాదాపు 1.18 లక్షల మంది మత్స్యకారులు నేరుగా లబ్ది కూరినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో దశ పథకం అమలు కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి ఆమోదం తెలపాలని ఎన్‌సీడీసీ అధికారులను రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి స్పందించిన ఎన్‌సిడిసి అధికారులు రెండో విడత పథకం అమలు నిమిత్తం 1,000 కోట్ల రూపాయల రుణాన్ని విడుద చేసేందుకు హామీ ఇచ్చింది. అయితే వీటికి సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సమర్పించాలని ఎన్‌సీడీసీ అధికారులు చూసించారు. కాగా తెలంగాణలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ అమలు చేసేందుకు ఎన్‌సీడీసీ ఇప్పటికే 600 కోట్ల రూపాయల మేర రుణాన్ని విడుదల చేసింది.

# దసరాకు ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** దసరా పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. ఇందులో భాగంగా నర్సాపూర్ వికారాబాద్ మధ్య రెండు, సికింద్రాబాద్ తిరుపతి మధ్య 2, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్, గోరఖ్‌పూర్ వారాంతపు ప్రత్యేక రైళ్లు 12 సర్వీసులను నడుపనున్నట్లు పేర్కొంది. నర్సాపూర్ వికారాబాద్ ట్రైన్ పాలకొల్లు, భీమవరం జం., భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో హాల్టింగ్ ఉంటుంది. అలాగే, సికింద్రాబాద్, తిరుపతి రైలు కాచీగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, రాయచూర్, మంత్రాలయం రోడ్, ఆదోని, గుంతకల్, గూటీ, తాడిపత్రి, ఎర్రగండ్ల, కడప, రాజంపేట, రేణిగుండ స్టేషన్లలో ఆగుతుంది.అలాగే, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్ వారంతాపు ప్రత్యేక రైలు ఖలీలాబాద్, బస్తి, గోండ, ఆశిష్‌బాగ్, కాన్పూర్ సెంట్రల్, ఒరాయ్, భోపాల్, ఇటార్సి, నాగపూర్, బల్లార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, కాజీపేట, మల్కాజ్‌గిరి, షాద్‌నగర్, జడ్చర్ల స్టేషన్లలో రెండు వైపులా ప్రయాణించే సమయంలో ఆగుతుందని ఈ సందర్భంగా ద.మ.రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి రాకేశ్ వెల్లడించారు.

### నేటి నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

విశాఖపట్నం, లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను మళ్లీ ప్రారంభించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మంగళవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్న ఈ రైలు ఎప్పటి మాదిరి గానే ఉదయం 6.15కు విశాఖలో బయల్దేరి సాయంత్రం 6.45కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి 6.55కి బయలుదేరి లింగంపల్లికి రాత్రి 7.40కి చేరుకుంటుంది. అదే విధంగా తిరుగు ప్రయాణంలో లింగంపల్లి విశాఖపట్టణం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బుధవారం ప్రారంభించబడుతుంది. లింగంపల్లిలో ఉదయం 6.15కు బయలుదేరి అదే రోజు రాత్రి 7.40కి విశాఖపట్టణం చేరుకుంటుందని రైల్వే అధికారులు వివరించారు.

# మైనింగ్ సవాళ్లను మంచి అవకాశాలుగా మరల్చుకోండి

### ఇంజినీర్లకు ఎన్ఎండిసి సిఎండి అమిత్‌ముఖర్జీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దేశంలో నేడు మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను మంచి అవకాశాలుగా మలచుకోవాలని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) సిఎండి అమిత్‌ముఖర్జీ సూచించారు. తద్వారా దేశ జీడీపీ వృద్ధి రేటు ఎదిగేలా సహకరించాలన్నారు. మైనింగ్ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి సమావేశ మందిరంలో సోమవారం మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ) హైదరాబాద్ చాప్టర్ మహాజన సభ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న అమిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గుర్తించబడిన మైనింగ్ నిల్వలు 22 శాతం ఉండగా, వీటిలో సమగ్ర అన్వేషణ జరిగినవి కేవలం 6 శాతం మాత్రమే అని చెప్పారు. వీటిలో ప్రస్తుతం 2 శాతం మైనింగ్ మాత్రమే జరుగుతోందన్నారు. దేశం అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళుతున్న ప్రస్తుత తరుణంలో దీన్ని రెట్టిం చేస్తే జీడీపీకి మైనింగ్ రంగం నుండి 4 శాతం వృద్ధి చేకూరుతుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ పరిశ్రమను అధ్యయనం చేసిన ఫెజర్ ఇన్స్టిట్యూట్ అత్యుత్తమ 100 పరిశ్రమల జాబితాను రూపొందించగా, వాటిలో భారత్‌కు స్థానం లేకపోవడం ఆలోచించాల్సిన విషయమని తెలిపారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణ హితంగా మైనింగ్ జరపాల్సిన అవసరముందన్నారు. ఇంకా ఈ సమావేశంలో అసోసియేషన్ జాతీయస్థాయి మాజీ అధ్యక్షులో ఎండి ఫషయుద్దీన్, విడి రాజగోపాల్, ఎంఇఎఐ సెక్రటరీ జనరల్ నరసయ్య, హైద రాబాద్ చాప్టర్ మాజీ అధ్యక్షులు సుశీల్‌కుమార్, ఎన్ఎండిసి డైరక్టర్ విన య్‌కుమార్, విశ్వనాథ్‌సురేష్, దిలీప్‌కుమార్‌మహంతి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ చాప్టర్ కొత్త అధ్యక్షుడిగా వినియ్‌కుమార్

మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ నూతన అధ్యక్షునిగా ఎన్ఎండిసి డైరక్టర్ వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం హైదరాబాద్ చాప్టర్‌కు ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్ వెంకట్రామయ్య, కార్యదర్శిగా ఎల్ కృష్ణ, జాయింట్ సెక్రటరీగా వి బాలకోటిరెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ఎస్‌కకె సింహం ఎంపియ్యారని ప్రస్తుత కమిటీ సెక్రటరీ బి మహేష్ తెలిపారు. వీరితో పాటు మరో 9 మంది కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

# కురవ విజయ్ కుమార్, కలీమ్‌బాబా కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల టికెట్ ఆశించిన కురవ విజయ్‌కుమార్‌ను, బహదూర్ పుర నియోజకవర్గం టికెట్టు ఆశించిన కలీమ్‌బాబాలను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకొన్నది. క్రమశిక్షణ కమిటీచైర్మన్ చిన్నారెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో సమా వేశమైన కమిటి టికెట్ల కేటాయింపులో ఒక్కరి బాధ్యత ఉండదు. టికెట్ల విషయంలో పిసిసి అధ్యక్షులను ఒక్కడినే బాధ్యులుగా చేయడం తగదు అని చిన్నారెడ్డి నేతృత్వంలోని క్రమశిక్షణ కమిటి అభిప్రాయ పడ్డది. ఇది కేవలం వ్యక్తిగత కక్షతో రేవంత్‌రెడ్డిపై ఆరోపణలుగా కమిటి భావించింది. పార్టీటికెట్లు ఏఐసిసి నిబంధనల మేరకు జరుగుతుంది. సెంట్రల్ ఎన్నికల కమిటీ నిర్ణయా ధికారం ప్రకారంజరుగుతుంది. కురవ విజయ్ టికెట్టు రాలేదన్న ఆక్రో శంతో దిష్ఠిబొమ్మలు దగ్ధం చేయడం ఫ్లెక్సీలు చింపివేయడం సీరియస్‌గా తీసుకు న్నామని తెలిపారు. గాంధీభవన్‌లో ఎలాంటి నిరసనలుచేపట్టకూడదని అన్నారు.

# తక్షణం చక్కెర నిల్వల సమాచారం ఇవ్వాలి

### చట్టబద్ధ సంస్థలకు కేంద్రం ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో చెరుకు సాగు విస్తీర్ణం తగ్గింది. దీంతో రానున్న రోజుల్లో చక్కెర ధరలు పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు చక్కెర నిల్వలను పర్యవేక్షిస్తూ ధరలను కట్టడి చేసే దిశగా చర్యలు చేట్టింది. ఇందుకుగాను చక్కెర వ్యాపారంలోని చట్టబద్ధ సంస్థలన్నీ ఈ నెల 17వ తేదీ నాటికి తమ వద్ద ఉన్న నిల్వల గురించిన సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ అధికారులు వీటికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. రిటైల్ వ్యాపారులతో పాటు, అతి పెద్ద రిటైలర్లు, టోకు, ప్రాసెసిగ్ వ్యాపారులు కూడా తమ దగ్గర నున్న చక్కెర నిల్వల వివరాలను ప్రతీ వారం వెబ్ సైట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కొన్ని సంస్థలు పెద్ద మొత్తంలో వివరాలు ఇవ్వని చక్కెర నిల్వలు ఉన్నట్లు డైరక్టరేట్ ఆఫ్ షుగర్ అండ్ వెజిటేబుల్ ఆయిల్ గుర్తించిందని తెలిపారు. కాబట్టి నిల్వల వివరాలను ఆయా సంస్తలు వెంటనే వెబ్‌సైట్‌లో తేల్చిచెప్పింది. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# జెబిఎస్ నుంచి విజయవాడకు దసరా స్పెషల్ సర్వీసులు

### 18 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి..

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్) నుంచి విజయ వాడకు స్పెషల్ బస్సు సర్వీసులను నడపాలని టీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. బీహెచ్‌ఈఎల్, మియాపూర్ నుంచి బయలుదేరే 24 సర్వీసులను ఎంజీబీఎస్ నుంచి కాకుండా జేబీఎస్ మీదుగా నడుపనుంది. ఆ సర్వీసులు కేపీహెచ్‌బీ కాలనీ, బాలానగర్, బోయిన్‌పల్లి, జేబీఎస్ సంగీత్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్ మీదుగా నడుపనుంది. ఈనెల 18 నుంచి ఈ 24 సర్వీసులు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. జేబీఎస్ మీదుగా వెళ్లే ఈ బస్సుల టికెట్ ధరల్లో ఏమాత్రం మార్పు లేదు. ఎంజీబీఎస్ నుంచి నడిచే సర్వీసుల మాదిరిగానే చార్జీలుంటాయి. ఈ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్‌ఆర్టీసీఆన్‌లైన్.ఇన్‌ను సంప్రదిం చాలి. ప్రస్తుతం బీహెచ్ ఈఎల్, మియాపూర్ నుంచి వచ్చే బస్సులు ఎంజీబీఎస్ మీదుగా విజయ వాడకు వెళుతున్నాయి. దీంతో జేబీఎస్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావాల్సి వచ్చేది. ఈ విషయాన్ని కొందరు ప్రయాణికులు టీఎస్‌ఆర్టీసీ యాజ మాన్యం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారి విజ్ఞప్తి మేరకు టీఎస్‌ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, జేబీఎస్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్ ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమైన ఈ బస్సులను వినియోగించుకోవాలని టీఎస్‌ఆర్టీసీ కోరింది.

# శాసనసభ్యుడివా.. ఉత్సవ విగ్రహానివా!?

### ● సమస్యలను సిఎంకు వివరించని ఎమ్మెల్యేకు మళ్లీ పోటీచేసే అర్హత లేదు

### ● కరీంగనర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్ మీరు శాసనసభ్యులా లేక ఉత్సవ విగ్రహమా అని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ శాసనసభ్యుడికి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పొరుగున ఉన్న ఎమ్మెల్యేలకు ఉన్నంత సోయి కూడా లేదన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఒక్కమాట మాట్లాడకుండా ఉత్సవ విగ్రహంలా నిలుచున్న సతీష్‌కుమార్‌కు వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అర్హతే లేదన్నారు. తనపై మాకు వ్యక్తిగతంగా ఏమి తగాదాలు, ద్వేషం లేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతానికి వస్తే ఆయన పక్కనే ఉన్నప్పటికీ ఇక్కడ సమస్యలు వివరించకుండా, అసలు ఇక్కడ సమస్యలే లేవనేలా వ్యవహరిస్తూ ఆహా కేసీఆర్...ఒహో కేసీఆర్ అన్నారు తప్పితే అయ్యో ఈ ప్రాంత ప్రజలకు ఏదైనా మంచి చేయాలనే ఆలోచన రాలేదా అని ప్రశ్నించారు. మీరు ఏదో చేస్తారని ఈ ప్రాంత ప్రజలు రెండుసార్లు తమరిని శాసనసభ్యుడుగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్ష తమరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల డిమాండ్లను అడగలేని మీకు మళ్లీ ఎమ్మెల్యే పదవి అవసరమా.. మీరే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పినట్లు గంగిరెద్దులా తల ఊపేందుకేనా మీరు మరోమారు ఎమ్మె ల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి ఏదో చేస్తారని మభ్యపెట్టి, ప్రజలను ఇబ్బంది పెట్టి సభకు తరలించారని, మీ స్వార్థం కోసం ప్రజల ఆత్మగౌరవంతో ఆడుకుంటారా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

# నల్లగొండ వ్యవసాయ అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ఎరువుల కొరత విషయంలో అన్యాయంగా వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి కృపారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అకారణంగా సస్పెండ్ చేసిన వ్యవసాయ అధికారులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిని సొంత జిల్లాలకు పంపించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు వానాకాలం సీజన్‌కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికీ వీటి సరఫరాలో జరిగిన జాప్యానికి బాధ్యులను చేయడం సరికాదని చెప్పారు. అలాగే వారికి ఎలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా ఏడుగురిని సస్పెండ్ చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కొంత మందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో ప్రమోషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అయితే వ్యవసాయ శాఖ లో మాత్రం ప్రమోషన్లను కల్పించకపోవడం శోచనీయమన్నారు. అర్హులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని తమ అసోసియేషన్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, విజయనిర్మల, సంతోషి, మానస, రమ్యశ్రీ, గిరిప్రసాద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో విద్యుత్ రంగానిదే కీలక పాత్ర

### ఐఎఎస్‌ల ఈర్ష్యతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం

### నిధులు సమకూరిస్తే మరింత ప్రగతి సాధిస్తాం:

### ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అభిర్భావం తర్వాత విద్యుత్ రంగంలోని అన్ని విభాగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థాయిలో ఉందని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం మింట్‌కాంపౌండ్‌లో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్మించిన (తెలంగాణ విద్యుత్ ప్రభ భవన్)ను ప్రారంభించిన సందర్భంగా అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి సిఎండీ మాట్లాడారు. తెలంగాణ విద్యుత్ పితామహుడు సిఎం కెసిఆరేనని తెలంగాణ విద్యుత్ రంగం సాధిస్తున్న ప్రగతిని చూసి కొంతమంది ఐఎఎస్ అధికారులకు ఈర్ష్యగా ఉందని ..విద్యుత్ సంస్థల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేస్తున్నా ..నిధులను విడుదల చేయకుండా కొంతమంది ఐఎఎస్ అధికారులు అడ్డుకుంటున్నారని ఘాటుగా ఆరోపించారు. అసూయన అనేది పెద్దశత్రువుగా మారిందని ప్రధానంగా ఆర్థికశాఖ ఉన్నతాధికారులు జాప్యంతో ఇదంతా జరుగుతుందన్నారు. తమకు నిధులు సమకూరిస్తే మరింత ప్రగతిపథంలో విద్యుత్‌రంగాన్ని తీసుకెళ్తామన్న ఆయన ఈవిషయాన్ని ఫైనాన్స్ వింగ్ వారు ఆలోచించాలన్నారు. ఇది ఎవరిపైనా ఫిర్యాదు ,విమర్శ కాదని ఉన్నతాధికారులు సృష్టిస్తున్న ఆర్థిక సమస్యల వల్ల తాము పడుతున్న ఇబ్బందులతో విన్నపమేనన్నారు. ప్రస్తుతం దేశంలో కరెంట్ పరిస్థితి అధ్వానంగా ఉందని షెడ్యూల్ ప్రకారమైనా, సరఫరాలోనైనా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కానీ తాము తెలంగాణలో కోతలు లేని విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ తక్కువ సమయంలోనే మంచి భవనం నిర్మించుకున్నారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజయ్యను అభినందించారు. ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతూనే సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సంస్థ బాగుంటేనే సభ్యులు బాగుటారని ఉద్యోగులకు ఎప్పటికప్పుడు అప్‌డెట్ కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్‌పిడిసిఎల్ సిఎండీ గోపాల్‌రావు, ట్రాన్స్‌కో జెండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు, శ్రీఇవాస్‌రెడ్డి,శ్రీనివాస్, టిఈఈ అధ్యక్షులు శివాజీ, టిఎస్‌పిఈఏ అధ్యక్షులు రత్నాకర్‌రావు, బిసి ఉద్యోగుల సంఘం కుమారస్వామి, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ల భవన ప్రారంభోత్సవంలో సిఎండిలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి తదితరులు





ALLGRIP PRO


3 LINK RIGID AXLE SUSPENSION


HEADLAMP WASHERS


6 AIRBAGS


WIRELESS ANDROID AUTO AND APPLE CARPLAY CONNECTIVITY

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**VIJAYAWADA: NEXA RING ROAD** (VARUN MOTORS PH: 08662541513), **NEXA MG ROAD** (PARAMSHIVA MOTORS (MITHRA AUTO AGENCIES) PH: 04067263415), **GUNTUR: NEXA AUTONAGAR** (JAYALAKSHMI AUTOMOBILES PVT. LTD. PH: 04067263454), **BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST** (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. (NEXA DIV) PH: 04071326772), **ONGOLE: NEXA ONGOLE NORTH** (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 09490733433), **NELLORE: NEXA AYYAPPA TEMPLE** (BHARGAVI AUTOMOBILES PH: 04071326632).

Scan to book

Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.
For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. Maruti Suzuki is the no. 1 makers of SUVs as per certificate issued by JATO dynamics limited on 12-September-2023 basis sales figures from April '2023 to August '2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14